బహిర్గతం కాని రంగులు
రూ॥140/-
పేజీలు:140

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM

సంపుటి 27, సంచిక: 38 | సోమవారం | 22-07-2024 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | ఖమ్మం : 8+8 | కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00

## పోటీ నుంచి తప్పుకున్న బైడెన్

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష రేసు నుంచి ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ వైదొలిగారు. డెమోక్రటిక్ పార్టీ, దేశ ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత అధ్యక్షుడిగా పూర్తి కాలం కొనసాగుతానని వెల్లడించారు. గత కొద్దిరోజులుగా ఆయన డెమోక్రట్రిక్ అభ్యర్థిగా అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని సొంత పార్టీ నేతల నుంచి ఒత్తిడి వస్తోం ది. దానికి తోడు ఇటీవల ఆయన కొవిడ్ బారిన పడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# బిజెపిది జవాబుదారీలేని పాలన



### పార్లమెంటు సమావేశాలకు పదిరోజుల ముందు అఖిలపక్షం నామమాత్రపు భేటీ నిరుపయోగం: సిపిఐ ఎంపి సందోశ్ కుమార్

**న్యూఢిల్లీ:** బిజెపిది జవాబుదారీతనం లేని పరిపాలన అని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఎంపి సందోశ్ కుమార్ విమర్శించారు. మమా అనిపించుకునే విధంగా కాకుండా ఆచరణ సాధ్య పద్ధతులను అనుసరించడం సబబుగా ఉంటుందని పార్లమెంటుకు ఒక రోజు అఖిలపక్షాన్ని పిలవడాన్ని ఉద్దేశించి అన్నారు. ప్రజాస్వామిక పద్ధతిలో పార్లమెంటును నిర్వహించాలని భావిస్తేగనుక కనీసం పది రోజుల ముందు అఖిలపక్షాన్ని ఆహ్వానించాలని, తద్వారా పార్టీల సూచనలను పరిగణనలోకి తీసుకునే సమయం ఉంటుందన్నారు. పార్లమెంటు సమావేశాలకు ముందు అఖిలపక్షాన్ని పిలవాలి కాబట్టి ఒక రోజు ముందు సమావేశాన్ని నిర్వహించి సంప్రదాయాన్ని పాటించేశామనుకోవడం సరైనది కాదని హితవు పలికారు. నీట్ పరీక్షలో వెలుగు చూసిన లోపాలను, వైఫల్యాలను సందోశ్ కుమార్ ప్రస్తావించారు. నీట్ పరీక్ష సమగ్రతతో రాజీ పడ్డారని విమర్శించారు. 'నీట్' వ్యవస్థ వల్ల కేవలం కోచింగ్ పరిశ్రమ లాభపడుతోందని, వెనుకబడిన వర్గాలకు వైద్యవిద్య సుదూర కలగా మారుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. నీట్‌ను రద్దు చేయాలన్నారు. పరీక్షల వికేంద్రీకరణకు డిమాండ్ చేశారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక 'నాట్ డిమాండ్ అకౌంటబిలిటీ'గా మారిందని ఎద్దేవా చేశారు. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసినప్పటికీ తమకు ఏ మాత్రం జవాబుదారీతనం లేదన్నట్లుగా విద్యామంత్రి తీరున్నదని దుయ్యబట్టారు. తరచూ రైలు ప్రమాదాలు జరుగుతూ ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతుంటే రైల్వేమంత్రి దానికి బాధ్యత తీసుకోవడం లేదని, ఇటువంటి నిర్లక్ష్య ధోరణి ప్రజలను ఎంతో బాధిస్తోందని సంతోశ్ కుమార్ అన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులు, ఎన్‌కౌంటర్లతో దేశ భద్రతకు ముప్పు ఏర్పడుతోందన్నారు. ఇటువంటి ఘటనలు చేసుకోవడం బిజెపి కశ్మీర్ విధానం, ఇంటెలిజెన్స్ వర్గాల తరువాయి 2లో

## లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపక్షానికి ఇవ్వాల్సిందే

అఖిలపక్ష భేటీలో కాంగ్రెస్ డిమాండ్

బీహార్, ఆంధ్రప్రదేశ్, ఒడిశాకు ప్రత్యేక హోదా ఇవ్వాలని పట్టుబట్టిన జెడియు, వైసిపి, బిజెడి ఎంపిలు 05







# కృష్ణ-గోదావరి పరవళ్లు

### భద్రాచలం వద్ద మొదటి ప్రమాదహెచ్చరిక జారీ

43 అడుగులు దాటి ప్రవహిస్తున్న నది

తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు బంద్

ప్రజాపక్షం / న్యూస్ నెట్‌వర్క్

భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద ప్రవాహంతో కృష్ణ, గోదావరి నదులు పరవళ్లు తొక్కుతున్నాయి. ఒకవైపు కృష్ణా బేసిన్‌లోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద నీరు ఉధృతి కొనసాగుతుండడంతో ఆదివారం సాయంత్రం ఎగువ ప్రాంతం నుంచి జూరాలకు 1.11 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు 22 గేట్లను ఎత్తి 84,238 క్యూసెక్కుల నీటని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు గోదావరి ఉగ్రరూపం దాల్చుతుంది. ఆదివారం భద్రాచలం వద్ద 43.6 అడుగులు ప్రవహిస్తుండటంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ ప్రవాహం ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. సింగరేణి బెల్ట్‌లో వరదలు పోటెత్తడంతో పలు చోట్ల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.

**వరద గోదారి**

గోదావరి వరద ఉగ్రరూపం దాల్చుతోంది. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నదికి వరద తాకిడి పెరిగింది. గోదావరి పరీవాహక ప్రాంతంలో పాటు తాలిపేరు ఎగువన ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో భారీ నుండి అతిభారీ వర్షాలు పడటంతో ప్రాజెక్టులోనికి వర్షపు నీరు పెద్ద ఎత్తున చేరుతోంది. దీంతో అధికారులు గోదావరి నదిలోనికి నీటిని విడుదల చేస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు ఐదు లక్షల క్యూసెక్కుల వరదనీరు గోదావరిలో కలిసింది. మరోప్రక్క నదికి ఎగువున ఉన్న ఇంద్రావతి, ప్రాణహిత నదులు పొంగి గోదావరిలో కలుస్తున్నాయి. మహారాష్ట్రం మొదలుకుని భద్రాచలం వరకు గల అనేక చిన్నచిన్న కాలువలు సైతం ప్రవహిస్తూ గోదావరిలో కలవడంతో వరద తాకిడి పెరిగింది. ఇదే తరహా వానలు కొనసాగితే గోదావరి మరింత పెరిగే అవకాశం ఉంది. భారీగా వరద పెరిగి 53 అడుగులకు చేరుకుంటే మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. గోదావరి నదికి వరద పెరుగుతుండటంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాచలంలో పర్యటించారు. ఎస్‌పి రోహిత్ రాజ్‌తో కలిసి కరకట్ట ప్రాంతాన్ని కలియతిరిగి వరద ఉధృతిని అడిగి తెలుసుకున్నారు.

**వరదల భయం:** గోదావరి పరివాహనక ప్రాంతంలో జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో తరువాయి 2లో

## పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

రాష్ట్రంలో మరో మూడు రోజులు వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఒడిశా పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం వాయువ దిశగా కదులుతూ ఉదయం 8.30 ఒడిశాను ఆనుకొని ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగుతుందన్నారు. రానున్న 12 గంటల్లో ఛత్తీస్‌గఢ్ మీదుగా వాయువ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పారు. ద్రోణి సగటు సముద్రమట్టం వద్ద జైసల్మేర్, కొటా, గుణ, మాండ్లా, ఇంటీరియర్ ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తూర్పుఆగ్నేయ బంగాళాకాతం మీదుగా అల్పపీడనం తరువాయి 2లో



## రైతాంగ సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించాలి

సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పశ్య పద్మ, శంకర్ ప్రసాద్, శోభన్

ప్రజాపక్షం/హైదరాబాద్

పార్లమెంట్‌లో రైతాంగ సమస్యలపై చర్చించాలని ఎంపి మల్లు రవిని సంయుక్త కిసాన్ మోర్చ నాయకులు పశ్య పద్మ, శంకర్ ప్రసాద్, శోభన్‌లు కోరారు. ఈ మేరకు మల్లు రవికి వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని రైతుల సుదీర్ఘ పోరాటం సందర్భంగా డిసెంబర్ 9 2021లో ప్రధానమంత్రి లిఖితపూర్వకంగా హామీ ఇచ్చి కూడా సంవత్సరాలు గడుస్తున్నా ఎలాంటి చర్యలు లేకుండా కాలయాపన చేస్తున్న కేంద్ర పాలకుల నైజాన్ని పార్లమెంట్‌లో నిలదీయాలని కోరారు. రైతాంగ ఉద్యమం లేవనేత్తిన ప్రధానమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిని తరువాయి 8లో

## పెరుగుతున్న ప్రజాస్వామ్య వ్యతిరేకులు

సెక్యూలరిజం, రాజ్యాంగం, సమానత్వం రక్షించేవారి సంఖ్య తగ్గుతోంది

తమదీ సెక్యూలర్ పార్టీయేనని, తామూ హిందువులమేనని చెప్పుకునే పరిస్థితులొచ్చాయి

ఆర్థిక, రాజకీయవేత్త, విశ్లేషకుడు డాక్టర్ పరకాల ప్రభాకర్ ఆవేదన

ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రజాస్వామ్యం,సెక్యూలరిజం,రాజ్యాంగాన్ని, సమానత్వాన్ని వ్యతిరేకించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంటే, మరో వైపు వాటిని రక్షించే వారి సంఖ్య రోజురోజుకూ తగ్గుతోందని ఆర్థిక, రాజకీయవేత్త, విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలతో పాటు తమది కూడా సెక్యూలర్ పార్టీలే అని చెప్పుకునే పరిస్థితుల నుంచి, కొన్ని పార్టీలు తామూ హిందూవులమే అని చెప్పుకునే పరిస్థితులకు వచ్చామని తెలిపారు. ''అసమాన భారతం, ఆర్థిక, రాజకీయ పార్శ్యాలు'' అనే అంశంపైన హైదరాబాద్,కొండాపూర్‌లోని సి.ఆర్. ఫౌండేషన్, నీలం రాజశేఖర్ రెడ్డి పరిశోధన కేంద్రంలో డాక్టర్ పరకాల ప్రభాకర్ ఆదివారం ''నీలం రాజశేఖర్ రెడ్డి '' స్మారక ఉపన్యాం చేశారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత భారత రాయబరి ,ఎన్‌ఆర్‌ఆర్‌ఆర్‌సి డైరక్టర్ టి. సురేష్‌బాబు అధ్యక్షత వహించగా, సి.ఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ, ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు డాక్టర్.బి.వి.విజయలక్ష్మి ,బిఎస్ఆర్ మోహన్ రెడ్డి, సి.ఆర్.ఫౌండేషన్ కోశాధికారి చెన్నకేశవ రావు, మెడికల్ సెంటర్ డైరక్టర్ కె.రజని హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రజాస్వామ్యపరిరక్షణ లాంటి దేశంలో నెలకొన్న తాజా పరిణామాలను పరిశీలిస్తే ప్రజలను మేలుకొల్పేందుకు వామపక్ష పార్టీలకు ఇంతకన్న అనువైన వాతావరణం ఏముంటుందని తెలిపారు. దేశంలోని తాజా పరిణామాలు, ఆర్థిక, రాజకీయ అంశాలపై తరువాయి 2లో






## విశ్వాస పరీక్ష నెగ్గిన ఓలి

**ఖాట్మండు:** కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ యునైటెడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్ (సిపిఎన్ యుఎంఎల్) అధినాయకుడు, ప్రధాని కెపి శర్మ ఓలి ఆదివారం నేపాల్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన విశ్వాస పరీక్షను నెగ్గారు. తాను స్వయంగా ప్రతిపాదించిన విశ్వాస పరీక్షను మూడింట రెండు వంతుల మెజారిటీతో నెగ్గడం విశేషం. నేపాలీ కాంగ్రెస్ తన మద్దతును ఉపసంహరించుకోవడంతో, ప్రధాని పదవి నుంచి పుష్ప కమల్ దహల్ అలియాస్ ప్రచండ తన పదవికి రాజీనామా చేయగా, ఈనెల 15వ తేదీ తరువాయి 2లో




## కేరళలో నిఫా కలకలం

వైరస్ సోకిన బాలుడు మృతి

**కోజికోడ్ :** నిఫా వైరస్ సోకి చికిత్స పొందుతున్న మలప్పురానికి చెందిన 14 ఏళ్ల బాలుడు ఆదివారం మృతి చెందినట్లు కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. బాలుడు ఉదయం 10:50కు తీవ్రమైన గుండెపోటుకు గురయ్యాడు. అతని ప్రాణాలు రక్షించేందుకు వైద్యులు శాయశక్తులా ప్రయత్నించారని, దురదృష్టవశాత్తు ఉదయం 11:30కు బాలుడు మరణించినట్లు తెలిపారు. మళప్పురం జిల్లాలో 14 ఏళ్ల బాలుడికి నిఫా వైరస్ సోకినట్లు వీణా జార్జ్ శనివారమే చెప్పారు. పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ఈ విషయాన్ని నిర్ధారించినట్లు వివరించారు. బాధితుడిని కోజికోడ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించనున్నట్లు, అతడికి ఎవరెవరు దగ్గరగా వచ్చారన్నది ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంతలోనే బాలుడు మృతిచెందడంతో అతని కుటుంబంలో తీరని విషాదం నిండింది. ఆదివారం ఉదయం బాలుడికి మూత్రం ఆగిపోయిందని.. కాసేపటికి గుండెపోటు వచ్చినట్లు మంత్రి వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా బాలుడి అంత్యక్రియలు నిర్వహిస్తామని చెప్పారు. దీనిపై తరువాయి 2లో

## వైభవంగా లష్కర్ బోనాలు

పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించుకున్న భక్తులు



ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింభమైన ఆషాడ బోనాల ఉత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్ ఉజ్జని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా అమ్మవారికి తెల్లవారు జామున 3 గంటల మేల్కోపు సేవతో పూజలు ప్రారంభించిన ప్రధాన అర్చకులు మహా హారతి, కుంకుమ, పుష్ప అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు సాకలు సమర్పించి విశేష నైవేద్యాలను సమర్పించారు. ప్రత్యేక ఆలకరణంతో దర్శనమిచ్చిన అమ్మవారిని లక్షలాది మంది భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారికి మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించకుని మొక్కులను తీర్చుకున్నారు. ఒకవైపు వర్షం కురుస్తున్న మరోవైపు భక్తులు అమ్మవారి దర్శనానికి పెద్ద ఎత్తున భారులు తీరారు. ఈ సందర్భంగా భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండ ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో భారీ ఏర్పాట్లను తరువాయి 8లో



## నేడు జరిగే ఎన్‌డిఎస్‌ఎపై ఢిల్లీలో సిఎం రేవంత్ సమీక్ష

మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు

పరీక్షలు, కమిషన్ విచారణపై పలు సూచనలు

ప్రజాపక్షం / హైదరాబాద్

మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు, పరీక్షలు,కమిషన్ విచారణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సమీక్షించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, తరువాయి 2లో

## అనుమానం పెనుభూతం...

భార్య, కుమార్తెను చంపి తాను ఆత్మహత్య



ప్రజాపక్షం/హైదరాబాద్

భార్య మీద పెంచుకున్న అనుమానం పెనుభూతంగా మారింది. ఈ క్రమంలోనే భార్యతో పాటు తన పది నెలల కుమార్తెను గొంతు నులిమి హత్య చేశాడు. ఆ తరువాత తాను రైల్వే ట్రాక్‌పై పడి ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర సంఘటన సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లిలో తరువాయి 8లో

## విద్యుదాఘాతంతో ముగ్గురు మృతి

సనత్‌నగర్‌లో విషాదం..

ప్రజాపక్షం/హైదరాబాద్

స్నానానికి వేడినీళ్లు పెట్టుకునే క్రమంలో ప్రమాదవశాత్తు ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందిన విషాదకర సంఘటన సనత్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సనత్ నగర్ జెక్ కాలనీలోని ఆకృతి ప్రెసిడెన్సి అపార్ట్‌మెంట్ 204 ఫ్లాట్‌లో ఆర్.వెంకటేష్ (60) , మాధవి (55) దంపతులు నివాసముంటున్నారు. వీరి కుమారుడు హరికృష్ణ (32) మానసిక వికలాంగుడు. ఇదిలావుండగా ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో స్నానం చేసేందుకు తరువాయి 2లో





కెనడాలోని అల్బెర్టా ప్రాంతంలో రగులుకున్న కార్చిచ్చు పలు ప్రాంతాలకు విస్తరిస్తున్నది. ఫలితంగా, సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా జాన్ డొవర్, ఫాక్స్‌లేక్, గార్డెన్ రివర్ తదితర ప్రాంతాల ప్రజలకు అధికారులు సూచించారు. అల్బెర్టాలో సుమారు 62,000 హెక్టార్ల విస్తీర్ణంలోని అటవీ ప్రాంతంలో 158 చోట్ల మంటలు చెలరేగి-నట్టు అధికారులు ప్రకటించారు. వీటిలో 55 చోట్ల మంటలను అదుపు చేయడం కష్టసాధ్యంగా మారిందని తెలిపారు. 500 మంది అగ్నిమాపక సిబ్బంది పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్నారన్నారు.

ప్రపంచం

# ప్రజారోగ్యంపై శ్రద్ధ.. కార్మికుల వేతనాలు పెంపు

## కొలంబియా కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు

**బొగోటా (కొలంబియా):** కొలంబియాలో కొత్తగా రూపుదిద్దుకున్న వామ పక్ష ప్రభుత్వం ప్రజారోగ్యంపై శ్రద్ధ పెడుతున్నట్టు ప్రకటించింది. అదే విధంగా వేతనాల పెంపును కూడా ప్రకటించింది. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం కొలంబియా మొట్టమొదటి వామపక్ష అధ్యక్షుడు గుస్తావో పెట్రో కాంగ్రెస్ (పార్లమెంటు)లో మాటాలడుతూ ప్రభుత్వ విధానాలను ప్రకటించారు. ఆరోగ్యానికి ఇతోధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. అదే విధంగా కార్మికుల కవోసం ఉసంస్కరణలు తీసుకువస్తామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. పెన్షన్ వ్యవస్థను మార్చడం, రైతులకు భూమి పునఃపంపిణీ చేయడం, సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన వారి కుటుంబాలకు అవసరమైన సహాయసహకారాలు అందించడం తదితర లక్ష్యాలను ఆయన సభ్యుల ముందు ఉంచారు. ఆరోగ్య వ్యవస్థపై తన ఆలోచనలకు సభ్యులతో ఆమోదముద్ర వేయించడానికి పెట్రో విపరీతంగా శ్రమించాల్సి వచ్చింది. అయినప్పటికీ, ఆయన తన పట్టు వీడక, అందరినీ ఒప్పించి మరీ కొత్త విధానాలను శ్రీకారం చుట్టారు. పెట్రో కుమారుడు నికొలాస్‌పై పలు అవినీతి ఆరోపణలు రావడం, మనీలాండరింగ్ కేసులో అతనిని పోలీసులు అరెస్టు చేయడం వంటి విపరీత పరిణామాలు కొలంబియాలో చోటు చేసుకున్నాయి. దీనితో పెట్రో ప్రజాదరణ కొంత తగ్గింది. ఈ సమస్య నుంచి బయటకు వచ్చి, తన నిజాయితీని రుజువు చేసుకోవడానికి పెట్రో ప్రయత్నిస్తున్నారు. ఆ క్రమంలోనే ప్రజాహిత కార్యకలాపాలను ప్రారంభిస్తున్నారు. అదే సమయంలో, కార్మిక సంస్కరణలకు హామీ ఇచ్చారు. పార్లమెంటులో ప్రకటన చేయడం ద్వారా తాను



ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నానని నిరూపించుకున్నాడు. ఆరోగ్య సంరక్షణ కోసం, ప్రస్తుతం కీలకంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు బీమా కంపెనీలను పక్కకుపెట్టి, రుసుములను వసూలు చేసే బాధ్యతను ప్రభుత్వ ఏజెన్సీకి అప్పగించాలని ఆయలో ప్రతిపాదిస్తున్నారు. అదే విధంగా, తాత్కాలిక ప్రాతిపదికన కార్మికులను నియమించుకునే అవకాశాలను కఠినతరం చేయాలని, ఫలితంగా కాంట్రాక్టు కార్మిక విధానంలో నియామకాలు తగ్గి, ఉద్యోగ భద్రత సాధ్యమవుతుందని పెట్రో అంటున్నారు. ఈ కొత్త నిర్ణయాలు, పథకాలు పెట్రో ప్రతిష్ఠను ఎంత వరకూ తిరిగి నిలబెడతాయో చూడాలి.

# యెమెన్‌పై ఇజ్రాయెల్ దాడులు



**సనా (యెమెన్) :** గాజా స్ట్రిప్‌లో సమాస్ ఉగ్రవాదులను ఏరివేస్తామని ప్రకటించిన తర్వాత, సుమారు తొమ్మిదిన్నర నెలలుగా ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులు, కొనసాగిస్తున్న మారణ కాండను ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. అదే సమయంలో, ఇరాన్, యెమెన్, లెబనాన్ తదితర దేశాలు సైతం ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మద్దతునిస్తున్నాయి. ఇలావుంటే, టెల్ అవీవ్‌పై డ్రోన్ దాడికి ప్రతీకారంగా ఇరాన్ మద్దతుగల హౌతీ మిలిటెంట్లతో సంబంధం ఉన్న యెమెన్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడులు జరిగింది. ఓడరేవు నగరమైన హొదైదాలోని మిలిటెంటు స్థావరాలను గుర్తించి బాంబు దాడులు జరిపినట్టు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. హౌతీ మిలిటెంటు స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నట్టు వివరించింది. అయితే, హొదైదాకు సుమారు1,600 కిలోమీటర్ల దూరంలోని సైనిక స్థావరాలపైన కూడా దాడులు జరిగాయని యెమెన్ ఆరోపిస్తుండగా, ఆ వార్తలను ఇజ్రాయెల్ తోసిపుచ్చింది. హౌతీల నుంచి దాడులు పెరుగుతున్నాయని, దీనితో ఎదురు దాడి తప్పడం లేదని ప్రకటించింది.

కాగా, ఇజ్రాయెల్ వైఖరిని నిరసిస్తున్న హెజ్బొల్లా గ్రూప్ తాజాగా మరోసారి డ్రోన్ దాడులు చేసింది. ఇజ్రాయెల్ దాడుల్లో లెబనాన్ పౌరులు మృతి చెందారని, ఆ ఘటనకు ప్రతీకారంగానే డ్రోన్ దాడులు చేపట్టామని హెజ్బొల్లా ప్రకటించింది. మొత్తం మీద దాడులు, ప్రతిపాదులతో ఇజ్రాయెల్ సమస్యలను ఎదుర్కొంటున్నది. ఇప్పటికే గాజా స్ట్రిప్‌లో పాలస్తీనియన్లపై జరుగుతున్న దాడులను ప్రపంచ దేశాలు తప్పుపడుతున్నాయి. కాల్పుల విరమణకు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, అందుకు ఇజ్రాయెల్ సుముఖత వ్యక్తం చేయక పోవడంతో, ఒకవైపు హీఎజ్బొల్లా, మరోవైపు హౌతీ సమూహాలు డ్రోన్ దాడులకు తెగబడుతున్నాయి. ఒకే సమయంలో పాలస్తీనా, యెమెన్, లెబనాన్ దేశాలను ఎదుర్కోవాల్సి రావడం ఇజ్రాయెల్‌కు భారమవుతున్నది.

# ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయం

## అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**లాన్సింగ్ (మిషిగాన్) :** దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణే తన ధ్యేయమని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన హత్యాయత్నం నుంచి ట్రంప్ తృటిలో తప్పించుకున్న విషయం తెలిసిందే. బులెట్ తూటా ఆయన కుడి చెవిని తాకుతూ దూసుకెళ్లింది. ఆ ఘటన తర్వాత మొదటిసారి ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ట్రంప్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మద్దతుగా నిలబడ్డాడనని, తుపాకీ తూటాను కూడా ఎదుర్కొన్నానని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యానికి ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ప్రమాదకరంగా మారారని విమర్శించారు. రిపబ్లికన్ పార్టీ తరఫున ట్రంప్, డెమోక్రాటిక్ పార్టీ తరఫున బైడెన్ మరోసారి అమెరికా అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్నారు. గత ఎన్నికల్లో బైడెన్ చేతిలో ఓటమిపాలైన ట్రంప్ ఈసారి విజయం సాధించే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని వివిధ సర్వేలు, అభిప్రాయ సేకరణ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. హత్యాయత్నం తర్వాత ట్రంప్ గ్రాఫ్ మరింత పెరిగింది. తొలి డిబేట్‌లో ట్రంప్ ఎంతో ఉత్సాహంగా పాల్గొనగా, బైడెన్ తడబడడం, స్పృహ తప్పి పడిపోతాడేమోనన్న రీతిలో నీరసం గా కనిపించడం ఆయన ఆరోగ్యంపై సందేహాలకు కారణమైంది. తనతో గోల్ఫ్ ఆడాలంటూ బైడెన్‌కు ట్రంప్ సవాలు విసిరారు కూడా. అమెరికా వైస్‌ప్రెసిడెంట్‌గా ఉన్న కమలా హారిస్‌ను బరిలోకి దించాలన్న అభిప్రాయం వ్యక్తం కాగా, తాను పోటీ నుంచి తప్పుకునేది లేదని బైడెన్ తేల్చిచెప్పారు. అయితే, ఇప్పటికే ఆయన అభ్యర్థిత్వంపై నీలినీడలు ముసురుకునే ఉన్నాయి. నవంబర్ 5న జరిగే ఎన్నికల్లో విజయం ఎవరిని వరించినా, ఈసారి పోటీ ఆసక్తికరంగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది.




# పాకిస్తాన్‌లో జర్నలిస్టులకు భద్రత కరువు




అస్తవ్యస్త రాజకీయ, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో, పాకిస్తాన్‌లో జర్నలిస్టులకు భద్రత కరువైంది. నిజాలను వెలుగులోకి తేవడమే వారి నేరం. ఈ ఏడాది కనీసం ఏడుగురు జర్నలిస్టులు హత్యకు గురికావడం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. అఫ్గానిస్థాన్ సరిహద్దులోని కైబర్ ఫఖ్తుంక్వా ప్రావిన్స్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ జర్నలిస్టు ఖలీల్ జిబ్రాన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేయడంతో మరోసారి పాత్రికేయులపై దాడుల అంశం తెరపైకి వచ్చింది. విధులకు హాజరయ్యేందుకు వెళుతున్న అతనిని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అడ్డుకున్నారు. కారు నుంచి బయటకులాగి, విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. జర్నలిస్టుల హత్యలను పరిశోధించే సంస్థలో పని చేస్తున్న అదిల్ జవాద్ మీడియాతో మాట్లాడుతూ, ఏడు గురు పాత్రికేయులు హత్యకు గురికావడం ఆందోళనకరమైన విషయమని పేర్కొన్నాడు. చిన్నపట్టణాల్లోగాక, నగరాల్లోనూ హత్యలు జరిగినట్టు చెప్పాడు. దాడులు కూడా విపరీతంగా పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశాడు. నేరస్థులకు సరైన శిక్ష పడకపోవడమే ఈ దాడులకు, హత్యలకు కారణమని అభిప్రాయపడ్డాడు. కాగా, సింధ్ ప్రావిన్స్‌లోని బాడిన్ జిల్లాలో పాత్రికేయుడు నస్రుల్లా గదానీ హత్యకు గురయ్యాడు. అంతకు మూడు రోజుల ముందు కైబర్ ఫఖ్తుంక్వాలోని ఉత్తర వజీరిస్తాన్ జిల్లాలో కమ్రాన్ దావర్ అనే మరో జర్నలిస్టును చంపేశారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలను ఇంటర్నేషనల్ పెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ప్రధాన కార్యదర్శి ఆంథోనీ బెల్లంగర్ ఖండించారు. పాకిస్తాన్ ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల రక్షణకు చర్యలు తీసుకోవాలని, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఎల్లో అలెర్ట్ (మొదటి పేజీ తరువాయి)

మధ్యగా వెళ్తుందన్నారు. ఈ క్రమంలో రాగల మూడురోజు రోజుల్లో తేలిక పాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములు మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందన్నారు. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పలుచోట్ల ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ కేంద్రం అధికారులు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశారు.

# ఢిల్లీలో సిఎం రేవంత్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర నీటిపారుదలశాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్‌తో సిఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఢిల్లీలో శనివారం జరిగిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసు కెళ్లారు. ఆయా అంశాలపై ముఖ్యమంత్రి తనఅభిప్రాయాలను వారికి తెలి యజేశారు. సోమవారం ఢిల్లీలో జరగనున్న ఎన్‌డిఎస్‌ఎ సమావేశంలో అధికారులు, ఇంజినీర్లు సమావేశంపైన ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

# నిఫా కలకలం (మొదటి పేజీ తరువాయి)

బాలుడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి నిర్ణయం తీసుకుంటారన్నారు. మలప్పురం జిల్లాలో నిఫా వ్యాప్తికి పాండిక్కాడ కేంద్రంగా ఉంది. ప్రజలు, సమీప ఆసుపత్రులు బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని, ఆసుపత్రుల్లో రోగుల వద్దకు వెళ్లొద్దని ఇప్పటికే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని వీణా జార్జ్ పేర్కొన్నారు. పుణె ఎన్‌ఐవిలో నిల్వ చేసిన ఆస్ట్రేలియా నుంచి తీసుకొచ్చిన మోనోక్లోనల్ యాంటీబాడీ ఆదివారం రాష్ట్రానికి వస్తుందని మంత్రి ప్రకటించారు. ఆరోగ్య శాఖ మంజేరి మెడికల్ కాలేజీలో 30 ఐసోలేషన్ గదులు, ఆరు పడకల ఐసియును ఏర్పాటు చేసి కరోనా సోకిన బాలుడితో కాంటాక్ట్ అయిన ప్రతి ఒక్కరినీ ఐసోలేట్ చేసినట్లు చెప్పారు.

# విద్యుదాఘాతంతో ముగ్గురి మృతి

(మొదటి పేజీ తరువాయి)

బాత్‌రూంలోకి వెళ్లాడు. బకేట్ నీళ్లను వేడి చేసేందుకు హీటర్‌ను ఆన్ చేశాడు. బకేట్‌లో ఉన్న నీళ్లు వేడి అయ్యాయో లేదే తెలుసుకునేందుకు హరికృష్ణ నీళ్లలో చేతులు పెట్టాడు. నీళ్లలో కరెంట్ సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురైన కింద పడిపోయాడు. హరికృష్ణను రక్షంచే క్రమంలో తల్లిదండ్రు లు వెంకటేష్, మాధవిలు ప్రయత్నించారు. వీరిద్దరు కూడా విద్యుదాఘాతానికి గురయ్యారు. ముగ్గురు కూడా విద్యుదాఘాతానికి గురై బాత్‌రూమ్‌లోనే మృతి చెందారు. సాయంత్రం వరకు కూడా 204 ఫ్లాట్ నుంచి ఎవరు బయటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన అపార్ట్‌మెంట్‌వాసులు సాయంత్రం ప్రాంతంలో వెంకటేష్ ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బాత్‌రూమ్‌లో వారి మృతదేహాలు కనిపించాయి. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి క్లూస్ టీంతో పాటు పోలీసులు చేరుకుని పరిశీలించారు. ముగ్గురు కూడా విద్యుదాఘాతానికి గురై మృతిచెందారని పోలీసులు గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమి త్తం గాంధీఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కృష్ణా, గోదావరి పరవళ్లు

(మొదటి పేజీ తరువాయి)










వరదల భయం అలుముకుంటుంది. ఈ మూడునెలల పాటు ఇక్కడి ప్రజలకు కష్టాలుతప్పవు. కొన్నిసార్లు జూన్ నెలలో కూడా వరదలు వచ్చాయి. ఈ ప్రధానంగా ఈ మూడు నెలల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. గోదావరి భారీగా పొంగితే ప్రధాన రోడ్లపై తిష్ట వేస్తుంది. 1976 నుండి 2024 జూలై వరకు గోదావరికి 48సార్లు వరదలు వచ్చాయి. ఇందులో ప్రధానంగా 1986 ఆగస్టులో 75.06 అడుగుల వరద వచ్చింది. అదే ఆల్‌టైమ్ రికార్డుగా మిగిలిపోయింది. ఆ తర్వాత 2022 జూలై 16న 71.03 అడుగుల రెండో రికార్డు వరదగా నమోదైంది.

**అంతర్రాష్ట్ర రాకపోకలు అంతరాయం**

గోదావరి భారీగా పెరుగుతూ ములుగు జిల్లాలోని వాజేడు మండలం పేరూరు వద్ద 15.790 మీటర్లకు చేరడంతో తెలంగాణ, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల మధ్య సరిహద్దులోని 163 జాతీయ రహదారి నీట మునిగింది. దీనితో అంతర్రాష్ట్ర రాకపోకలు స్తంభించాయి. ప్రమాద భరితంగా ఉన్నందున తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య రోడ్డు రవాణాను నిలిపివేశారు. అటువైపు ఎవరు కూడా వంతెన దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరికలు జారీ చేస్తూ భార్గెట్లను ఏర్పాటు చేశారు.

**పరవళ్ళు తొక్కుతున్న బొగత జలపాతం**

జోరుగా కురుస్తున్న వర్షాలకు వాజేడు మండలంలోని చీకుపల్లి బోగత బొగత జలపాతం పరుగులు తొక్కుతుంది. బొగత జలపాతం ఉగ్రరూపం దాల్చి ఉధృతం ప్రవహిస్తుండగా, జలపాతం లోయలోకి పర్యాటకులను స్నానాలు చేసేందుకు అనుమతించడం లేదు.

**కాళేశ్వరం వద్ద గోదావరి ఉగ్రరూపం**

ఎగువలోని తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతుంటంతో త్రివేణి సంగమ తీరం వద్ద గోదావరి నిండుకుండలా మారి పుష్కర ఘాట్ స్నాన ఘట్టాలను ముంచెత్తి ఇవతలి, అవతలి ఇరువైపులా ఒడ్డును తాకి గోదావరి పరవళ్ళు తొక్కుతోంది. పుష్కర ఘాట్ తీరం వద్ద సాయంత్రం 5 గంటల కల్లా 9.790 మీటర్ల నీటి మట్టానికి చేరుకొని ఉధృతంగా ప్రవహిస్తోంది. కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద గోదావరి నురుగులు పెడుతూ ప్రవహిస్తోంది.

**ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద**

మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. నిన్న మొన్నటి వరకు తాగు నీరు అందించలేని ప్రాజెక్టులో ఒకే సారిగా వరద నీరు చేరడంతో నిండు కుండలా తలపిస్తుంది. కొమురం భీం ప్రాజెక్టులో సైతం వదర నీరు పరిమితికి మించి చేరడంతో గేట్లు ఎత్తి నీటిని కిందకు వదులుతున్నారు. జిల్లాలోని అనేక గ్రామాలు, మంచిర్యాల జిల్లాకేంద్రంలోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. మూడు రోజలుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంట నీట మునిగి ఆందోళనకు గురవుతున్నారు. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలోని భూ ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి ఆటకం కలుగుతుంది. ఇప్పటికే అన్ని ఉపరితల గనుల్లో ఉత్పత్తిని నిలిపివేశారు. దీంతో 80 శాతం ఉత్పతికి ఆటంకం ఏర్పడింది.

**నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరదనీరు చేరిక**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా వరదనీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్టు నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు, 17.802 సిఎంసిలు కాగా ప్రస్తుతం 1387.52 అడుగులు, 3.180 టిఎంసిల నీరు నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు.

**జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు జలకళ**

గత రెండు రోజులుగా జూరాలకు వరద ప్రవాహం పెరుగుతుండటంతో ప్రాజెక్టు అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం అప్రమతమై జూరాల గేట్ల ద్వారా దిగువకు నీటిని వదులుతున్నారు. ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలతో పాటు భీమా నది వరద ఉధృతికి కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. జూరాల జలాశయంలో 317.040 మీటర్లు, 6.805 టిఎంసిల నీటిని నిల్వ ఉంచుకున్నారు. అదేవిధంగా నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 1500, భీమా లిఫ్ట్ 1కు 1300, లిఫ్ట్2కు 750, సమాంతర కాలువకు 300, జూరాల కుడి, ఎడమ కాలువలకు 1,466 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ జలాశయంలో నుంచి దిగువకు 1,45,750 క్యూసెక్కులను వదులుతున్నారు. ఎగువ ప్రాంతం నుంచి నారాయణపూర్‌కు 1,25,000 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నట్టు అధికారులు తెలిపారు.

**శ్రీశైలం ప్రాజెక్టులో 821.20 అడుగులకు నీటి మట్టం**

ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల ప్రాజెక్టు నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతోంది. జూరాల ప్రాజెక్టు నుంచి 96,141 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు 821.20 అడుగులు, నీటి నిల్వ 41.6978 టీఎంసీలుగా నమోదైంది.

# విశ్వాస పరీక్ష నెగ్గిన ఓలి

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ఓలి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. అదే రోజు మరో 21 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. నేపాల్ రాజ్యాంగాన్ని అనుసరించి, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన 30 రోజుల్లోగా విశ్వాస పరీక్షను నెగ్గాల్సి ఉంటుంది.

ఈ నిబంధనను అనుసరించి, ఓలి విశ్వాస పరీక్షకు వెళ్లారు. మొత్తం 264 మంది సభ్యులు ఉన్న హౌస్ ఆఫ్ రిప్రజెంటెటివ్స్ (హెచ్‌ఓఆర్)లో 263 మంది ఓటింగ్‌కు హాజరయ్యారు. ఒకరు గైర్హాజరుకాగా, ఓలికి 188 ఓట్లు లభించాయి. సాధారణ మెజారిటీకి 138 ఓట్లు అవసరంకాగా, ఓలి అంతకంటే 50 ఓట్లు అధికంగానే సంపాదించుకున్నారు. ప్రతిపాదనకు వ్యతిరేకంగా 74 ఓట్లు పడ్డాయి. ఓట్లను లెక్కించిన అనంతరం ఓలి విజయం సాధించినట్టు స్పీకర్ దేవరాజ్ ఘిమిరె ప్రకటించారు. సిపిఎన్ యుఎంఎల్, నేపాలీ కాంగ్రెస్‌తో పాటు ఆ కూటమి మిత్ర పక్షాలైన లోక్‌తాంత్రిక్ సమాజ్‌వాది పార్టీ, జనతా సమాజ్‌వాది పార్టీ నేపాల్ సభ్యులు కూడా విశ్వాస పరీక్షను బలపరిచారు. సిపిఎన్ మావోయిస్టు సెంటర్, సిపిఎన్ యూనిఫైడ్ సోషలిస్టు, రాష్ట్రీయ స్వాతంత్ర పార్టీ, రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ వ్యతిరేకించాయి. ఇలావుంటే, ప్రధానిగా ఓలి ప్రమాణస్వీకారం చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను రాజ్యాంగ ధర్మాసనానికి పంపుతున్నట్టు సుప్రీం కోర్టు ప్రకటించింది.

# బిజెపిది జవాబుదారీలేని పాలన

(మొదటి పేజీ తరువాయి)

వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రెండు నెలల్లో ఎనిమిది ఉగ్రదాడులు/ఎన్‌కౌంటర్లు జరిగినట్లు తెలిపారు. తమ వైఫల్యాల నుంచి నిరుద్యోగం, అధిక ధరల నుంచి దృష్టిని మళ్లించేందుకు బీజేపీ మతోన్మాదాన్ని సాగిస్తోందని, కన్వర్ యాత్ర నెపంతో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాల ఇచ్చిన తాజా ఆదేశాలు మత రాజకీయాలకు అద్దం పట్టాయని వ్యాఖ్యానించారు. దేశాన్ని వెనక్కు నెట్టి... తిరోగమన పద్ధతులు అనుసరిస్తూ విశ్వగురువు కాగలమని బీజేపీ అనుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో ప్రజలు ధిక్కరించినా బీజేపీకి బుద్ధిరాలేదని విమర్శించారు. చత్తీస్‌గఢ్‌లో అమాయక గిరజనులపై దురాగతాలు, బూటకపు ఎన్‌కౌంటర్లపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వంతో కేంద్రప్రభుత్వం వివక్షపూరిత వైఖరితో రాష్ట్ర ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కేరళకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజి అనివార్యమని, బడ్జెట్‌లో ఇందుకోసం సముచిత కేటాయింపు చేయాలని సంతోశ్ కుమార్ కోరారు. నిరంకుశంగా పార్లమెంటును నడిపించాలని బీజేపీ భావిస్తుండవచ్చుగానీ ప్రజల సమస్యలపై పార్లమెంటులో గొంతెత్తేందుకు సీపీఐ, ఇండియా ఐక్య సంఘటన సిద్ధంగా ఉన్నట్లు సంతోశ్ కుమార్ స్పష్టంచేశారు.

# ప్రజాస్వామ్య వ్యతిరేకులు

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ కార్యకర్తల్లో చైతన్యం తీసుకొచ్చేలా శిక్షణ తరగతులను నిర్వహించేందుకు నీలం రాజశేఖర్‌రెడ్డి చేసిన ప్రయత్నాలు, ఇప్పుడు చాలావరకు తగ్గాయని తెలిపారు. నీలం రాజశేఖర్‌రెడ్డి తరహా ఎప్పటికప్పుడు ప్రజలను, కార్యకర్తలను మేలుకొల్పే కార్యక్రమాలు మరింత పెరిగి ఉంటే కొత్త భారతంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఉండేవి కావని అభిప్రాయపడ్డారు. సమాజంలో ఈమాత్రం చైతన్యం ఉన్నదంటే అందుకు ఆనాడు నీలం రాజశేఖర్‌రెడ్డి ఎప్పటికప్పుడు కార్యకర్తల్లో చైతన్యం కల్పించడమే కారణమన్నారు.

**స్వాతంత్ర్యంలో లేనివారూ దేశ భక్తులుగా మార్కెటింగ్**

స్వాతంత్ర్య పోరాటంలో ఎటువంటి పాత్ర లేని సంస్థ, వ్యక్తులు ప్రస్తుతం దేశ భక్తులుగా మార్కెటింగ్ చేసుకుంటున్నారని పరకాల ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఇటీవల జరిగిన అనేక పరిణామాలను సమాజం పట్టించుకోవడం లేదని, మొన్న,నిన్న, ఇవాళ జరిగిన అనేక సంఘటనలు సంబంధం లేదనట్టుగానే సమాజం స్పృహ కోల్పోయిందన్నారు. పెట్రో ల్ వంద రూపాయాలకు చేరుకుంటుందనే పెద్ద చర్చ జరిగిందని, చివరకు వంద దాటినా పెద్దగా స్పందన రాలేదని, కాలినడకన వెళ్లిన వలసకార్మికులు చనిపోయారని, పవిత్ర గంగానదిలో వందల మృతదేహాలు తేలాయని ఇటువంటి అనేక సంఘటలను సమాజం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయపార్టీలు ఎన్నికలకు, ఎన్నిలకు మధ్య ఏమీచేయడం లేదని స్పీప్‌వాకింగ్ చేస్తున్నాయన్నారు.

**'ఇజ్రాయిల్ ఉద్యోగాల'కు భారత యువత క్యూ**

పాలస్తీనాకు చెందిన ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో ఇతర దేశాలకు చెందిన వారిని ఇజ్రాయిల్ నియమించుకుంటుందని, ఇందులో భాగంగా ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యా నా రాష్ట్రాలకు చెందిన వారు ఇజ్రాయిల్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ వద్ద బారులు తీరుతున్నారని పరకాల ప్రభాకర్ అన్నారు. బాంబుల వర్షంలో ప్రాణాలు కోల్పోతామని ముందే తెలిసినా ఇజ్రాయిల్ ఉద్యోగాలకు భారత యువత క్యూ కట్టడమంటేనే దేశంలో నిరుద్యోగ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. కేంద్రప్రభుత్వ, ప్రధానమంత్రికి సలహాదారులుగా ఉన్న వారే దేశంలో అసమానతలు ఉండాలని, నిరుద్యోగాన్ని సమర్థిస్తున్నారన్నారు.

**జిఎస్‌టి ఎంత వసూలు చేస్తే.. అంత అల్పాదాయక వర్గాలపై ప్రభావం**

దేశానికి సంబంధించిన పలు లెక్కలు, నిరుద్యోగం లాంటి పలుఅంశాలపైన ఆర్‌బిఐ ఇచ్చే నివేదికను గతంలో ఎవ్వరూ అనుమానించలేదని, కానీ ప్రస్తుతం ఆర్‌బిఐ కూడా రాజీపడిందని, అందుకే ఆర్‌బిఐ నివేదికలను అనుమానించాల్సి పరిస్థితులు వచ్చాయని పరకాల ప్రభాకర్ తెలిపారు. వారానికి ఒక గంట చొప్పున ప్రతి నెలా 30గంటలు పని చేసిన వారిని నిరుద్యోగులుగా గుర్తించబోమని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలిపిందని, నిరుద్యోగానికి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కొత్త నిర్వచనాన్ని ఇచ్చిందన్నారు. ప్రజలపైన పరోక్షంగా పన్నులను పెంచి, కార్పొరేట్ శక్తులపైన పన్నులను తగ్గించారని, జిఎస్‌టి ఎంత ఎక్కువగా వసూలు చేస్తే, అల్పాదాయక వర్గాలపై అంత ప్రభావం పడుతుందని పరకాల వివరించారు. టి.సురేష్‌బాబు మాట్లాడుతూ నీలం రాజశేఖర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు ఎంతో కృషి చేశారని, చివరి వరకు నిర్మాణ బాధ్యతలను చూశారన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకానికి రూ.2.70లక్షల కోట్లు కేటాయించాలి

భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం ఈనెల 23న ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్‌లో మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.2.70 లక్షలు కోట్లు కేటాయించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. గత 10 ఏళ్ల పాలనలో మోడీ ప్రభుత్వంగ్రామీణపేదల,వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం, ఉపాధి కోసం ఏ ఒక్క పథకాన్ని కొత్తగా ప్రవేశ పెట్టకపోగా యుపిఎ ప్రభుత్వం హాయంలో ప్రవేశపెట్టిన గ్రామీణ ఉపా ధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కంకణం కట్టుకున్నదని ఆయన ధ్వజమెత్తారు. ప్రతిఏటా ఉపాధి నిధులలో కోత పెట్టి కూలీల పొట్ట కొట్టిన ఫలితంగా ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో రైతులు వ్యవసాయ కార్మికులు లోక్‌సభలో మోడీకి మెజార్టీ తగ్గించి గుణపాఠం చెప్పారన్నారు. గత సంవత్సర బడ్జెట్‌లో కేవలం రూ. 87వేల కోట్ల మాత్రమే కేటాయించడంతో దేశం లో కోట్లాదిమంది కూలీలకు ఉపాధి పనులు లభించక అనేక ఇబ్బందులు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్లో రూ. 2.70 లక్షల కోట్లను కేటాయించడంతో పాటు జాబ్ కార్డులు ఉన్నప్రతిఒక్కరికి సంవత్సరంలో 200 రోజులు పనులు కల్పించడంతో పాటు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా రోజుకు రూ.700 కనీస కూలి ఇవ్వాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పార్టీ ఫిరాయింపు చట్టానికి కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లు తూట్లు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గతంలో బిఆర్‌ఎస్,ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ప్రజాతీర్పుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ పార్టీ ఫిరాయింపుల చట్టానికి తూట్లు పోడుస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు. గురువారం సోమాజిగూడ జయగార్డెన్‌లో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి కార్యకర్త విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరైన కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను బిఆర్‌ఎస్ చేర్చుకుంటే ఇప్పుడు ఆపార్టీ ఎంఎల్‌ఎలను కాంగ్రెస్ చేర్చుకుంటుందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ మెజార్టీ స్థానంల్లో విజయం సాధించినట్లు ఉహించుకోవడమే కాకుండా ఎక్కడ మంత్రి వర్గ ప్రమాణ స్వీకారం చేయాలి, అతిథులుగా ఎవరెవ్వరీని పిలువని కలలు కన్నగా కేంద్రం రాహుల్ గాంధీ సైతం అదే విధంగా ఊహించుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ రెండు పార్టీలు ఒక్కటేనని ఎంఐఎంతో దోస్తానా కొనసాగిస్తున్నాయని, అందుకే నగరంలో పలు నియోజకవర్గాల్లో బిజెపికి మోజార్టీ తగ్గిందని చెప్పారు. ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పేందుకు బిజెపి శ్రేణులు మరింత కష్ట పడి పని చేయాలని రాబోయే రోజుల్లో మనదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు.

# జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

గోదావరి ఉద్రితిపై నిరంతర నిఘా పెట్టండి

జిల్లా కలెక్టరేట్లలో 'కంట్రోల్ రూమ్'ను ఏర్పాటు చేయండి

జిల్లా కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. జిల్లాల్లో కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలను నిర్వహించాలని సూచించారు. అన్ని జిల్లాల్లో వరద పరిస్థితిని ఆయన ఆదివారం సాయంత్రం సమీక్షించారు. జిల్లా యంత్రాంగం సహాయ పునరావాస చర్యల్లో నిమగ్నమై ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలతో పాటు గోదావరి ఉధృతితో అక్కడి పరివాహ ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా రెస్క్యూటీములను, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను వినియోగించాలని అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ సంబంధిత చర్యలపై ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లు ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలిసి ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా వాగుల వద్ద తగు బందోబస్తును ఏర్పాటు చేసి, ప్రమాదకరంగా ప్రవహించే వాగులపై నుంచి ప్రజలు దాటకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఏ విధమైన సహాయం కావాలన్న రాష్ట్ర రాజధానికి ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చునని మంత్రి పొంగులేటి అన్నారు. ముఖ్యంగా గోదావరి ఉధృతి పై నిరంతరం మానిటరింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ఇండియన్ ఆయిల్ రేసింగ్ ఫ్యూయల్ 'స్టార్మ్-ఎక్స్' ఆవిష్కరణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇండియన్ నేషనల్ కార్ రేసింగ్ ఛాంపియన్నిప్ సందర్భంగా మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో రేసింగ్ కార్‌ల కోసం ఇండియన్ ఆయిల్ రూపొందించిన హై ఆక్టేన్ రేసింగ్ ఫ్యూయల్ స్టార్మ్ ఎక్స్‌ను ఆవిష్కరించింది. ఇండియన్ ఆయిల్, మద్రాస్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్ ఈ మేరకు ఒప్పందం చేసుకున్నాయి. స్టార్మ్ ఎక్స్‌ను అధికారికంగా ప్రారంభించి, బ్రాండ్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ డైరెక్టర్ (మార్కెటింగ్) వి.సతీష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో మోటార్ స్పోర్ట్స్‌లో విప్లవాత్మక మార్పులకు ఇది నాంది అన్నారు. వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అధిక నాణ్యత ఇంధనాలు, లూబ్రికెంట్‌లను అందించడంలో ముందంజలో ఉన్నామని ఆయన తెలిపారు. మొదటి 100 ఆక్టేన్ ఇంధనం, ఎక్స్‌పీ100, ఎక్స్ట్రాగ్రీన్‌ను డిజిల్‌ను ప్రవేశపెట్టామన్నారు. తమ పోర్ట్ ఫోలియోలో ఫ్లెక్స్ ఇంధన వాహనాల కోసం ఇథనాల్ 100, స్థిర ఇంధన ఆర్థిక వ్యవస్థ, తగ్గిన సిఓ2 ఉద్గారాలతో గ్రీన్ లూబ్రికెంట్లు కూడా ఉన్నాయన్నారు. మద్రాస్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్ ప్రెసిడెంట్ అజిత్ థామస్ మాట్లాడుతూ భారతదేశంలో మోటార్ స్పోర్ట్స్ నాణ్యత, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇంధన రంగంలో అగ్రగామిగా ఉన్న ఇండియన్ ఆయిల్‌తో భాగస్వామ్యం ఆనందంగా ఉందన్నారు. మద్రాస్ ఇంటర్నేషనల్‌లో స్టార్మ్ ఎక్స్ ప్రారంభం మోటార్ స్పోర్ట్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం, అసమానమైన రేసింగ్ అనుభవాన్ని అందించడంలో తమ భాగస్వామ్య నిబద్ధతకు సర్క్యూట్ ఒక నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ డైరెక్టర్ (ఆర్ అండ్ డి) అలోక్ శర్మ, ఎంఎంఎస్‌సి సెక్రటరీ ప్రభా శంకర్, వైస్ ప్రెసిడెంట్ విక్కీ చందోక్ తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల అక్రిడిటేషన్లకు కమిటీ

- త్వరలో ఏర్పాటు
- ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకూ సిఎం రేవంత్ ముందుకు వస్తున్నారు
- కార్టునిస్టు శేఖర్ మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవ సభలో మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి
- తెలంగాణ టుడే ఎడిటోరియల్ కార్టునిస్ట్ పి.నర్సింహ్మకు అవార్డు ప్రదానం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కేటాయింపుకు త్వరలో ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేస్తోందని మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిఎం రేవంత్ రెడ్డి ముందుకు వస్తున్నారని తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన భూమిని ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల క్రితం సంతకం చేశారని, ఇతర సొసైటీల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిఎం సుముఖత వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ నలువైపులా కూడా జర్నలిస్టులు కోరిక మేరకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు స్థలాల అన్వేషణ కార్యక్రమం కూడా కొనసాగుతోందన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవడం కోసం జర్నలిస్టులకు మరిన్ని కార్యక్రమాలు మీడియా అకాడమి ద్వారా నిర్వహిస్తామని మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కార్టూనిస్ట్ శేఖర్ మెమోరియల్ అవార్డు 2024 ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎస్.రఘు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా, నవ తెలంగాణ పూర్వ సంపాదకులు ఎస్.వీరయ్య విశిష్ట అతిథిగానూ, సాక్షి కార్టూనిస్టు శంకర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నేత కామ్రెడ్ విమలక్క, తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్ యాదవ్, చిత్రకారులు కూరెళ్ల శ్రీనివాస్, చంద్రకళా శేఖర్, శేఖర్ మిత్రులు, కుటుంబ సభ్యుల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ టుడే ఎడిటోరియల్ కార్టూనిస్టు పి. నర్సింకు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కార్టునిస్టుల పరిస్థితి నాటి నుండి నేటి వరకు ఉన్న విషయాలను వెల్లడించారు. తొలి రోజుల్లో కార్టూన్లను తెలుగు పత్రికలకు, ఇంగ్లీష్ పత్రికలకు కంప్యూటర్లలో ఇచ్చేవాళ్లన్నారు. ఆ వ్యవస్థ పోయిన తర్వాత తెలుగు పత్రికల్లో ప్రత్యక్షంగా కార్టున్లు వేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఆంధ్రపత్రిక చిత్తూరు జిల్లా నుండి వచ్చేదని, ఆ తరువాత విశాలాంధ్ర, ఆంధ్రప్రభ పత్రికలు వచ్చాయన్నారు. విశాలాంధ్రలో రాంభట్ల కృష్ణమూర్తి ఆనాడు రాజకీయ పరిస్థితులపై జమీందార్లు, జాగీర్‌దార్లు, భూస్వాములు చేస్తున్న అకృత్యాల మీద విశాలాంధ్ర మొదటి పేజీలో కార్టూన్స్‌ను ప్రారంభించారని తెలిపారు. రాంభోట్ల కృష్ణమూర్తి తర్వాత కాలంలో.. 1971 చివరిలో కర్టూన్ల సంఖ్య బాగా పెరిగిందన్నారు. ఈనాడు పేపర్ తొలి కార్టూనిస్టుగా ప్రభంజన్ వచ్చారని, ఆ తర్వాత పాపా పేరిట ఈనాడులో కార్టూన్లు వచ్చాయని, పాప పూర్తి పేరు కెవెస్ రెడ్డి అని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన తర్వాత ఈనాడుకు కార్టూనిస్టుగా శ్రీధర్ వచ్చాక హాస్యం తీరు మరింత పెరిగిందన్నారు. మీడియా రంగంలో విస్తరించి టివీ ఛానళ్లు, పత్రికల సంఖ్య పెరిగే కొద్దీ ఎలక్ట్రానిక్ వీడియో గ్రాఫర్ల అవసరాలు ఎక్కువగా పెరిగాయని, అయినా ఇప్పటికీ కార్టూనిస్టుల అవసరం తప్పలేదన్నారు. కార్టూనిస్టులు వేసిన కార్టూన్ల మీదనే ఈ దేశంలో పెద్ద ఆందోళనలు జరిగిన సందర్భాలు ఉన్నాయంటూ బాల్ థాక్రేపై కార్టూన్లు.. దేశంలో ఎమర్జెన్సీ వచ్చిన సందర్భాలను వివరించారు. ఆ మాటకు వస్తే .. కార్టూనిస్ట్ ఆర్.కె లక్ష్మ ణ్ కార్డున్లకు భలే క్రేజీ ఉండేదని, కార్టున్ గీత ఎప్పటికీ చిరస్మరణీయమని తెలిపారు. ఏపిలో అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎమర్జెన్సీ రోజులు వచ్చాయని ఆ రోజుల్లోనూ కార్టూనిస్టులు తమ కార్టూన్లకు పదును పెట్టారన్నారు. వారి కార్టూన్‌లో ఆహ్లాదం, ఆక్రోషం, హాస్యాన్ని నింపేలా చూపించారన్నారు. ఏపి సిఎం అంజయ్య చేతికి బోటన వేలికి కర్ర వేశారని, ఏదైనా రోజు కార్టూన్ రాక పోతే " శాస్త్రీ గారూ నా కార్డున్ వేయలేదేంటీ?" అని సిఎం అంజయ్య నేరుగానే అడిగే వారంటే కార్టున్ల ప్రాముఖ్యత ఏపాటిదో తేటతెల్లం చేస్తుందన్నారు. అయితే ఇది ఒక్కప్పటి పరిస్థితి అని, ఈ రోజు ఆ పరిస్థితులే మారి పోయాయన్నారు. పత్రికల్లో తొలి పేజీ నుండి లోపలి పేజీకి కార్టున్‌ను మార్చరంటే రాజకీయంగా పరిస్థితులు మార్పించాయో చెప్పకనే చెబుతాయన్నారు. కార్టూన్ చూస్తే ఓ మనిషిని తక్షణమే ఆలోచింప జేసేదని చెబుతూ కార్టూన్ అంటేనే ఆక్రోశం, ఆహ్లాదం, హాస్యం నింపేదని పునరుద్ఘాటించారు. దీంతో తెలుగుదేశం పార్టీ హయాంలోనే జర్నలిస్టులకు అవార్డులు ఇచ్చే కార్యక్రమం మొదలు కాగా, దశల వారీగా మహిళా జర్నలిస్టులకు, ఫోటో జర్నలిస్టులకు, ఉర్దూ జర్నలిస్టులకు, చివరికి కార్టూనిస్టులకు అవార్డులు ఇచ్చే దాకా వచ్చిందని శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. తాజాగా కార్టునిస్టు శేఖర్ చనిపోయిన తర్వాత మీడియా అకాడమి నుండి కార్టునిస్టులకు అవార్డు ఇస్తే గనుక శేఖర్ పేరిట అవార్డులు ఉండేలా చూస్తామని శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. జూబ్లీహిల్స్‌లోను, గోపన్నపల్లిలోను ఇళ్ల స్థలాలు ఇచ్చిన క్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పు.. తదనంతర పరిణామాల నేపథ్యంలో ఇళ్ల స్థలాల విషయం ముందుకు వచ్చిందని, ఈ క్రమంలో మూడు రోజుల క్రితం సిఎం రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి జవహర్‌లాల్ నెహు సొసైటీకి ఇళ్లు ఇవ్వాల్సిందేనంటూ సంతకం చేశారన్నారు. ఈ విషయంలో ఇంకా ముందుకు వెళ్దామని, హైదరాబాద్ సిటీ కి నలువైపులా కూడా 25 నుండి 30 ఎకరాలు చూసి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇద్దామని సిఎం రేవంత్ చెబుతున్నారన్నారు. వేరు వేరు చోట్ల అవకాశం ఉన్న దగ్గర స్థలాలు ఇద్దామంటున్నారన్నారు. ఫిలిం జర్నలిస్టులకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇళ్లు ఇచ్చారని గుర్తు చేస్తూ రాష్టంలో ఇళ్ల స్థలాలు వచ్చి 14 సంవత్సరాలు పైబడిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హెల్త్ కార్డులను వెల్‌నెస్ సెంటర్ తప్ప కార్పొరేట్ ఆసుపత్రులు అనుమతించలేదని, దేశంలో ఎక్కడా లేనన్ని జర్నలిస్టుల కు 24 వేల అక్రిడిటేషన్ కార్డులు మన రాష్టంలోనే ఉన్నాయని, రాజధాని హైదరాబాద్ పరిధిలోనే 3,500 కార్డు లు జారీ అయ్యాయని చెబుతున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల కార్డుల సంఖ్య నేపథ్యంలో వారిని అగౌరవ పరచకుండా అక్రిడిటేషన్ కార్డుల కేటాయింపు విషయం లో ఒక కమిటీ వస్తోందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# వరల్డ్ హెరిటేజ్ కమిటీ సమావేశంలో జూపల్లి

150కి పైగా దేశాలు పాల్గొన్న సమావేశానికి తొలిసారి భారత్ ఆతిథ్యం

31 వరకు న్యూఢిల్లీ వేదికగా జరగనున్న సమావేశాలు




**ప్రజాపక్షం/హైదరాబాద్:** వారసత్వ కట్టడాల పరిరక్షణ ధ్యేయంగా పని చేసే యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈ నెల 31 వరకు కొనసాగే ఈ సమావేశాలకు మన దేశం మొదటిసారి ఆతిథ్యం ఇచ్చింది. యునెస్కో డైరెక్టర్ జనరల్ ఓద్రే అజులై, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకవత్ తో పాటు 150కి పైగా దేశాల నుంచి 2 వేల మందికి పైగా జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ప్రసిద్ధ వారసత్వ కట్టడాలు, చారిత్రక ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలకు చెందిన కళాఖండాలు, వాటి సమాచారాన్ని తెలిపేలా స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఆసియా దేశాలకు చెందిన పలు స్టాల్స్‌ను మంత్రి జూపల్లి సందర్శించారు. నాగర్జున సాగర్‌లోని బుద్ధవనాన్ని అంతర్జాతీయలో అభివృద్ధి చేయడంతో పాటు మన రాష్ట్రానికి చెందిన ముఖ్యమైన సాంస్కృతిక, వారసత్వ ప్రాంతాల పరిరక్షణ, అభివృద్ధికి చర్య లు తీసుకోవడానికి ఇలాంటి సమావేశాలు ఎం తో దోహదపడుతాయని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. 2021 లో చైనాలోని ఫ్యూజీలో జరిగిన ప్రపంచ వారసత్వ కట్టడాలు, ప్రాంతాల కమిటీ సమావేశంలో రామప్ప దేవాలయాన్ని వారసత్వ సంపద జాబితాలో చేర్చుతూ తీర్మానం చేసిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# మూసీపైనే మక్కువెందుకు?

సిఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు కన్నా, మూసీ ప్రాజెక్టుపైనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకింత మక్కువ అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు ఎక్స్‌లో ప్రశ్నించారు. మూసీని అందంగా ముస్తాబు చేసేందుకు మొన్న రూ.50 వేలకోట్లు ఖర్చు అవుతుందన్నారని, నిన్న రూ.70 వేల కోట్లు వెచ్చిస్తామన్నారని, నేడు రూ.1.50 లక్షల కోట్లు వెచ్చిస్తామంటున్నారన్నారని అన్నారు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.80 వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా గగ్గోలుపెట్టింది కాంగ్రెస్, మరి సుందరీకరణకే రూ.1.50లక్షల కోట్లు ఖర్చు చేస్తుందా? అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో మురిసే రైతులెందరు, నిల్వ ఉంచే టిఎంసిలెన్ని, సాగులోకి వచ్చే ఎకరాలెన్ని, పెరిగే పంటల దిగుబడి ఎంత, తీర్చే పారిశ్రామిక అవసరాలెంత, కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్‌లు ఎన్ని అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. చివరిదశలో ఉన్న ప్రాజెక్టును పక్కనపెట్టి, మూసీ చుట్టే ఎందుకింత మంత్రాంగం అంటూ విమర్శించారు. లండన్‌లోని థేమ్స్ లాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏంటి? గేమ్ ప్లాన్ ఏంటీ? ముఖ్యమంత్రి గారూ అంటూ ప్రశ్నించారు. మూడింతలు పెంచిన మూసీ అంచనా వ్యయం కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యమన్నారు.

# విద్యకు నిధులు కేటాయించాలి

ఎఐఎస్‌ఎఫ్ డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** విద్యారంగానికి ఈ ఏడాది బడ్జెట్‌లో కేంద్రం 10 శాతం, రాష్ట్ర పభుత్వం30 శాతం నిధులను కేటాయించాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మ ణ్ డిమాండ్ చేశారు. తద్వారా దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య పరిరక్షణకు, ప్రభుత్వ విద్య బలోపేతం చేసే విధంగా నిధుల కేటాయింపులు ఉండాలన్నా రు. మోదీ ప్రభుత్వం గత 10 ఏళ్లుగా విద్యకు సరైన నిధులు ఇవ్వలేదని ఈ బడ్జెట్‌లోనైనా విద్యకు అధికంగా నిధులు కేటాయించాలన్నారు. అదేవిధంగా తెలంగాణ విభజన హామీల ప్రకారం రాష్ట్రానికి ప్రతి జిల్లాకు నవోదయ పాఠశాల, కేంద్రీ య విద్యాలయాలు, ఐఐటి, ఐఐఎం లాంటి పలు విద్యాసంస్థలు తెలంగాణలో ఏర్పాటు చేయాల్సి ఉండగా చేయలేదని, ఈ ఏడాదైనా ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదిన్నర ఏళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చే సిందని, రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే మొదటి బడ్జెట్లో విద్యకు 30% కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ సిఎం రేవంత్ రెడ్డి వద్దే ఉన్నందున బడ్జెట్‌లో విద్యకు అధిక ప్రాధాన్యాత ఇచ్చి రాష్ట్రంలోని యునివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచే విధంగా, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసే విధంగా నిధుల కేటాయింపు జరగాలన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడి కేంద్రాల్లో మూడవ తరగతి వరకు విద్యను అందించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదన్నారు. ఈ నిర్ణయం వల్ల బిజెపి తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020ని రాష్ట్రంలో అమలు చేసినట్లు అవుతుందని,ప్రభుత్వ పాఠశాలల్లో కెజి విద్య లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతున్నారని, ప్రభుత్వ బడుల్లో సైతం కెజి విద్యాను ప్రవేశ పెట్టాలన్నారు. బిజెపి ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం పూర్తిగా లోపాల పుట్ట అని ఈ జాతీయ విద్యా విధానాన్ని ఇండియా కూటమి వ్యతిరేకించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మ ణ్ డిమాండ్ చేశారు

# రూ.700 కోట్లతో అల్యూమినియం టిన్నుల యూనిట్

రాష్ట్రంలో 500 మందికి ఉపాధి :

మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

మంత్రితో బాల్ బెవరేజెస్ ప్యాకేజింగ్ సంస్థ ఇండియా హెడ్ గణేశన్ భేటీ



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** బీర్లు, శీతల పానీయాలు, పర్ ఫ్యూమ్‌ల ఇండస్ట్రీకి అల్యూమినియం టిన్నులను సరఫరా చేసే 'బాల్ బెవరేజ్ ప్యాకేజింగ్' కంపెనీ తెలంగాణ రాష్ట్రంలో రూ. 700 కోట్ల పెట్టుబడితో ఉత్పాదన యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందని పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం నాడిక్కడ వెల్లడించారు. ఈ యూనిట్ ప్రారంభమైతే రాష్ట్రంలో సుమారు 500 మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. 'బాల్' ఇండియా కార్పోరేట్ వ్యవహారాల అధిపతి గణేశన్ ఆదివారం సచివాలంలో మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయి తమ సంస్థ విస్తరణ ప్రణాళికను శ్రీధర్ బాబుకు వివరించారు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ 'బాల్' సంస్థకు రాష్ట్రంలో అవసరమైన భూమి, ఇతర మౌళిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ రకాల టిన్నుల్లో దొరికే బీర్లు మహారాష్ట్రలో బాట్లింగ్ అవుతున్నాయని మంత్రి తెలిపారు. ఇది 2 శాతం లోపలే ఉందన్నారు. కర్ణాటక, మహారాష్ట్రల్లో బీర్ల ప్యాకేజింగ్‌లో టిన్నుల వాడకం 25 శాతం వరకు ఉందని వెల్లడించారు. రాష్ట్రంలో అల్యూమినియం టిన్నుల్లో బీర్లను బాట్లింగ్ చేయాలంటే ఎక్సైజ్ విధానంలో కొన్ని మార్పులు చేయాల్సి ఉంటుందని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో చర్చిస్తానని తెలిపారు. బీర్లను 500 మి.లీ పరిమాణంలో అల్యూమినియం టిన్నుల్లో ప్యాక్ చేయడం వల్ల ఎక్సైజ్ డ్యూటీ తగ్గి ప్రభుత్వానికి ఏటా రూ.285 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. కిందటి సారి తన అమెరికా పర్యటన సందర్భంగా జార్జియా రాష్ట్రంలోని అట్లాంటాలో ఉన్న కోకాకోలా కేంద్ర కార్యాలయానికి వెళ్లినపుడు పెద్దపల్లి జిల్లాలో కొత్త బాట్లింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని ఆ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. సుమారు రూ.1000 కోట్లతో ఏర్పాటయ్యే కోక్ బాట్లింగ్ యూనిట్ కు 'బాల్' సంస్థ అల్యూమినియం టిన్నులను చేస్తుందని వివరించారు. పెట్టుబడులకు సంబంధించి పూర్తి ప్రణాళికను సమర్పించాలని గణేశన్‌కు శ్రీధర్ బాబు ఈ సందర్భంగా సూచించారు.

# కాళేశ్వరంపై మంత్రి ఉత్తమ్ అవాకులు చెవాకులు : హరీశ్‌రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అవాకులు చెవాకులు పేలారని,ఇది ఆయన అవగాహనా రాహిత్యాన్ని మరోసారి భయటపెట్టుకున్నారని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీరుహరీశ్ రావు ఎద్దేవా చేశారు. ఒకవైపు మేడిగడ్డ పునాదిని బలపరిచేందుకు అన్ని చర్యలూ తీసుకున్నామని అంటూనే మేడిగడ్డ వద్ద మట్టి పరీక్షలు సాధ్యపడలేదని చెబుతున్నారన్నారు. మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు సూచనలు చేయడంలో విఫలమైందని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌డిఎస్‌ఎ నివేదిక కోసం ప్రభుత్వం సమయాన్ని వృథా చేసిందని ఆరోపించారు. బ్యారేజీ రక్షణకు తాము ఎన్‌డిఎస్‌ఎను సలహాలు కోరిన స్పందించలేదని, 2023 అక్టోబర్‌లో హడావుడి నివేదిక ఇచ్చిందన్నారు. తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్ట్‌ను నిర్మిస్తామని చెబుతున్నారని, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఎంత ఎత్తులో ప్రాజెక్ట్‌ను నిర్మిస్తారో చెప్పాలన్నారు. గతంలో దీని గురించి మహారాష్ట్ర సిఎంలేఖ రాశారని, 2013లో కాంగ్రెస్‌సిఎం చవాన్ రాసిన లేఖను ఉత్తమ్ చదవాలని సూచించారు. ఎన్‌డిఎస్‌ఎ సూచనలతో జూన్ రెండో వారంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు సిడబ్ల్యుపిఆర్‌ఎస్ , సిఎస్‌ఎంఆర్‌ఎస్‌లతో సాంకేతిక పరీక్షలు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ , రెండు సంస్థలు సాంకేతిక పరీక్షలకు ఉపక్రమించే సమయానికి వరద రావడంతో ఆ పరీక్షలను ఆపివేసినట్టు ఉత్తమ్ పేర్కొనడం గమనార్హమన్నారు. ఈ వైఫల్యానికి ఎన్‌డిఎస్‌ఎ నిర్లక్ష్య వైఖరి కారణమైతే, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ వైఫల్యానికి బాధ్యత వహించాలన్నారు. 2022 సంవత్సరంలో సంభవించిన వరద గోదావరి చరిత్రలోనే అతి పెద్దదని, మేడిగడ్డ బ్యారేజి వద్ద 28 లక్షల క్యూసెక్కులకు పైబడి వరద ప్రవాహం నమోదైందని, బ్యారేజి కింద సిమెంట్ బ్లాకులు అక్కడక్కడ లేచిపోయినందున చిన్న లీకేజీలు బుంగలుగా మారి రాఫ్ట్ కింద సొరంగం ఏర్పడేందుకు దోహదపడిందని వివరించారు. బ్లాక్ 7లో రాఫ్ట్ కింద ఏర్పడిన ఈ సొరంగం 2023 లో సంబవించిన భారీ వరదల అనంతరం అక్టోబర్ చివరి వారంలో మూడు పిల్లర్ల కుంగుబాటుకు కారణమైందని హరీశ్‌రావు తెలిపారు. ఇది అనుకోకుండా జరిగిన ఒక దురదృష్టకరమైన సంఘటన అని అన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా

వెనుకబడిన జిల్లాలకు నిధులు వచ్చేలా కేంద్రంపైన బిజెపి ఎంపిలు ఒత్తిడి తీసుకురావాలి : వినోద్‌కుమార్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలని, వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయించాలని బిఆర్‌ఎస్ మాజీ ఎంపి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాజీపేట్ రైల్వేకోచ్ ప్యాక్టరీ, బయ్యారం ఉక్కు కార్మాగారం ఏర్పాటు చేయాలని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలన్నారు. కేంద్రం ప్రవేశపెట్టబోతున్న 2023–24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ఐదేళ్ల మోదీ పరిపాలనకు పునాది వేసేదన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలపై గత పదేళ్ల కాలంలో దృష్టి పెట్టడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ సారి టిడిపిపై ఆధారపడి మోదీ, కేంద్ర ప్రభుత్వం నడపాల్సి వస్తున్నందున ఎపిలోని కొస్తా తీరంలో రూ60వేల కోట్ల తో పెట్రో కెమికల్ ప్రాజెక్టుకు క్లియరెన్స్ వచ్చినట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సిఎం చంద్రబాబు కొంత మేరకు నిధుల కేటాయింపులు చేసుకుంటున్నట్లు తెలుస్తోందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న రెండు జాతీయ పార్టీల నుంచి బిజెపి8,కాంగ్రెస్ 8, ఎంఐఎం 1పార్లమెంట్ స్థానాలు గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ఒక రోజు మాత్రమే సమయం ఉన్నదని, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిజెపి ఎంపిలు ఈటల రాజేందర్, డి.కె.అరుణ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హోదా, కాజీపేట్ రైల్వే కోచ్ ప్యాక్టరీ, బయ్యారం ఉక్కు కార్మాగారం, వెనుకబడిన జిల్లాలకు నిధులు తదితర వాటిపైన కేంద్రంపైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# సాహితీ విహారి

# తెలంగాణ సాహితీ అస్తిత్వం దాశరథి



వేల్పుల నారాయణ
9440433475

**జగత్తులో నేడు సగం దగాపడుట మానుకుంది, పేదజనం నేడు మొగం తుడుచుకొని మేలుకుంది, ఇక నిద్దుర రాదు మనకు ఇక చీకటి మాటలనకు..** అంటూ రచయితలకు ఒక సంఘం ఉండాలని, జన ప్రయోజనమే లక్ష్యంగా సాహితీ వ్యాప్తికి అది ఎంతో అవసరమని, ఉద్యమ వ్యాప్తికి సాహిత్యం, సంఘ నిర్మాణం రెండు కళ్ల లాంటివని సంఘటిత నిర్మాణం కోసం కృషి చేసిన దార్శనికుడు దాశరథి. నా తెలంగాణ కోటి రత్నాల వీణ అంటూ తెలంగాణ ప్రాశస్త్యాన్ని చాటిన తెలంగాణ సాహితీ అస్తిత్వం దాశరథి. అభ్యుదయ సాహిత్యోద్యమ దార్శనికతతో ప్రజాచైతన్యం తన సాహితీ అస్త్రంగా, ప్రగతిశీల సమాజం కోసం జరిగే పోరాట కార్యాచరణలో పాలు పంచుకుంటూ ప్రజాపక్షం నిలిచిన గొప్ప కావ్యకర్త, కార్యకర్త, ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య.

తెలంగాణ కోట్లాది గొంతుల పోరాట ధ్వనిని తన కవిత్వ మైక్‌గా మార్చి అగ్ని ధారలుగా కురిపించాడు.అనాదిగా సాగుతుంది అనంత సంగ్రామం , అనాథుడికి ఆగర్భ శ్రీనాథుడికి, అంటూ తెలంగాణ విముక్తి సాయుధపోరాట కార్యాచరణలో పాలుపంచుకున్నాడు. ఒకవైపు సాహితీ సృజన చేస్తూనే కావ్యకర్తగా, మరో వైపు సాహితీ వ్యాప్తి కోసం రచయితల సంఘాల్లో క్రియాశీల కార్యకర్తగా, నాయకుడిగా ద్విముఖ పాత్ర పోషించాడు. రానున్నది ఏది నిజం, అది ఒక్కటే సోషలిజం, కదలండోయ్ అంటూ చాటి చెపుతూనే జనం మనం అంటూ జనంతో మమేకమై తాను ప్రజా ఉద్యమంలో కదిలాడు.

దాశరథి కృష్ణమాచార్య 1925 జులై 22న మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో వెంకటమ్మ, వెంకటాచార్య దంపతులకు జన్మించాడు. ఖమ్మం జిల్లా మధిరలో బాల్యం గడిచింది. దాశరథి 11ఏళ్ల వయసులోనే పద్యాలు రాయడం ప్రారంభించాడు.1940లో ఖమ్మం హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ ఉర్దూలో పాసయ్యారు. భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ప్రైవేట్‌గా పరీక్ష రాసి ఇంటర్మీడియెట్ పాసయ్యాడు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఇంగ్లీషులో బి.ఎ చదివాడు. తెలుగుతో పాటు సంస్కృతం, ఇంగ్లీషు,ఉర్దూ భాషల్లో మంచి ప్రావీణ్యం సాధించాడు.

నిజాం నిరంకుశ పాలనకు, దోపిడి దౌర్జన్యాలకు, అరాచకాలు అకృత్యాలకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి, నియంతృత్వ పాలన నుండి తెలంగాణ విముక్తికోసం సాగుతున్న కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు దాశరథి ఆకర్శితులయ్యారు.1942లో కమ్యూనిస్టు పార్టీ అజ్ఞాత సమావేశాల్లో పాల్గొన్నాడు. దాశరథి 1944లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు దాశరథి సోదరుడు రంగాచార్య ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. ఐతే అంతకు ముందే ఆంధ్ర రాష్ట్రంలో అభ్యుదయ రచయితల సంఘం ఏర్పాటై 1943 ఫిబ్రవరి 12,13,తేదీల్లో ప్రథమ మహా సభ జరింగింది.ఆ సభకు దాశరథి హాజరు కాకపోయినప్పటికీ వట్టికోట ఆళ్వారు స్వామి హాజరయ్యాడు. దాని ప్రభావం తెలంగాణ విముక్తి ఉద్యమంలో పనిచేస్తున్న దాశరథి సోదరులు, సుద్దాల హనుమంతు లాంటి కవులు రచయితలపై పడింది. తెలంగాణ ప్రాంతంలో కూడా అభ్యుదయ రచయితల సంఘం ఏర్పాటుకు ప్రయత్నాలు నడిచినా నిత్య నిర్బంధాల వల్ల అవి సఫలం కాలేదు. సంఘంగా ఏర్పడక పోయినా వారు ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం భావజాలంతో మమేకమై కొనసాగారు. ఈ నేపథ్యం లోనే తరతరాల బూజు నిజాం రాజు, అంటూ దాశరథి సాహిత్య అగ్ని ధారలు కురిపించాడు. రుద్రవీణ మీటాడు. నా తెలంగాణ కోటి రత్నాల వీణ అని, నేను తెలంగాణ బానిస సంకెళ్లు తెంపడానికి వెళుతున్నాను. నా వెంట రండి అంటూ తన నిబద్ధతను ప్ర కటిస్తూ ముందుకు సాగాడు. రైతుదే తెలంగాణము రైతుదే. ముసలి నక్కకు రాచరికంబు దక్కునే అని నిజాం పీడనపై గర్జించాడు. దగాకోరు బటాచోరు రజాకారు పోషకుడవు, దిగిపొమ్మని జగత్తంత నగారాలు కొడుతున్నది, దిగిపోవోయ్, తెగిపోవోయ్ అంటూ సాహితీ బాణాలనెక్కుపెట్టాడు. అందువల్ల నే నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కవిత్వం రాస్తున్నాడని, వ్యతిరేక ఆందోళనల్లో పాల్గొంటున్నాడని,1947లో దాశరథిని నిజాం ప్రభుత్వం అరెస్టు చేసి వరంగల్ జైలులో పెట్టింది. ఆ తర్వాత 1948 లో నిజామాబాద్ జైలుకు తరలించింది. మొక్కవోని ధైర్యంతో రేపటి విముక్తి తెలంగాణాను స్వప్నిస్తూ మొత్తం 16నెలల పాటు కఠిన కారాగార శిక్ష అనుభవించాడు. ఆయనతోపాటు నిజామాబాద్ జైలులో వట్టికోట ఆళ్వారు స్వామి కూడా ఉన్నాడు. అప్పటి కే ఆయన తెలంగాణ సాయుధపోరాట ఉద్యమకారుడు, ప్రముఖ అభ్యుదయ రచయిత. నిప్పుకు గాలి తోడైనట్లు దాశరథి వట్టికోట ఆళ్వారు స్వామి సహచర్యంలో జైలులోనే నిజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమ స్ఫూర్తి కవిత్వం కైగట్టాడు. ఆళ్వారు స్వామి దాశరథి పద్యాలను కంఠస్థం చేస్తూ పళ్ళు తోముకోవడానికిచ్చే బొగ్గుతో జైలు గోడల మీద ఆ పద్యాలు రాసి దెబ్బలు తిన్నాడు.అప్పుడే ఆయనతో దాశరథికి గాఢమైన మైత్రితో పాటు సాహితీ అనుబంధం పెనవేసుకుంది.అందువల్లనే తర్వాత కాలంలో దాశరథి తన అగ్ని ధార కవితా సంపుటిని ఆళ్వారు స్వామికి అంకితమిచ్చాడు.



నేడు దాశరథి జయంతి

### తెలంగాణ రచయితల సంఘంలో

తెలంగాణ సాయుధ పోరాటం వల్ల నైజాం ప్రభువు నిర్వీర్యుడైన నేపథ్యంలో 1948లో భారత ప్రభు త్వం హైదరాబాద్ సంస్థానంపై పోలీసు చర్య జరిపింది. నిజాం లొంగిపోవడంతో తెలంగాణ సంస్థా నం భారత యూనియన్‌లో విలీనం ఐపోయింది. అప్పటికింకా తెలంగాణాలో అభ్యుదయ రచయితల సంఘం సంస్థాగత కార్యకలాపాలు మొదలు కాలే దు. ఆ నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంలో యువకవుల్లో సాహిత్యాభిరుచిని పెంపొందించే ఉద్దేశంతో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించారు. దాశరథి, సి.నారాయణ రెడ్డి, వట్టికోట ఆళ్వారు స్వామి, భోగినారాయణ మూర్తి, పల్లా దుర్గయ్య, కాళోజి నారాయణ రావు మొదలైన కవులు,రచయితలు తెలంగాణ రచయితల సంఘం స్థాపనలో ము ఖ్యపాత్ర వహించారు. ఈ సంఘానికి దాశరథి అధ్యక్షుడుగా, సి.నారాయణ రెడ్డి కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సంఘం మొదటి మహాసభ 1953లో పతాపగిర్జీ కోఠీ, హైదరాబాద్‌లో జరిపారు. ఈమహాసభల్లో శ్రీశ్రీ, ఆరుద్ర తదితర అభ్యుదయ కవు లు పాల్గొన్నారు.1955లో హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో రెండవ మహా సభలు జరిగాయి. నాయకత్వ బాధ్యతల్లో దాశరథి ఈ సంఘాన్ని కొంత కాలం నడిపించాడు. సాహితీ కార్యక్రమాల ను నిర్వహించాడు. 1956 నవంబరు 1వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణ రచయితల సంఘాన్ని ఆంధ్ర ప్రదేశ్ రచయితల సంఘంగా మార్చినప్పటికి కారణాలేమైనప్పటికి తర్వాత దాని కార్యక్రమాలు ఆగిపోయి సంఘం కనుమరుగయి పోయింది. మరోవంక ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘంలో కూడా వివిధ కారణాలవల్ల స్థబ్ధత ఏర్పడి 1955 నుండి 1973 వరకు సంఘ కార్యక్రమాలు ఆగిపోయాయి. ఐనా అభ్యుదయ సాహితీ సృజన మాత్రం ఆగిపోలేదు.

### అభ్యుదయ రచయితల సంఘంలో :

1973లో అరసం పునరుద్ధరణ తర్వాత ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘంగా ఏర్పడింది. సంఘ కార్యక్రమాలను, నిర్మాణాన్ని ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలతో పాటు తెలంగాణ ప్రాంతంలో కూడా విస్తరించారు. మొదటినుండి అభ్యుదయ రచయితల సంఘంతో మమేకమవుతున్న దాశరథి సోదరులు ఆ తర్వాత ఆ సంఘంలో క్రియాశీలంగా పాల్గొన్నారు.1976లో ఫిబ్రవరి 15,16 తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన అభ్యుదయ రచయితల సంఘం ఏడవ మహాసభలను దాశరథి ప్రారంభించి ప్రసంగించారు. మహాసభల్లో రచయితలు ప్రగతిశీల దృక్పథంతో బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, శాంతి సామరస్యం, స్వేచ్ఛా, ప్రజాస్వామ్య విలువల కోసం సాహితీ సృజన చేయాలని దిశానిర్దేశం చేశారు. ఆ సభల్లోనే దాశరథి కృష్ణమాచార్య అరసం రాష్ట్ర అధ్యక్షవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. దాశరథి రంగాచార్య రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఇద్దరు సంఘంలో చురుకుగా పాల్గొన్నారు. ఆతర్వాత దాశరథి 1977 ఆగస్టు 15 ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా నియమించబడి 1983 వరకు పనిచేశారు. ఆస్థాన కవిగా నియమించబడడం వల్ల దాశరథి ప్రత్యక్షంగా అరసం బాధ్యతలకు, కార్యకలాపాలకు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఐనా అరసం భావజాలంతో, సాహితీ కార్యక్రమాలతో మమేకమౌతూ అభ్యుదయ సాహిత్య వ్యాప్తికి ఎంతగానో కృషి చేశారు. 5 నవంబర్ 1987న చనిపోయే వరకు ఆయన, నా గమ్యం ప్రపంచ శాంతి, నా ధ్యేయం ప్రజాస్వామ్య సామ్యవాదం, జనం మనం మనం జనం, జనంలేక మనం లేము అంటూ చాటిచెపుతూ.. ఆశావాదంతో నాదారి నేను పయనిస్తాను అని సగర్వంగా ప్రకటించుకొని ఆ దారినే నడిచిన దార్శనికుడు గొప్ప ప్రజాకవి దాశరథి. తెలంగాణ సాహిత్య అస్తిత్వ ఐకాన్ దాశరథి.

## ఈ వారం కవితలు

### దాశరథి

నీ కలంతో అగ్ని ధార వలె
అక్షరాలను ధారవోసి
రుద్రవీణతో స్వరాలను సృష్టించి
మహేంద్రోదయంతో ఉషోదయాన్ని
నీ ఆలోచన లోచనలతో
అమృతాభిషేకం చేసినవ్

కారు చీకట్లతో కమ్ముకున్న
తెలంగాణ ప్రజలను
తిమిరంతో సమరం చేయించినవ్
పునర్నవంతో పునర్నిర్మాణం చేసిన
మహాకవి దాశరథి

స్రవంతి మహిపాల్,
9492305647

### 'అగ్ని ధార'కు అక్షర నివాళి

వీరుడు దాశరథికి విప్లవ దండాలు
అమరుడు దాశరథి కి అక్షర దండాలు
తెలంగాణ విముక్తే ధ్యేయంగా పోరినాడు
కలాన్ని ఖడ్గంగా ఝులిపించి తీరినాడు

నిజామోని పాలనపై నిప్పులు కురిపించినాడు
విప్లవాగ్ని రగిలించి వీరుడిగా నిల్చిన్నాడు
రాజీలేని పోరులోన పోరు తిలకమైనాడు
ధన్యజీవి దాశరథి కృష్ణమాచార్యులు

నా తెలంగాణ కోటి రత్నాల 'వీణ'నని
పెన్ను కు పదునెట్టి పాటలెన్నో రాసి
తెలంగాణ జన గుండెల్ని రగిలించి
మొండితనంతో నాడు ముందుండి నడిచాడు

పోరు గడ్డ చిరునామా తెలంగాణ అగ్ని ధార
ధ్వజమెత్తిన ప్రజా గొంతు కవి
సింహం దాశరథి

ఆస్థాన కవిగానూ అలరించే భువిలో నా..
తెలుగు భాష నలుదిక్కులా వెలిగించినా
కాగడా

జైల్లో పెట్టినా జంక నట్టి జగ మొండి..
బొగ్గును కలముగ మార్చి నిగ్గదీసిన దిగ్గజం
జైలు గోడల పై నైజామును నినదించిన
కరమై
పల్లె పల్లె జనంలోన చైతన్యం నింపి నాడు

సాహితీ సేద్యానికి నిలువెత్తు సంతకమై
తెలుగు జాతి హృదయాల్లో గీతమై సాగినాడు
'కళాప్రపూర్ణ' రుద్రవీణ' మహాకవి దాశరథి
జగమెరిగిన దాశరథి కి అక్షర నివాళి
అర్పిద్దాం

గడ్డమీది చంద్రమోహన్ గౌడ్
9866510399.

### 'గురు'కులం

ప్రపంచ పథ నిర్దేషకులు
చీకటిని చిదిమే మనో దీపాలు
మేధో వికాస వితరణశీలురు
బాల్య కౌమార యవ్వనాల..
మనో శుద్ధి ప్రబోధకులు !

దేశ భవితకే మార్గదర్శకులు
వెలుగులు నింపే జ్ఞానజ్యోతులు
సమ సమాజ హితవరులు
నాలెడ్జ్ సొసైటీ సృష్టి కర్తలు
మనో ధైర్యాన్ని నూరిపోసే వైద్యులు !

విలువలకు పట్టం కట్టే యోగులు
జ్ఞాన చైతన్యమే లక్ష్యమైనోళ్లు
కదిలే విజ్ఞాన నిఘంటువులు
కదిలించగల జ్ఞానశక్తి సంపన్నులు
నర సమాజ సలాం స్వీకర్తలు !

అక్షరాన్ని నమ్మిన కలం యోధులు
మమతల్ని బోధించే ఆచార్యులు
సర్వోన్నత వ్యక్తిత్వ ఉపదేశకులు
నిస్వార్థ అధ్యాపక వర్గీయులు
గుణ సంపన్న 'గురు'కులాలు !

మధుపాళీ 9949700037

### ప్రభాత సూర్యుళ్ళు

ఏ అర్థంకాని తికమకలో
ఒక సాలెగూడులో చిక్కినట్టు
రేపటి భవిష్యత్తు విద్యార్థి
తను కాని తనని తయారుచేసే
కల్లోల పోటీ ప్రపంచం నడిబొడ్డుపై
ఎటూ కాకుండా బిత్తర చూపులతో...
ఎంపిసి బైపిసి ఐఐటి నీట్ లంటూ
అవే నీ జీవితమంటూ
వెంపర్లాడే తల్లిదండ్రుల కోరికల,
చుట్టాలు పక్కాల పోకడల తాళ్ళతో లాగబడి
ఆసక్తి అనాసక్తులు ఖాతరు చేయక
నచ్చినా నచ్చకపోయినా అదే బావిలో
రెక్కలు కట్టేసి మూతి కుట్టేసి
కుప్పలు కుప్పలుగా విసిరేయబడ్డ

నా లేలేత ప్రభాతమా నా అమాయక కిర
ణమా ఆ ద్వారంలోకి నువ్వు తోసేయబడి
లోలోపలి నీ నరకయాతన ప్రపంచాన్ని
అడిగేది ఎవరు బిడ్డా... ఎవరు తల్లీ..!!
ఈ తప్పుడు అనుకరణల సుడులు
నీ గాయపడ్డ మెదడునైనా చూసి మారింటే
బావుణ్ణు అసలే దేశానికి కావల్సింది
ప్రశ్నించే యువత మార్పు తెచ్చే గొంతుక
వెలుగునిచ్చే జ్ఞాన ప్రమిద
మరి ఏ చీకట్లకి ప్రస్థానం..!?
పది పాసవ్వంగానే పిల్లల జీవితాలను
ఏ భవిష్యత్తు సంపాదనపైనో బంధించే
ఓ నా తల్లిదండ్రులారా...
ఆ సూర్యుళ్ళను ఈ బారికేడ్లలోంచి వదలండి
ప్లీజ్..!!!

రఘు వగు

# 'నీలం రంగు ఎరుపు'ను చదువుదాం

మనువాద ఫాసిస్ట్ పాలనలోఒక వైపు మతోన్మాద విద్వేషాలే పరమావధిగా, మరోవైపు దేశభక్తి నామ స్మరణలో దేశమే అంగడి సరుకై ఆగమవుతున్న ఈ వేళ'నీలం రంగు ఎరుపు పుస్తకాన్ని మనమంతా ఒక తాత్విక నేపథ్యంలో విశ్లేషించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.నేను కమ్యూనిస్టును, నేను అంబేద్కరిస్టును, నేను వామపక్షవాదిని, నేను ప్రజాస్వామికవాదిని, నేను అభ్యుదయవాదిని, నేను స్త్రీవాదిని, నేను బహుజనవాదిని అనుకునే వాళ్లంతా చదువాల్సిన ఒక మంచి పుస్తకం 'నీలం రంగు ఎరుపు' ఈ పుస్తక రచయిత జి.రాములు, ముందుమాట రాసింది సీనియర్ జర్నలిస్ట్ కొండూరు వీరయ్య, పరిచయ వాక్యాలు రాసింది ప్రొఫెసర్ కంచ ఐలయ్య షఫర్డ్ సందేశాలు రాసింది సీతారాం, బొజ్జ భిక్షమయ్య. ఈ పుస్తకం 162పేజీలతో ముప్పై వ్యాసాల సంకలనంగా రూపుదిద్దుకుంది. ఏవ్యాసానికి ఆ వ్యాసమే ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. నీలం రంగు ఎట్లా ఎరుపైతదో భౌతికవాద దృక్పథంతో వివరించింది ఈ పుస్తకం. పుస్తకానికిపెట్టిన పేరు అర్థవంతంగా ఉంది. ఎరుపు అంటే ప్రపంచ కార్మిక శ్రామిక విముక్తి ఆశాజ్యోతి, కార్ల్‌మార్క్స్ అని, మార్క్సిజం అని అర్థం. నీలం అంటే భారత దేశంలో కుల అంతరాలు లేని సమాజం కోసం, కష్ట జీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన త్యాగ జీవి, మహనీయుడు అంబేద్కర్ అని, అంబేద్కరిజం అర్థం. ఈ ఇద్దరి దార్శనికుల దృక్పథాలు మానవ విమోచననే కలిగి ఉన్నాయి. వర్గ పోరాటమంటే' ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ సైద్ధాంతిక రంగాలలో పోరాటమని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయలేనివారు కమ్యూనిస్టు కాలేదని నిష్కర్షగా రచయిత చెప్పారు. అంతేకాదు కులవ్యవస్థకు, వివాహ వ్యవస్థకు ఉన్న అంతర సంబందాన్ని చర్చించారు. అనేక మంది మేధావుల అభిప్రాయంతో ఏకీభవిస్తూ కులవ్యవస్థను బలహీనపర్చకుండా ఈ దేశంలో విప్లవాలు విజయవంతం కావని వ్యక్తం చేశారు. అనే వ్యాసంలో ప్రపంచంలో ఎక్కడ కనపడనట్టి వ్యవస్థ భారత దేశంలోనే ఉంది.ప్రపంచంలో జా తులున్నాయి మతాలున్నాయి ఆర్థిక తారతమ్యాలను బట్టి వర్గాలున్నాయి. జాతి కంటే, మతం కంటే, వర్గం కంటే కులం సంకుచితమైంది, హీనమైంది అనే విషయాన్ని రచయితస్పష్టపరిచారు. కార్ల్‌మార్క్స్ భారత దేశం గు రించి లోతుల్లోకి వెళ్లి 1859లో 'అర్థశాస్త్రంపై విమర్శ' అనే వ్యాసంలో శ్రమ విభజనే కులాలను సృష్టించిందన్నాడు. ఉత్ప త్తి సాధనాలన్నీ అగ్రవర్ణాలకిచ్చి, భౌతిక శ్రమనుశూద్రులకు అప్పజెప్పిందంటారు అంబేద్కర్. వర్ణ వ్యవస్థే కుల వ్యవస్థగా రూపుదిద్దుకుంది. ఆధిపత్య వర్గాలు ప్రజల ను తమ ఆధీనంలో ఉంచుకునేటట్లు కులవ్యవస్థ దోహదపడిందన్నారు. కులవ్యవస్థ శ్రమ విభజనే కాదు శ్రామికుల విభజన అని అంటాడు అంబేద్కర్. అగ్రకుల సంపన్నులంతా వరప్రసాదులని, శూద్రులంతా శాపగ్రస్తులనే భా వనలోకి ప్రజలు నెట్టివేయబడ్డారు. ఈ భావనను పటిష్టం చేయడంలో మను ధర్మ శాస్త్రం, కౌటిల్యుని అర్థశాస్త్రం, భగవద్గీత కీలక పాత్ర వహించింది. అనే వ్యాసంలో రాజ్యాంగంపై దాడి ఎందుకు జరుగుతున్న దో రచయిత స్పష్టం చేశారు. రాజ్యాంగం అంటే ప్రజలు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో పాలకులు పాలనను ఏవిధంగా నిర్వహించాలో నిర్దేశించేదే రా జ్యాంగం. భారత సమాజం స్థూలంగా మూడు రాజ్యాంగాలను చవి చూసింది. మొదటిది బ్రిటిష్ పాలన స్థిరపడకముందున్న మనువాద రాజ్యాంగం. రెండోది బ్రిటిష్ పాలనలో వచ్చిన రాజ్యాంగం. మూడోది ప్రస్తుతం అమలులో ఉన్న భారత రాజ్యాంగం. బ్రిటిష్ వారి 1773 రెగ్యులేటింగ్ చట్టం మనువాద రాజ్యాంగాన్నివ్యతిరేకిస్తూ 1813లో శూద్రులకు కూడా చదివే హక్కును కల్పించింది. ఈ హక్కు లేకుంటే 1891లో దళితకు టుంబంలో జన్మించిన అంబేద్కర్ చదివేవాడు కాదు. 1795లో శూద్రులకు ఆస్తి హక్కు ను కల్పించింది. బాల్య వివాహాల పద్ధతిని, సతీసహగమనాన్ని ఇండో బ్రిటిష్ రాజ్యాంగం నిషేదించింది.బాల్య వివాహాల పద్ధతికి, సతీసహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన రాజారామ్మోహన్ రాయి, కందుకూరు వీరేశ లింగం గురుజాడ అ ప్పారావు లాంటి వాల్లు ఎంతో మంది ఇలాంటి దు రాచారాలను వ్యతిరేకించారు. మనువాదులు వీళ్ళను బ్రిటీష్ తొత్తులని ముద్ర వేశారు. భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 చట్టం ముందు అందరు సమానమేనని, ఆర్టికల్ 17 అంటరానితనం నేరమని, ఆర్టికల్ 19 భావ ప్రకటన స్వేచ్ఛను,ఆర్టికల్ 39 జాతి సంపద కొందరివద్దనే పోగు పడద్దని కూడా అంది. భారత రాజ్యాంగం మనువాద రాజ్యాంగం కంటే ఎన్నోరెట్లు మెరుగైంది.అయితే భారతరాజ్యాంగం ప్రజాస్వామ్య, మతాతీత, సామ్యవాద లక్ష్యాలను ప్రకటించింది. ఫాసిస్ట్ మనువాదులకు ఈ లక్ష్యా లు సహించడం లేదు. అందుకే రాజ్యాంగం పై దాడిజరుగుతుందనిరచయిత వివరించారు. అనే వ్యాసంలోఆధిపత్యాన్ని వ్యతిరేకించేవారంతా అభ్యుదయవాదులేనని అంటాడు రచయిత.రాజకీయ ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని విధించింది. అయితే ప్రజాతంత్ర శక్తులన్నీ ఐక్యంగా పోరాడి రాజకీయ ఎమర్జెన్సీని ఓడించాయి. ఎమర్జెన్సీ కంటే మనువాద బ్రాహ్మణీయ సంస్కృతి కాషాయ సంస్కృతి ఎన్నోరెట్లు ప్రమాదకరమైంది. కాషాయ సంస్కృతి ప్రజాస్వామ్యా న్ని నమ్మదు. శాస్త్రీయతను ఒప్పోకోదు. ఉన్న చట్టాలను గౌరవించదు. తాము ఎవరిపై దాడి చేసినా సమర్థనీయమే అంటుంది. ఏమి తినాలో, ఏమి చదువద్దో, ఏమి చర్చించాలో, ఎవరిని మొక్కలో వారే నిర్ధారిస్తారు. ఎవరైనా ప్రశ్నిస్తే వాళ్ళు దేశ ద్రోహులు జాతి వ్యతిరేకులు అని ముద్రిస్తారు. ఈ సాంస్కృతిక నియంతృత్వాన్ని వ్యతిరేకించడానికి అభ్యుదయవాదులంతా తక్షణం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని రచయిత స్పష్టం చేసాడు.



### ఇప్పుడు కావాల్సింది లాల్ నీల్ ఐక్యత

అసమానతలకై జరిగే పోరు, కులనిర్మూలనకై జరిగే పోరు సామాజిక ఉద్యమానికిరెండుకాళ్ళవంటివి.అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్, కమ్యూనిస్టులఅంబేద్కరిస్టుల ఐక్యతను గట్టిగా సమర్ధించాడు. లాల్ నీల్ జెండాలు ఐక్యతతో ముందుకెళ్ళాలనే నినాదం దేశ ప్రజల ముందుంచారు. అంబేద్కరిస్టుల, కమ్యూనిస్టుల లక్ష్యాల్లో పెద్దగా తేడా ఏమిలేదు. అంబెద్కర్ భూములను, సహజ వనరులను, పరిశ్రమలను, బ్యాంకులను జాతీయం చేయాలన్నారు. మార్క్స్ కూడా అదే కోరుకున్నాడు కదా! ఆచరణ, ఎత్తుగడలో కొద్దిపాటి తేడాను మాత్రమే చూడాలి. అంబేద్కరిస్టులు, కమ్యూనిస్టులు సహజ మిత్రులే. వారిద్దరిమధ్య ఉన్నది మిత్ర వైరుధ్యమే కానీ శత్రు వైరుధ్యం కాదు. అందుకే ఇప్పుడుకావాల్సింది లాల్ నీల్ ఐక్యత అంటూ రచయిత స్పష్టం చేశారు. అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని, 85 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ, బీసీలు, మైనార్టీలకు రాజ్యాధికారం ఉండాలనే సామాజిక న్యాయాన్ని సాధించడమే లక్ష్యముగాపెట్టుకున్న కాన్షీరాం ఉదయం దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చాలా నిజాయితీగామార్క్సిజాన్ని అధ్యయనం చేయలేదని చెప్పాడు. కాన్షీరాం మార్క్సిజాన్ని అధ్యయనం చేసి ఉంటే బహుజన శక్తులకు, వామపక్ష శక్తులకు మధ్య ఐక్యతకు ఎంతో దోహదపడి ఉండేదని రచయిత అన్నారు. లాల్ నీల్ ఐక్యత ఒక ఎజెండాగా నాడు కమ్యూనిస్ట్ పార్టీ తీసుకుంటే ఈ దేశంలో విప్లవం విజయవంతమై ఉండేది. సకల రంగాలు ప్రభుత్వ రంగంలోనే ఉండేవి. చైనాను దాటి పోయే వాళ్ళం. ప్రపంచానికే ఆదర్శంగా ఉండే వాళ్ళం. మిత్రుల మధ్య విభేదాలు వెతికేవాడు విజయ తీరాలను అసలు తాకలేడు. మిత్రుల మధ్య సామీప్యాలు వెతికేవాడు ఎంతటి సామ్రాజ్యాలైనా గెలుస్తాడు అని అంటాడు రచయిత. రచయిత నీలం అసలు రంగు ఎరుపేనని తేటతెల్లం చేశారు.

డా. మార్క శంకర్ నారాయణ

# కవిత్వంపై నిలువెత్తు సంతకం చేసి సెలవంటూ వెళ్ళిపోయిన అడిగోపుల

ఈ 'నిలువెత్తు సంతకం' కవితా సంపుటి అడిగోపుల వారి చివరి కవితా సంపుటి. ఆయన కవిత్వాన్ని మెచ్చి అనేక పురస్కారాలు, బిరుదులు, సన్మానాలు ఆయనను వెదుక్కుంటూ వచ్చి వరించాయి. ఆయన రచించిన కవితలు అవధులు లేని ఆలోచనాశక్తితో, బలమైన భావవ్యక్తీకరణతో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించి, తనదైన మార్గంలో వాటికి పరిష్కార మార్గాలను ప్రతిపాదిస్తూ గత నాలుగైదు దశాబ్దాలుగా కవిత్వ రంగంలో నిలిచిన చిక్కనైన చక్కని కవి. అపూర్వమైన భావ చిత్రాలతో, సర్వాంగీకార ప్రతీకాత్మికలతో పరుచుకుని, ప్రతి కవితలోను సరళసుందరం, అర్థవంతం, సమాజస్థాపన, పేదరికం నిర్మూలన, అంటరాని వ్యధ మొదలైనవి ప్రస్తావిస్తూ కవిత్వంలో తనదైన నిలువెత్తు సంతకానికి ప్రతీక అడిగోపుల కవి. ఆధునిక కవితా రంగం నేడు మూడుపువ్వులు ఆరుకాయలై వర్థిల్లుతున్నది. కవుల సం ఖ్య అపారంగా పెరిగింది. కవుల, రచయితల జ నాభా లెక్కలు తేల్చడానికి వేరే ప్రత్యేకమైన ఎన్యూమరేటర్లను నియమించాలనే అభిప్రాయమేర్పడింది. ఈ పెంపుదలకు కారణం అక్షరాస్యత విరివిగా విస్తరించి, పాఠక సహస్రాల సంఖ్య కూడా ప్రవర్ధిల్లింది. అయితే అందరు కవులు ప్రతిభావంతంగా తమ ఆలోచనలు అక్షరబద్ధం చేయగలుగుతున్నారా అంటే కొంత ఆలోచించాల్సి ఉంది. ఇలాంటి కాలంలో సైతం గత నాలుగైదు దశాబ్ధాలుగా అభివ్య క్తి రీతిలోను, శిల్పవిధానాదులలోను వినూత్న పోకడలతో, ఆత్మాశ్రయతకీ, వస్త్వాశ్రయతకీ నడుమనున్న తెరను పూర్తిగా తొలిగించి, సామాజిక 'స్థితి 'గురించే కాక, 'గతి' గురించి సైతం పూచీపడిన కవిత్వ సిద్ధాంత పరమైన భావజాలాన్ని మననం చేసుకుంటూ, నిత్యం విషాదమయ సంఘటనలకు, సమస్యలకు పురాపరిష్కారాలను అన్వేషిస్తూ సాగుతున్న కవిత్వ జయభేరిని మ్రోగిస్తూ, రేపటి వర్తమానానికై అదృశ్య కుడ్యాలను ఛిద్రం చేస్తూ, సంకెళ్ళు తెగిన చప్పుళ్ళను వినిపిస్తూ అశ్రువీధిలో అగ్నిగానం చేస్తూ, నిర్నిద్రగానం వినిపిస్తూ వైవిద్య భరితమైన కవిత్వంపై నిలువెత్తు సంతకాన్ని పెడుతున్న అడిగోపుల వెంకటరత్నం కృషి శ్లాఘనీయం. నిలువెత్తు సంతకం కవితా సంపుటిలోని కొన్ని కవితలను స్థాలీపులాక న్యాయం గా పరిశీలిద్దాం. 'పదచిత్రాలు' పేరుతోనున్న ఆ రంభ కవితలో అనేక పదచిత్రాలను మనపై విసురుతాడు కవి. 'నడిరాత్రి ఒంటరి రోడ్డుకు/ తోడు గా నడుస్తున్నాను/ పువ్వును మోయలేని రెమ్మ కు/ కొమ్మ ఆసరా ఇచ్చింది/ కొమ్మను కన్నందుకు/ చెట్టు గర్వంగా ఊగుతోంది' అంటూ ఒక్కసారి పాఠకుణ్ణి ఊహాతీతమైన ప్రకతిలోకి పంపిం చి, తల్లీ బిడ్డల అనుబంధాన్ని గుర్తుచేస్తూ, కవిత లో రాబోయే పంక్తులకు నేపథ్యం వినిపించినట్లైం ది. డా.ఎన్.గోపీ అన్నట్టు ఈ వాక్యాలపై పెద్ద వ్యా సమే రాసెయ్యొచ్చు. ''ఏడాదికొకసారైనా వచ్చిపో/ సంవత్సరాల తరబడి/ మావృద్ధాప్యం గుర్తు కు రావడంలేదు/ బిడ్డను సాగనంపుతూ కన్నపేగు అభ్యర్థన!'' అంటూ ఒక విచిత్ర అనుభూతిలోకి నెడతాడు కవి.




ఇక ఈ కవితా సంపుటి శీర్షిక ''నిలువెత్తు సంతకం''తో ఉన్న కవితను చూద్దాం. ఈ కవితలో కవిగా తాను చేయదల్చుకున్నది, తన అనుభవాలను వివరిస్తాడు. సమకాలీన స మాజాన్ని పట్టి పీడిస్తున్న సకల అరిష్టాలకు కుపితుడైన కవి ఆక్రోశిస్తున్నాడు. ప్రపంచ మానవుడికి ఆవాహన పలుకుతాడు. తన కవితా భావానాభివ్యక్తిని పదచిత్ర సమాహారంతో సమాయత్తమొనరిస్తున్నాడు కవి.''అప్పుడు నాది/ మొలకెత్తిన రెండాకుల శైశవం/ చూపు రూపాన్ని పసిగట్ట దు/అచ్చులు దాటి పలుకు/ హల్లులు చేరలేదు!'' అంటాడు. కవి మొదట్లో ఉండే స్థితిని అప్పుడే పల్లవించిన మొక్కతో పోల్చి ఇంకా పరిపక్వత రాలేదని చెబుతున్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఉన్న కవితలన్నింటినీ విశ్లేషించి వివరించి తీరవలసిన దే! సామాజిక జీవితానికెంత బద్ధులమైనా కవులు ప్రాథమికంగా వ్యక్తులు. సాహిత్య లోకంలో ఒక క వి విశిష్టత వింగడించి ప్రతిష్టించాలంటే స్థూల పరిచయంతో సాగే సమీక్ష సరిపోదు. ఒక కవి కవి త్వం సహృదయంతో పరామర్శిస్తున్న తన హదయానికి ఎలాంటి భావనా తేజస్సు ప్రసరించిందో అవగతం చేసుకోవాలి.ఇతరేతర సాహితీ ప్రక్రియ లు ఎన్ని పెరిగినా కవిత్వావసరాన్ని కవిత్వం తప్ప వేరొక ప్రక్రియ తీర్చలేదు. కవిత్వమే పాఠకుని అంతర్ముఖీనునిగా మార్చగలుగుతుంది. అమేయ పాదార్థికతను అత్యల్ప వాక్య సందోహం ద్వారా ఆయత్త పరచగలుగుతుందన్న గొప్ప స్పృహ కలిగిన కవి అడిగోపుల అని భావిస్తూ ముగిస్తున్నాను.

డా. టేకుమళ్ళ వెంకటప్పయ్య
(9490400858)

# కుళ్ళిన సమాజం కళ్ళు తెరిపించిన కవితా వ్యవసాయి గుర్రం జాషువా



నేడు వర్ధంతి

కుళ్ళిన సమాజం కళ్ళు తెరిపించి కవితా వ్యవసాయం చేయడానికి నడుంబిగించిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా. కులమతాలు గీసుకొన్న పంజరాల మధ్య గిడసబారిన మనుషుల్లో మానవత్వం తట్టి లేపడానికి కవితా శంఖం పూరించిన జాషువా 1895 సెప్టెంబర్ 28 తేదిన గుంటూరు జిల్లాలోని వినుకొండ సమీపంలోని చాట్రగడ్డపాడులో వీరయ్య లింగమాంబ దంపతులకు జన్మించారు. కులం కారణంగా అనేక అవమానాలను ఎదుర్కొంటూనే విద్యాభ్యాసం కొనసాగించాడు. చిన్న తనం నుండే చిత్రలేఖనం పాటలు పాడటం లాంటి సృజనాత్మక అంశాల్లో ప్రావిణ్య త పొందాడు. విద్యాభ్యాసం పూర్తిచేసుకొని, జీవిక కోసం కొంత కాలం గుంటూరు ఉన్నత పాఠశాలలో తెలుగుపండితునిగా పనిచేశాడు. వినుకొండ అవధాని సభలో పద్యాలను చదివి పండితుల ప్రశంసలు పొందాడు .అంతలోనే 'ఈ నిమ్నజుండు సభలోని కెట్టుజొరబడె' అంటూ అతని కులాన్ని తెలుసుకుని అవమానించడం జాషువా హృదయాన్ని గాయపరిచింది. మనిషి తనాన్ని మంటగలుపుతున్న కులవ్యవస్థలోని కుళ్ళును కడగటానికి తన కలాన్ని ఎక్కు పెట్టాడు. గవ్వకు సాటి రాని పలు గాకుల మూకలసూయ చేత, నన్నెవిధి ధూరినన్ ....రవ్వలు రాల్చెదన్ అంటూ మొదలుపెట్టిన జాషువా రచనా ప్రస్థానంలో ఎన్నో అద్భుతమైన కావ్యాలు ఆవిష్కరించ బడ్డాయి. దళిత కులంలో పుట్టిన కారణంగా ఎదుర్కొంటున్న అవమానాలను అరుంధతి సుతుడు గబ్బిలానికి నివేదించి కాశీ విశ్వనాథునికి సందేశాన్ని మోసుకెళ్ళుమని వేడుకున్న తీరును జాషువా 'గబ్బిలం' కావ్యంలో అద్భుతంగా వర్ణించారు. గబ్బిలంలోని పద్యాలు తెలుగు పాఠక లోకాన్ని ఆలోచింపజేశాయి. జాషువా1971 జూలై 24వ తేదిన కన్నుమూశారు. ఆయనకు నివాళిగా కుల, మతాలకతీతంగా మనుషులంతా కలిసి బతికే మానవీయ సమాజం కోసం మనమంతా కంకణబద్ధులమై ముందుకు నడుద్దాం.

గన్ రెడ్డి ఆదిరెడ్డి, 9494789731

# లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపక్షానికి ఇవ్వాల్సిందే

### అఖిలపక్ష భేటీలో కాంగ్రెస్ డిమాండ్

### బీహార్, ఆంధ్రప్రదేశ్, ఒడిశాకు ప్రత్యేక హోదా ఇవ్వాలని పట్టుబట్టిన జెడియు, వైసిపి,బిజెడి ఎంపిలు



**న్యూఢిల్లీ :** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి (సోమవారం) ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 12వ తేదీ వరకు కొనసాగినున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదివారం అఖిలపక్ష భేటీ నిర్వహించింది. సమావేశంలో లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపక్షాలకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. అదే విధంగా ప్రతిష్టాత్మక నీట్ సహా పలు పరీక్షా పేపర్ల లీకేజీల అంశం ఉభయసభల్లో చర్చ జరపాలని డిమాండ్ చేసింది. ఉభయసభలు సజావుగా సాగేందుకు ప్రతీ పార్టీ సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజిజు కోరగా అందుకు స్పందించిన కాంగ్రెస నేత గౌరవ్ గొగోయ్..పార్లమెంట్‌లో పలు సమస్యలు లేవనెత్తేందుకు ప్రతిపక్షాలకు అవకాశమివ్వాలని విజ్ఞప్తి చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి.రక్షణ శాఖ మంత్రి, లోక్‌సభలో బిజెపి ఉపనేత రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన పార్లమెంటు అనెక్స్ భవనంలో ఈ భేటీ జరిగింది. 44 పార్టీలకు చెందిన 55 మంది నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బిజెపి తరఫున ఆ పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా, కాంగ్రెస్ నేతలు గౌరవ్ గొగొయ్, జైరాం రమేశ్, కె.సురేశ్, ఎంఐఎంకు చెందిన అసదుద్దీన్ ఓవైసి, ఆర్‌జెడి ఎంపి అభయ్ కుశ్వా, జెడియు నాయకుడు సంజయ్ ఝా, ఆప్ ఎంపి సంజయ్‌సింగ్, ఎస్‌పి నాయకుడు రాంగోపాల్ యాదవ్, ఎల్‌జెపికి చెందిన చిరాగ్ పాసవాన్, ఎన్‌సిపి ఎంపీ ప్రఫుల్ పటేల్ తదితరులు అఖిలపక్ష భేటీకి హాజరయ్యారు. సమావేశం అనంతరం కిరణ్ రిజుజు మీడియాతో మాట్లాడుతూఅఖిలపక్ష భేటీలో ప్రయోజకరకమైన చర్చ జరిగిందన్నారు. కాగా, పార్లమెంట్‌ను సజావుగా నిర్వహించుకోవడం ప్రభుత్వ, ప్రతిపక్ష సమష్టి బాధ్యత అని ఆయన చెప్పారు. వివిధ పార్టీల నేతలు చేసిన సూచనలు, సలహాలను తగిన వేదికలపై ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గత పార్లమెంటు సమావేశాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తుండగా ప్రతిపక్షాలు ఆందోళన చేసిన విషయాన్ని ప్రస్తావించిన రాజ్‌నాథ్‌సింగ్, ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని విపక్ష నేతలను కోరారు. కావడి యాత్ర సాగే మార్గంలో దుకాణాల బోర్డులపై యాజమానుల పేర్లు రాయాలన్న ఉత్తర్‌ప్రదేశ్ సర్కార్ వివాదస్పద నిర్ణయాన్ని ఎస్‌పి ఎంపి రామ్‌గోపాల్ యాదవ్ అఖిలపక్ష భేటీలో ప్రస్తావించినట్లు అధికార వర్గాల పేర్కొన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో తమపార్టీ నేతలను లక్ష్యంగా చేసుకొని టిడిపి ప్రభుత్వం దాడులు చేస్తుందని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పేర్కొంది. ఎపిలో అధర్మం ప్రబలుతోందని, రాష్ట్రపతి పాలన ఒక్కటే దీనికి పరిష్కారమని ఆ పార్టీ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించాలని కోరారు. జనాభా నియంత్రణను అనుసరిస్తున్న రాష్ట్రాలు ఆదాయపు వాటాలో శిక్షించబడుతున్నాయని, ఈ సమస్యను ఫైనాన్స్ కమిషన్ పరిష్కరించాలని ఆయన అన్నారు. ఒడిశా గవర్నర్ కుమారుడు ఓ అధికారిపై దాడికి పాల్పడిన అంశాన్ని బిజు జనతాదళ్ (జెడియు) లేవనెత్తింది. ఆయన చట్టనికి అతీతుడుగా ఉన్నట్లు కనిపిస్తోందని పేర్కొంది. ఆ పార్టీ ఎంపి సస్మిత్ పాత్ర అఖిలపక్ష భేటీలో మాట్లాడుతూ తమ పార్టీ బలమైన ప్రతిపక్షంగా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తమపార్టీ ఇండియా కూటమిలోనూ, ఆటు ఎన్‌డిఎ ప్రభుత్వంలోనూ భాగస్వామ్యంగా లేదన్నారు. తమ రాష్ట్రానికి ప్రత్యేక కేటగిరీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రత్యేకంగా జైరామ్ రమేష్ మాట్లాడుతూ జెడియు, వైసిపిలు తమ రాష్ట్రాలైన బీహార్, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరితే టిడిపి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి కూడా టిడిపిని ప్రశ్నించారు. ఫ్లోర్ లీడర్‌లతో జరిగిన అఖిలపక్ష సమావేశంలో రాజకీయ వాతావరణం ఎలా మారిపోయింది జైరామ్ రమేష్ ఎక్స్ లో ప్రశ్నించారు.ఒడిశాలోఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామి హామీనిచ్చిన విషయాన్ని బిజెడి నాయకుడు రక్షణ మంత్రి, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు గుర్తు చేశారు. కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన తర్వాత చారిత్రక సెంట్రల్ హాల్ నిరుపయోగంగా మారిందని రమేష్ అన్నారు. కాగా, ఈ సమావేశంలో టిడిపి, వైసిపి మధ్య రాజకీయ పోటీ కూడా నెలకొంది, ఒకటి రెండు రోజుల్లో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేస్తుందని టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు చెప్పారు.గత వైఎస్ఆర్ ప్రభుత్వ హ యాంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్న అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అన్ని సమస్యలను లేవనెత్తేందుకు పార్లమెంట్‌లో తగినంత సమయం ఇవ్వాలని అఖిలపక్ష సమావేశంలో కోరామని దేవరాయలు తెలిపారు. ఇదిలా ఉండగా, సోమవారం నుంచి ప్రారంభమయ్యే సమావేశాల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం కేంద్రబడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. నీట్ పేపర్ లీక్ కేసు నుంచి రైల్వే భద్రత వరకు సమస్యలపై ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ఐక్య ప్రతిపక్షంసిద్ధమైంది.90ఏళ్ల ఎయిర్‌క్రాఫ్ట్ చట్టాన్ని భర్తీ చేయడానికి ప్రభుత్వం ఆరు బిల్లులను సమర్పించాలని ,జమ్ముకశ్మీర్ బడ్జెట్‌కు పార్లమెంటు ఆమోదం పొందుతుందని భావిస్తున్నారు. సీతారామన్ సోమవారం పార్లమెంటులో ఆర్థిక సర్వేను కూడా ప్రవేశపెట్టనున్నారు.

### మార్గదర్శకాలపై రాజ్యసభ బులెటిన్

మరోవైపు పార్లమెంటు కార్యకలాపాలు హుందాగా, సజావుగా నిర్వహించుకునేందుకు సభ్యులు పాటించాల్సిన మార్గదర్శకాలపై రాజ్యసభ బులెటిన్ విడుదల చేసింది. సభాధ్యక్షుడి రూలింగ్స్‌ను సభ్యులు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ, పార్లమెంటు లోపల లేదా వెలుపల విమర్శించరాదని పేర్కొంది. సభలోపల వందేమాతరం, జైహింద్ వంటి నినాదాలు ఇవ్వరాదని, ప్లకార్డులూ ప్రదర్శించరాదని స్పష్టం చేసింది. ఎగువసభలోకి ప్రవేశించే సమయంతో పాటు సభ నుంచి నిష్క్రమించేటప్పుడు ప్రతి సభ్యుడు అధ్యక్ష స్థానానికి తలవంచి అభివాదం చేయాలంటూ సభ్యులకోసం రూపొందించిన హ్యాండ్ బుక్ లోని నిబంధనలను మరోసారి గుర్తు చేసింది.

## ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటం



**ప్రజాపక్షం/చండూరు /గట్టుప్పల :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ గట్టుప్పల మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ , ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని అంతంపేట గ్రామ శాఖ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు 2లక్షల రూపాయల రుణమాఫీని చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి నూతన రేషన్ కార్డులను ఇవ్వాలన్నారు. అంతంపేట సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా ఐతరాజులక్ష్మ య్య, సహాయ కార్యదర్శిగా మూడుపు నర్సింహ్మ ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెనే స్కై ఫిట్‌నెస్ క్లబ్ జిమ్ ప్రారంభం



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ :** కరీంనగర్‌లోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ ప్రాంతంలో రెనే స్కైఫిట్‌నెస్ క్లబ్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సంయుక్తంగా ఈ జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ చైర్మన్ రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ అధినేత డా.బంగారి స్వామి మాట్లాడుతూ వైద్య సేవలతో పాటు ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఈ హెల్త్ క్లబ్ ప్రారంభించడం జరిగిందని, ప్రతి ఒక్కరి జీవితంలో వ్యాయామానికి ఖచ్చితమైన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చన్నారు. జిమ్ మేనేజింగ్ డైరెక్టర్, నేషనల్ బాడీ బిల్డింగ్ రిఫరీ, తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఇంతియాజ్ మాట్లాడుతూ కరీంనగర్‌లో మొట్టమొదటి యూనిసెక్స్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, స్త్రీ పురుషులకు ప్రత్యేక ట్రైనింగ్ కలదని తెలిపారు. కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసిపి నరేందర్, టూటౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.విజయ్ కుమార్, స్థానిక కార్పోరేటర్ వాలరమణారావు, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమి, 4వ డివిజన్ కార్పోరేటర్ అలి బా, లయన్స్ క్లబ్ బాధ్యులు కెప్టెన్ బుర్ర మధుసూధన్ రెడ్డి, మేకల అరవింద్‌రావు, రెనే హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** రుణమాఫీ అయిన వారిలో రాష్ట్రంలోనే హుస్నాబాద్ రెండో స్థానంలో నిలిచిందని చిగురు మామిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి అన్నారు. రుణమాఫీ తెలంగాణ ప్రగతికి నాంది అని పేర్కొన్నారు. సుందరగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లక్షలోపు పంట రుణాలు మాఫీ చేయగా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయన్నారు. రాష్ట్రంలో రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. పది సంవత్సరాలలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం నెలలోనే చేసి చూపించిందన్నారు. యావత్తు తెలంగాణ రుణమాఫీ పండుగ చేసుకుంటోందన్నారు. రైతులు సంబరాలు చేసుకుంటుంటే ఓర్వలేని సన్నాసులు ఉనికి కోసం విమర్శలు చేస్తున్నారన్నారు. రుణవిముక్తులైన వారిలో హుస్నాబాద్ నియోజకవర్గంలోనే ద్వితీయ స్థానంలో ఉన్నందుకు సిఎంకు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, బిసి, రవాణాశాఖ మంత్రి ప్రభాకర్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సాంకేతికతతో సత్వర రుణాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** చిన్న, మధ్యతర వ్యాపార, పారిశ్రామిక అవసరాలకు నేడు ఉన్న సాంకేతికతో సత్వర రుణాలు అందిస్తున్నట్లు ఎస్‌బిఐ సూర్యాపేట రీజనల్ మేనేజర్ ఉపేంద్ర భాస్కర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పోస్టాఫిస్ ఎదురుగా ఉన్న ఎస్‌బిఐ బ్రాంచీలో వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికతతో రోజుల తరబడి ధృవీకరణ పత్రాలను పరిశీలన లేకుండా ప్రాథమిక పత్రాలతో అరగంటలోనే రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా వ్యాపారాలు పెట్టే వారికి స్టాండ్ ఆఫ్ ఇండియా, ముద్ర లోన్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, బ్రాంచీ చీఫ్ మేనేజర్ మోహన్ కుమార్ గల్లా, జిల్లా మహిళా సాధికారత విభాగం, మార్కెట్ ఏజెంట్లు, మెడికల్ ఏజెన్సీ సంఘం, బియ్యం వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** వ్యాపారులు, రైతులకు స్టేట్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి పొందాలని బ్యాంకు రీజినల్ మేనేజర్ మహమ్మద్ అలీముద్దీన్ అన్నారు. ఆదివారం స్థానిక స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ కార్యాలయంలో చిన్న మధ్యతరగతి, వ్యాపారస్తులకు వివిధ రుణాల గురించి ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో రుణాల ఆవశ్యకతను వివరించారు. అనంతరం కొత్త వ్యాపారులకు రుణాలు మంజూరైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు రుణ గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్లు వంశీ, రంజిత్ గుప్తా, మైథిలి, త్రివేది, ప్రకాష్ రావు, సుశీల్ చంద్ర, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కమిటీఎన్నిక

**ప్రజాపక్షం/డిండి :** భారత కమ్యూనిస్టు పార్టీ చెరుకుపల్లి గ్రామశాఖ సమావేశంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా నూతనగంటి హనుమంతు, సహాయ కార్యదర్శిగా జాజాల రాములు ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శి శైలేష్, విజేందర్‌రెడ్డి, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, తౌక్లాపూర్ గ్రామశాఖ కార్యదర్శి చక్రి, ఏఐవైఎఫ్ గ్రామశాఖ కార్యదర్శి మధుకర్, ఆంజనేయులు, శివ, బిక్షపతి, యాదయ్య, బుచ్చమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రివేణిగార్డెన్‌లో జరిగిన తీకుళ్ళ సాయిరెడ్డి ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని సాయిరెడ్డి దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పంట సేద్యం చేస్తే ప్రతి ఉపాధ్యాయులు అక్షర సేధ్యం చేస్తారన్నారు. అన్ని వృత్తులకు విరణ ఉంటుంది కాని ఉపాధ్యాయ ఉద్యోగానికే విరమణ తప్పా బోధనకు విరమణ ఉండదన్నారు. విద్యార్థి దశ నుండి సాయిరెడ్డి జాతీయ భావాలను కలిగి ఉండే వారని గుర్తు చేశారు. భావాలు ఏవైన అంతిమంగా ప్రజా సేవే ముఖ్యమన్నారు. ఉపాధ్యాయ వృత్తితో పాటు ఆపస్ సంఘ బలోపేతానికి ఆయన చేసిన కృషి గొప్పదన్నారు. విద్యబోదనతో పాటు సామాజిక సేవకుడని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం ప్రజా సేవలో ఆయన పాల్గొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధు లు, ఉపాధ్యాయులు సాయిరెడ్డి అరుణ కుమారి దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు నారపరాజు రామచందర్ రావు, కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కసిరెడ్డి వెంకట్ రెడ్డి, యానాల వెంకట్‌రెడ్డి, తాపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ అమలు

### బోలగాని సత్యనారాయణ డిమాండ్




**ప్రజాపక్షం/మోటకొండూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షలలోపు ఋణమాఫీ అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన ఆదివారం మోటకొండూరు మండల కేంద్రంలో మహలక్ష్మి ఫంక్షన్ హాల్లో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం పల్లె వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటు పెండింగ్‌లో ఉన్న పెన్షన్లు, నూతన పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు, గ్యాస్ సబ్సిడీ అందివ్వాలని కోరారు. కరెంటు మీటర్లలో జీరో బిల్లులు రానివారికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి పరిష్కారించాని, ప్రతి పేదవానికి గృహ నిర్మాణానికి పది లక్షల రూపాయలు, ప్రతి మహిళకు రూ.2500 రూపాయలు తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. మండలంలోని అపరిస్కృతంగా ఉన్న సమస్యలు ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలను నిర్మిం చాలన్నారు. మండలంలో లింక్ రోడ్ల నిర్మా ణం, రాయగిరి నుండి మోత్కూరుకు పోతే రోడ్డు డబుల్ రో డ్డు వేయాలని, కాటపెల్లి బ్రిడ్జి నిర్మాణము తక్షణమే పూర్తి చే యాలని, రైతుబంధు అర్హులైన వారికి తక్షణమే వారి ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని వివిద సమస్యలను పరిష్కారం చేయని యెడల సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన ఉదృతంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, మండల కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు పసుల నరసింహ, ఆలేటి బాలరాజు, మంచాల రాధమ్మ, వెంకట్ రెడ్డి,ఫైళ్ల రాం రెడ్డి, కర్ణాకర్, బిక్షం,రాములు, సూర్నారాయణ,మధు,పాండు, అశోక్, రాజయ్య ,చిన్నం శ్రీశైలం, వెంకన్న, రమేష్, మంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కోతకు గురవుతున్న వాగులు



**ప్రజాపక్షం/శంకరపట్నం** గత రెండు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రం కేవవపట్నంలో బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా వంతెన నిర్మాణం వద్ద ఎగువ భాగం నుంచి వస్తున్న వరద ఉధృతితో వాగు కోతకు గురయ్యింది. దీంతో స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. జాలర్లు ఉపాధి వేటలో చేపలు పడుతున్నారు. అదే విధంగా కేశవపట్నం గ్రామ ప్రధాన రహదారిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరిగే చోట గల కుంటలో నీరు చేరి రహదారి కోతకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. నాలుగు లైన్ల రహదారి విస్తరణలో భాగంగా రహదారిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండగా కంటలో నిలిచే నీటిని దారిమళ్లించే ప్రణాళికలు చేయకుండానే రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీంతో గ్రామ రహదారి కోతకు గురై అంతరాయం కలిగే పరిస్థితి నెలకొంది. వెంటనే అధికారులు స్పందించి పక్కా ప్రణాళికతో నీటిని మళ్లించి రహదారిపై నిరంతర రాకపోకలకు సౌకర్యాన్ని కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**అడ్డగూడూరు:** రెండు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షంతో పత్తి పంటకు మేలు జరిగింది. వరదలు వచ్చే వర్షం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. భూగర్భజలాలు పడిపోయాయి. చెరువులు కుంటలు నిండి బిక్కేరువాగులో నీటి ప్రవాహం వస్తేనే ఆ వాగు పరివాహక గ్రామాల్లో వరిపంటలకు అనుకూలంగా ఉంటుంది. మూసీలో నీటి ప్రవాహం ఉన్నందున ఆ పరివాహక గ్రామాలకు మేలు జరిగింది.

## ఆధ్యాత్మిక యాగాలతో ప్రజలు సుభిక్షం

### ఆలయాల్లో ముఖ్యమంత్రితో చండియాగం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వాఖ్యలు



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** యజ్ఞ, యగాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమలు చేపట్టడంతో సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సిరి సంపదలతో జీవిస్తారని తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం గోపాలాయపల్లి శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ కోమటి రెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సుదర్శనయాగ సహిత రుద్ర యాగం పూర్ణాహుతి కార్యక్ర మానికి ఆయన విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రత్యేక పూజలు చేసి, వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలతోపాటు నల్లగొండ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఈ ప్రాంతమంతా పచ్చని పంటలతో, పాడితో కళకళలాడాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. వచ్చే మార్చినాటికి బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టును పూర్తి చేస్తామని,16 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఎస్ఎల్ బీసీ సొరంగం పనుల పూర్తికి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి 2200 కోట్ల రూపాయలను మంజూరు చేయించడమే కాకుండా,నిధుల విడుదలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రీన్ ఛానల్ లో నిధులు ఏర్పాటు చేశామని తెలిపారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయని,అందరూ బాగున్నప్పుడే దేశం,రాష్ట్రం బాగుంటాయని తెలిపారు. తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని, ఇం దులో భాగంగా ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తం గా 6000 కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ కింద రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని,ఆగస్టు మొదటి వారం లో లక్షన్నర రూపాయల లోపు రైతులకు రుణమాఫీ వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, ఆగస్టు 15 నాటికి 2 లక్షల రూ పాయల రుణాలు మాఫీ చేస్తామని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఇటీవలే డీఎస్సీ పరీక్షలను ప్రారంభించడం జరిగిందన్నారు. వారిజాల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో 2కోట్ల రూపాయలతో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని మంత్రి వెల్లడించారు. చెరువుగట్టుల్లో 100 కాటేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అదే విధంగా వారిజాల శ్రీ వేణుగోపాల స్వామి గు డి పైకి వచ్చే రహదారిని ఆర్అండ్‌బి శాఖ ద్వారా రెన్యువల్ చేయిస్తానని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌విజయవాడ ఆరు లైన్ల జాతీయ రహదారికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరి అంగీకరించడం జరిగిందని వచ్చే నెలలో ఈ రహదారి పనులకు టెండర్లు పిలువనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీవారిజాల వేణుగోపాల స్వామి టెంపుల్ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, దేవాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వరరావు, డిఎస్‌పి శివరాంరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు బత్తుల ఉషయ్య, అధికారులు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేని వర్షం..

### పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు..మత్తడి దూకుతున్న చెరువులు..నీటమునిగిన పత్తి, వరి చేన్లు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా కరీంనగర్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి రాత్రి వరకు ముసురు పడుతూనే ఉండగా జనజీవనం స్థంభించిపోయింది. ఎగువ ప్రాంతం నుంచి వరద నీటితో చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల చెరువులు మత్తడి దూకుతూ ఆహ్లాదపరుస్తున్నాయి. చెరువులు, ప్రాజెక్టుల్లో భారీగా నీరు చేరి భూగర్భమట్టం పెరిగి బావులు, బోరుబావులకు నీరు చేరుతోంది. అంతర్గత రహదారులు, వాగులు వర్ష ధాటికి కోతలకు గురవుతున్నాయి. సీజన్ ప్రారంభమై రైతులు నాటుకున్న వరి, పత్తి చేన్లు, మొక్కజొన్న నీటమునిగి దెబ్బతిన్నాయి. రోజంతా ముసురుతో వ్యవసాయ పనులు సాగడం లేదు. కరీంనగర్, హుజురాబాద్, జమ్మికుంట, చొప్పదండి తదితర పట్టణాల్లో అంతర్గత రహదారులు చిత్తడిగా మారాయి. డ్రైనేజీలు అనుసంధానం లేక వరద నీరు రోడ్లపైకి చేరి నిలుస్తోంది. వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌ కర్యానికి గురయ్యారు. కరీంనగర్ నగరంలో భారీ చెట్లు, విద్యుత్ స్థంబాలు విరిగిపోయాయి. రెస్క్యూ టీం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నగర మేయర్ సునీల్‌రావు, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలో పలు చోట్ల పర్యవేక్షించారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 16మండలాల్లో శనివారం రాత్రి 8.30గంటల నుంచి ఆదివారం ఉదయం 8.30 గంటల వరకు సగటున 5.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. అత్యధికంగా గంగాధరలో 7.8 సెంటీమీటర్లు, హుజురాబాద్‌లో 7.8 సెంటమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలోని 16 మండలాల వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షం కురిసింది. రామడుగులో7.6, చొప్పదండిలో 3.4, కరీంనగర్‌రూరల్2లో4.5, గన్నేరువరంలో 3, కరీంనగర్‌లో5.1,మానకొండూర్‌లో4, తిమ్మాపూర్‌లో 5.6, చిగురుమామిడిలో 4.3, సైదాపూర్‌లో 6.7, శంకరపట్నంలో 4.5, వీణవంకలో 1.7, జమ్మికుంటలో 7, ఇల్లందకుంటలో 5.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది. వర్షాకాలం ప్రారంభమైన జూన్ 1 నుంచి ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 276 మిల్లీమీటర్లకు గాను 404 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. 10 మండలాల్లో అధిక వర్షపాతం నమోదవగా 6 మండలాల్లో సాధారణ వర్షం కురిసింది. గతేడాది ఇదే సమయానికి 276 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 319 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కాగా ఈయేడాది ఇప్పటి వరకు సగటున 46 శాతం వర్షపాతం అధికంగా నమోదయ్యింది. మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలున్నాయని వాతావరణ శాఖ పేర్కొంటుంది. జిల్లా యం త్రాంగం అప్రమత్తమయ్యింది. ఇప్పటికే కరీంనగర్ జిల్లా ఆరెంజ్ జోన్‌లో ఉండగా అంతటా అలర్ట్ చేశారు.

## డి ఫారెస్టు భూములకు పట్టాలివ్వాలి

### నక్కలగండి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి : పల్లా నర్సింహారెడ్డి




**ప్రజాపక్షం/చందంపేట:** డి ఫారె స్టు భూముల సమ స్యలను వెంటనే పరిష్కరించాలని, ఆ భూము లకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారంచందంపేట మండలం పోలేపల్లివద్ద చందం పేట, నేరేడుగొమ్ము మండలాల నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు కామ్రేడ్ యాసాని పాండు రంగారెడ్డి, మోగిళ్ల వెంగలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు పల్లా నర్సింహారెడ్డి ముఖ్యఅతిధిగా హాజరైరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందంపేట, నేరేడుగొమ్ము మండలాల్లో పెండింగ్‌లో ఉన్న డి ఫారెస్టు భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మండలంలోని కొన్ని గ్రామాలు నాగార్జునసాగర్ ప్రాజెక్టులో మునిగిపోయిన గ్రామాలకు మండలంలోని పెద్దమూల, నల్లచెలమూల, కంబాలపల్లి, చిత్రియాల, పొగిళ్ల, రేకుల గడ్డ, యాపలబాయితండా గ్రామాలలో అప్పటి ప్రభుత్వం ఫారెస్ట్ డి ఫారెస్ట్ విడ దీసి డిపట్టా భూములు ఇచ్చిరని, డిఫారెస్ట్ విడదీసి సర్కార్ ఖరీదు ఖాతాలో ఉన్న భూములను, పోడు వ్యవసాయం ద్వారా అక్రమించుకొని ఉన్న భూములను రాజశేఖర్‌రెడ్డి ప్రభు త్వం లో చెట్టు పట్టా చట్టం కింద ఇచ్చారని, అ భూములను కేసీఆర్ ప్రభుత్వంలో కొత్త పాస్ బుక్కు లు ఇచ్చి భూములను రికార్డులకు సంబందించిన ఆన్‌లైన్ తొలగిం చారన్నారు. దీని వలన ఫారెస్ట్ అధీనంలో ఉన్నాయని,పెద్దమూల, చిత్రియాల, నల్లచెలమూల, కంబాలపల్లి, పొగిళ్ల, రేకులగడ్డ, యాపలబావితండా, మరికొన్ని గ్రామాలు నిత్యం ఫారెస్టు అధికారులతో వేధింపులతో గురవుతున్నారన్నారు.ఎస్ఎల్‌బిసి, డిండిలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ప్రభుత్వం పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు దేపా సుదర్శన్‌రెడ్డి, నూనె రామ స్వామి, ఆంజనేయులు, చందంపేట, నేరేడుగొమ్ము మండలాల కార్యదర్శులు వెంకటయ్య, అచ్చయ్య, కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, రమేష్, శేఖర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రోజంతా వర్షం.. జనజీవనం స్తంభన

### హన్మకొండ, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి/వరంగల్ ప్రతినిధి :** వర్షాకాలం ప్రారంభమైన తరువాత గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఒకేసారి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్త ంగా వర్షాలు కురువడంతో కుంటలు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. రోజంతా ఎడతెరిపి లేకుండా లేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్థంభించిపోయింది. ఇప్పటికేహన్మకొండ,వరంగల్‌జిల్లాలతోపాటు ములుగు, భూపాలపల్లి జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు చెరువులకు జలకళ సంతరించుకున్నది. పలు జిల్లాలలో సాదారణం కంటే మించి వర్షపాతం నమోదవడంతో వ్యవసాయానికి కరువుతీరా వర్షాలు కురుస్తున్నట్లైంది. ఆదివారం హన్మకొండ జిల్లాలో సరాసరి 27 మిల్లీమీటర్లు, వరంగల్ జిల్లాలో సరాసరి 20.6 మిల్లీమీటర్లు నమోదైంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా చెరువులు జలకళను సంతరించకోగా ఎక్కువ శాతం వరకు నీరు నిండినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. ఇక ఏజెన్సీ జిల్లా అయిన ములుగు, జయశంకర్ భూపాలపల్లిజిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ములుగు జిల్లాలో అధికారులు రెడ్‌అలర్ట్ జారీచేయగా భూపాలపల్లి, హన్మకొండ, వరంగల్ జిల్లాలకూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఒక్క ములుగు జిల్లాలోనే ఇప్పటి వరకు 60 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా భూపాలపల్లిజిల్లాలో 70 శాతం వరకు మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రోజంతా కురుస్తున్న వర్షాలకు రోడ్లపైకి నీరు చేరి రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. జనం ఇండ్ల నుంచి బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కాగా భారీ వర్షాల పట్ల జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వరంగల్, హన్మకొండతో సహా ఆయా జిల్లా కేంద్రాలలో అత్యవసర సమయంలో సహాయం నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్‌లను ఏర్పాటు చేశారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో లోతట్టు ప్రాంతాలకు నీరు చేరితే అత్యవసర పరిస్థితులలోఅధికారులకుసమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.రానున్నరెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని,ముఖ్యంగా గ్రేటర్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు గతంలో ఉన్న అనుభవాల దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### దుగ్గొండి మండలంలో 29.8, సంగెం మండలంలో 5.6 మిల్లీ మీటర్లు

**వరంగల్ ప్రతినిధి :** గత మూడు రోజులు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కురుస్తున్నాయి. వరంగల్ జిల్లాలో మొత్తం 20.6 మిల్లీ మీటర్ వర్షపాతం నమోదు అయింది. అత్యధికంగా దుగ్గొండి మండలం 29.8 మిల్లీ మీటర్, అత్యల్పంగా సంగెం మండలంలో 5.6 మిల్లీ మీటర్ వర్షపాతం నమోదు అయింది. జిల్లాలోని పలు చెరువులోకి కొత్తనీరు వచ్చి చేరుతుండడంతో చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. చిన్న, చిన్నచెరువులు, కుంటలు పలు మండలాల్లో అలుగు పోస్తున్నాయి. ఆ చెరువుల కింద నాట్లు జోరుగా సాగుతున్నాయి. వర్షలు పడుతుడంతో రైతన్నలు బిజిబిజిగా మారుతున్నారు. వరంగల్ జిల్లాలో అతిపెద్ద సరస్సు అయిన పాకాల సరస్సు అత్యధికంగా వరద నీరు వచ్చి చేరుతోంది. పాకాల నీటిమట్టం 30 ఫీట్లు కాగా ఇప్పటి వరకు 21ఫీట్లకు చేరుకుంది. వరంగల్ జిల్లాలో వరి పంటను అత్యధికంగా సాగు చేస్తున్నాయి. చెరువుల కింద సాగుచేసే రైతులు వరి సాగులో బిజిబిజిగా కనిపిస్తున్నారు. జిల్లాలో మండలాల వారికిగా వర్షపాతం నమోదు వివరాలు దుగ్గొండి 29.8, నల్లబెల్లి 29.7, ఖిల్లా వరంగల్ 27.0, ఖానాపురం 26.8, గీసుగొండ 26.7,చెన్నారావుపేట 24.3, వరంగల్ 23.4, వర్ధన్నపేట19.3, నెక్కొండ18.3, నర్సంపేట 18.3, రాయపర్తి 11.3, పర్వతగిరి 7.2, సంగెం 5.6గా వర్షపాతం నమోదు అయింది.

## వనదుర్గ ప్రాజెక్టు పరిశీలన



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయ ఆవరణలో ఉన్న వనదుర్గా ప్రాజెక్టును మెదక్ జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదివారం పరిశీలించి పలు సూచనలు చేశారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నీటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యగా అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరించారు. మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట ఎస్సై నరేష్, ఏఎస్ఐ సంగమేశ్వర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలంలో వరద ముంపు ప్రాంతాలను కలెక్టర్ దివాకర పరిశీలించారు. మండల పరిధిలోని పేరూరు గ్రామం వద్ద రహదారిని ముంచెత్తిన మర్రివాగు వద్ద నీట మునిగిన 163వ జాతీయ రహదారిని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం బోగత జలపాతాన్ని సందర్శించిన కలెక్టర్ అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా బొగత జలపాతంలో ఏర్పాటుచేసిన ఇందిరా క్రాంతి మహిళా శక్తి క్యాంటీన్ పనులను పరిశీలించారు. అదేవిధంగా గుట్టపై నివసించే పెనుగోలు గిరిజనులకు నివాసం ఏర్పాటు చేసేందుకు మండల కేంద్రంలోని ఫారెస్ట్ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట అటవీ శాఖ డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, తదితరులు ఉన్నారు.

## పెరిగిన గోదావరి నీటి ఉధృతి

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఇతర రాష్ట్రాలు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి పొంగిపొర్లుతున్నదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తంగా ఉండేందుకు సూచనలు సలహాలు చేశారు. లోతట్టు గ్రామాలతో పాటు వరద ముప్పు గురైన గ్రామాలలోని గర్భిణీలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉన్న గృహాల వారిని వారి ఇండ్లను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని పోలీస్ యంత్రాంగం ఎస్‌హెచ్ఓ లకు ఆదేశించారు. పొంగి పొర్లుతున్న వాగులు వంకలు, జలపాతాల వద్దకు వారి ఆనందం కోసం సెల్ఫీలు తీయడానికి వెళ్లవద్దని అన్నారు. ఏజెన్సీ మండలాలు ఏటూరు నాగారం, మంగపేట, కన్నాయి గూడెం, వెంకటాపురం, వాజేడు, పేరూరు, తాడువాయి, గోవిందరాపేట, మండలాలలోని ఆయా గ్రామాలు దొడ్ల, మల్యాల, కొండాయి, ఐలాపూర్, జబ్బుని గూడెం, బోదాపూర్, తిమ్మాపూర్, బోగత జలపాతం, నయాగరా జలపాతం, చల్పాక, ఎలిసేటిపల్లి, మేడారం, రామన్నగూడెం, లంబాడి తండా పక్కపురం, వీరాపురం, సంబంధించిన ప్రజలు వాగులు వంకలు దాటడానికి ప్రయత్నించవద్దని తెలిపారు. ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## ప్రమాద సూచిక బోర్డుల ఏర్పాటు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని మోరంచ వాగు సమీపంలో గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి ఆధ్వర్యంలో ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. బోర్డుల వద్ద ఇద్దరు పోలీసులను సెక్యూరిటీగా ఉంచారు.గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మోరంచవాగు ఉపొంగడంతో వెల్తుర్లపల్లి, కొండాపురం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఎస్సై సాంబమూర్తి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి సెక్యూరిటీని ఉంచారు అక్కడ ఉన్న పోలీసులు ఎవరిని హెచ్చరిక బోర్డు దాటనివ్వకుండా చేస్తున్నారు దీంతో ఎలాంటి ప్రమాదాలు జరగవని తెలిపారు.

## నేటి ప్రజావాణి రద్దు

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఆదివారం తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఉన్నత స్థాయి అధికారులు సహాయక చర్యలలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం భారీ వర్షాలు ముగిసే వరకు నిర్వహించబడదని, ప్రజలు దీనిని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హాస్టళ్లలో వసతి



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** ఆత్మకూరు మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జాతీయ రహదారిపై గల మండలంలోని కటాక్షపూర్ చెరువును తహసీల్దారు జగన్మోహన్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆత్మకూరు గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పోలీసు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న కుటుంబాలను స్థానిక బీసీ, ఎస్సీ హాస్టళ్లకు షిఫ్ట్ చేయడం కోసం ఆయా కుటుంబాలతో మాట్లాడి ఒప్పించారు. ఆ కుటుంబాలకు ఆదివారం మధ్యాహ్నం నుంచి హాస్టల్‌లో వసతి ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారివెంట కారోబార్ రాంబాబు ఉన్నారు.

## 23న కలెక్టరేట్ ముట్టడి

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ప్రతినిధి:** భారతకమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో, పట్టణ కేంద్రాల్లో జూలై 23న ఆందోళనలు నిర్వహించి, జూలై 31న చలో కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్టు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి తెలిపారు.ఈ సందర్భంగా విజయసారధి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న సమస్యలు రైతాంగ సమస్యలు, కార్మికుల సమస్యలు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, రుణమాఫీ, పోడు భూముల సమస్యలు మరియు పట్టణ కేంద్రంలో అంతర్గత రోడ్లు, అంతర్గత డ్రైనేజీలు, గ్రీన్లాండ్‌లా పరిరక్షణ మరియు పలు మున్సిపాలిటీలో అభివృద్ధికి నిధులు ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 23న జిల్లా వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు, ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# సురక్షిత ప్రాంతాలకు ప్రజల తరలింపు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** గత సంవత్సరం జూలైలో వర్షాల వల్ల జరిగిన నష్టం మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో గత నాలుగైదు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో పొంగి ప్రవహిస్తున్న వాగులపై ఎప్పటికప్పుడు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని ఆదివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ డిఈ ప్రసాద్, భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవోయం డి.ఇక్బాల్, భూపాలపల్లి ఎస్సై ప్రసాద్ స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి మోరంచపల్లి వాగు ఉధృతి తో పాటు పరిసరాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని అన్నారు. వరద ఉధృతి గల వాగుల పరివాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎవరికీ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వాగులపై రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అన్ని విధాలుగా అప్రమత్తం చేయాలన్నారు.మోరంచవాగు మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుందని వరద ప్రభావం ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. గణపసముద్రం చెరువు నీటిమట్టం రోజు రోజుకు పెరుగుతూ ఉందని నీటిమట్టం పెరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అప్రమత్తతో ఉండాలని ఆదేశించారు. గణపసముద్రం చెరువు ద్వారా సాగవుతున్న ఆయకట్టు రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు.

### వాగు ఉధృతి పెరుగుతుంది

మోరంచవాగు వరద ఉధృతి ప్రతీ గంటకు గంటకు పెరుగుతుందని, స్థానిక పంచాయతీ కార్యదర్శి, ఇరిగేషన్ అధికారులు మరింత అలర్ట్ గా ఉండాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచనలు చేశారు. మోరంచవాగు మూడవ ప్రమాద హెచ్చరికకు చేరుకునే సమయానికి గ్రామంలోని ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. గతంలో వచ్చిన వరదలతో చాలా ఆస్తి, ప్రాణష్టం సంభవించిందని అలాంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్ అప్పం కిషన్, రంజిత్ ఉన్నారు.

## నిలిచిన బొగ్గు ఉత్పత్తి



**ప్రజాపక్షం/మల్హర్:** మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షం వల్ల తాడిచర్ల ఓసీపీ బ్లాక్1లో వరుసగా మూడవ రోజు బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. రోజుకు 1.30 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ, 6 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేపట్టే ఈ మైన్లో వర్షం వల్ల 18 వేల మె ట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో సుమారు రూ.3 కోట్ల వరకు నష్టం వాటిల్లింది. మైన్ మొత్తం బురద మయం కావడంతో పాటు వరద నీరు ఓసీపీలోకి చేరడంతో వరద నీటిని మోటార్ల సాయంతో బయటకు పంపిస్తున్నారు.

# వర్షాలతో నాట్లు వేసేందుకు ఇబ్బంది

**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** జనగామ జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. గత మూడు రోజులుగా వర్షం కురుస్తుండడంతో వివిధ పనులకు ఆటంకాలు తలెత్తుతున్నాయి. చెరువులు, కుంటల్లోకి నీరు చేరడం లేదు. కానీ రోడ్లు మాత్రంబురదమయంఅవుతున్నాయి.భారీ వర్షాలు కురిస్తే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగు జాగ్రత్తలు చేపట్టారు. ఈ నెల 19న జిల్లావ్యాప్తంగా 168.2 మిల్లీ మీటర్ల వర్షం నమోదు కాగా ఆవరేజ్‌గా 14 మిల్లీ మీటర్లునమోదైంది. అదేవిధంగా ఈ నెల 20న జిల్లా వ్యాప్తంగా 128.6 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది. ఆవరేజ్‌గా 10.7 మిల్లీ మీటర్లు నమోదైంది. 21న కూడా జిల్లావ్యాప్తంగా 215 మీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. ముసురు వర్షం కురుస్తుండంతో జనం బయటకు వెళ్లడం లేదు. రోడ్లు బురదమయం అవుతున్నాయి. వరి నాట్లు వేసుకోవాల్సిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరో రెండు రోజుల పాటు వర్సం కురిస్తే అవకాశాలు ఉండడంతో మరింతగా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. భారీ వర్షం కురిసి చెరువులు, కుంటల్లోకి నీరు చేరితే ఉపయోగం ఉండేదని రైతులు భావిస్తున్నారు.

### జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సూచించారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా టోల్ ఫ్రీ నెంబర్ 9052308621 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరదలు రావడం, వాగులు పొంగి పొర్లడం వంటి వాటిపై అధికారులు జాగ్రత్తగా ఉండాలన్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇప్పటికే నిండిన చెరువులపై నీటిపారుదల శాఖ అధికారుతలో పాటు రెవెన్యూ సిబ్బంది పరిశీలించాలని, లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. కూలిపోయే, శిథిలావస్తకు ఉన్న ఇండ్లపై దృష్టి పెట్టాలన్నారు. వర్షాల మూలంగా వ్యాధులు ప్రబలే అవకాశాల ఉన్నందున పరిసరాల పరిశుభ్రత వంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. అంతేగాక ప్రత్యేకంగా వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారికి అన్ని విధాలా సహకరించాలని, ఇబ్బంది పడకుండా చూడాలని అధికారును కోరారు.

## గణప సముద్రం సరస్సు నీటిమట్టం 18 అడుగులు



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం ఆయన భారీ వర్షాల నేపథ్యంలో గణప సముద్రం సరస్సు నీటిమట్టాన్ని పరిశీలించారు.సరస్సు నీటిమట్టం సామర్థ్యాన్ని ఐబి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత నీటి మట్టం 18 అడుగులు ఉన్నట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మండలంలో భారీ వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలీచ్చారు. ఆయన వెంట ఐబి ఈఈ వెంకటేశ్వర్లు, డిఈఈ బసవ ప్రసాద్ గౌడ్, తాసిల్దార్ మురళీధర్ రావు, ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఆర్ఐ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి విజేందర్ తదితరులు ఉన్నారు.

# వైద్య కళాశాలలో డాక్టర్లు, సిబ్బంది నియామకంపై దృష్టి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ పట్టణంలోని పిల్ల కొట్యల్‌లోనూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదివారం పరిశీలించారు. కలెక్టర్ వైద్య కళాశాలను పరిశీలించి మెడికల్ సూపరింటెంట్‌కు ఆదేశాలు జారీ చేశారు. వైద్య కళాశాలకు డాక్టర్లు సిబ్బందిని నియమించుకోవడం కొరకు నోటిఫికేషన్ విడుదల చేసితద్వారా చర్యలు చేపట్టాలని సూచి ంచారు. వైద్య కళాశాల బిల్డింగ్ యాజమాన్యం వైద్య కళాశాలలో వసతులు పూర్తిచేసి ఉపయోగం లోకి తీసుకురావాలని ఆదేశించారు. హెల్త్ సెక్రెటరీ సమావేశంలో మెడికల్ కళాశాల ఏర్పాటుపై చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరిగిందని, మెడికల్ కళాశాలకు అనుమతులు వచ్చేవరకు అప్పటివరకు అన్ని సౌకర్యాలు కల్పించి, డాక్టర్లు, సిబ్బందిని నియమించే విధంగా చర్య లు తీసుకోవాలన్నారు. 2024/25 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్టాత్మక ప్రణాళిక, చేసుకోవాలని కోరారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్, సూపరిండెంట్ చంద్రశేఖర్, డాక్టర్ సురేందర్ తదితరులు ఉన్నారు.

### సాధారణ ప్రసవాలకు ప్రోత్సాహం

ప్రభుత్వ ఆసుపత్రులలోనే అధికంగా సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మాతా, శిశు సంరక్షణ కేంద్రంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో బాలింతలతో మాట్లాడి ఆసుపత్రుల్లో ప్రసవాల తీరును తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వేలాది రూపాయల ప్రసవాల కొరకు ఖర్చు చేయలేరని, ప్రభుత్వ ఆస్పత్రిలోనే ఉచితంగా సాధారణ ప్రసవాలు జరుగుతాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు ఎక్కువ జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదనపు వసతి ఏర్పాటు చేయాలని, సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్, ఆర్ఎంఓ కిరణ్ తదితరులు ఉన్నారు.



## రైతులు హర్షం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలరైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు జలకలను సంతరించుకున్నాయి. రఘునాథపల్లి మండలంలో వాతావరణ శాఖ ద్వారా గత రెండు రోజులుగా పడుతున్న వర్షంఆధారంగా 13.4 ఎంఎంగా వర్షపాతం నమోదైన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఇటీవల కురుస్తున్న వర్షాలకు వరి పంట చేలన్నీ నీటితో నిండగా వరి వేసిన రైతులు సంతోషం వ్యక్తం చేస్తుండగా, పత్తి పంట వేసిన రైతులు మాత్రం పంట నీట మునిగి చేతికందకుండా పోతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో మరో రెండు రోజులు సైతం వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇలాగే వర్షాలు కొనసాగితే చెరువులన్నీ పూర్తిగా నిండిపోయి వాగులు, వంకలు పొంగి పొర్లే ప్రమాదం లేకపోలేదని పలువురు అంటున్నారు. విద్యుత్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# ఆశాలకు రూ.18వేలు ఇవ్వాల్సిందే



**ప్రజాపక్షం / నర్సంపేట :** ఆశలకు రూ. 18వేల వేతనం ఇవ్వాలని, టార్గెట్స్ పేరుతో వేదింపులను అరికట్టాలని ఆశ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజులు అన్నారు. ఆశ యూనియన్ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా నాయకురాలు కలవాల లలిత అధ్యక్షతన గ్రీన్ రిసార్ట్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పని చేస్తే పారితోషికం అని చెప్పి పారితోషికం లేనటువంటి పనులను అనేకం చేయించడం సరికాదన్నారు. సబ్ సెంటర్ డ్యూటీలు జాబ్ చార్ట్‌లో లేకున్న చేయాలని ఆశలపై ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. వెయ్యి జనాభాకి ఒక ఆశ వర్కర్ అని రిక్రూట్‌మెంట్ చేసుకోని ఇప్పుడు జనాభా పెరుగుతున్న కొత్త ఆశలను రిక్రూట్ చేసుకోకుండా ఉన్న ఆశలను పనిభారం పెంచుతున్నారన్నారు. విధులు నిర్వర్తిస్తూ చనిపోయిన ఆశ కుటుంబాల నుండి ఒకరిని అర్హత కలిపిస్తూ ఆశగా ఉద్యోగం కల్పించాలని, ప్రభుత్వమే రిజిస్టర్‌లను ప్రింట్ చేసి ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నేషనల్ ఫ్రోగ్రామ్ సంబంధించిన అలవెన్స్‌లను వెంటనే అందించాలన్నారు. ఆన్‌లైన్ పేరుతో ఒత్తిడి చేయడాన్ని మానివేయాలన్నారు. ఎన్నికల ముందు ఆశ వర్కర్లకు ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకోకపోతే భవిష్యత్తులో జరగబోయే బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఛలో హైదరాబాద్ చేపడుతామని హెచ్చరించారు.ఆశ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంజుల, రాష్ట్ర నాయకురాలు భవాని, అనిత, జిల్లా నాయకులు నాగమణి, సంధ్య, మహేశ్వరీ, రమ, మధులత, మాధవి, మధులత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ విస్తృత పర్యటన



**ప్రజాపక్షం/మల్హర్:** మండలంలో ఆదివారం అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు. గత నాల్గు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని కొండంపేట, వల్లెంకుంట, పీవీనగర్, తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల గ్రామాల్లో పర్యటించారు. వల్లెంకుంట, పెద్దతూండ్ల గ్రామాల్లో ఊర చెరువును పరిశీలించారు. మానేరు ఒడ్డును ఉన్న పీవీనగర్ కు వెళ్లి గ్రామస్తులతో మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందును జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే మల్లారం వద్ద ఆరెవాగు ఉధృతిని పరిశీలించారు. అనంతరం తాడిచర్ల గ్రామంలోని ప్రభుత్వాసుపత్రిని పరిశీలించి సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామశివారులోని మానేరు లో సాగుతున్న వరద ఉధృతిని పరిశీలించారు. అలాగే మల్లారం కస్తూర్బా పాఠశాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే గ్రామాల్లో నీటి మునిగిన పత్తి, వరిపొలాలను పరిశీలించారు.తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యాముందర్, ఎంపీవో విక్రమ్, కార్యదర్శులు, గ్రామస్తులు ఉన్నారు.

# కడెం ప్రధాన కాలువ నీరు విడుదలచేసిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/కడెం : ప్రాజెక్టు ప్రధాన కాలువ ఎడమ కాలువ గేట్లకు ప్రత్యేక పూజ చేసి నీటిని విడుదల చేసిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేలల్ స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి హాజరై నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రాజెక్టు సమస్యల పై విన్నవించగా తక్షణమే 9.24 లక్షలు మంజూరు చేయడం జరిగింది.అని పనులని కూడా వెంటనే చేయించామని అన్నారు.18 గేట్లకు ట్రయల్ రన్ చేసి మరమ్మత్తులు చేయించమని ఇన్ని సంవత్సరాలు ఏ ప్రభుత్వం చేయలేని పనులు మా ప్రభుత్వం చేస్తుందని కడెం ప్రాజెక్టు పనులు పూర్తయిన సందర్భంగా ఈ రోజు కుడి,ఎడమ కాలువల వద్ద గేట్లకు పూజా కార్యక్రమం నిర్వహించి నీటిని విడుదల చేశామని లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎవరు కూడా భయభ్రాంతులకు గురికావద్దని కడెం ప్రాజెక్టుకు ఎటువంటి ప్రమాదలు జరిగే అవకాశాలు లేకుండా అన్ని మరమ్మత్తులు పూర్తి చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు భవిని,వాజీద్ ఖాన్,బబ్లు,బోడ్డు గంగన్న,ఆకుల లచ్చన్న,ఖానాపూర్,కడెం మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





**కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత**

ఎగువన భారీగా వర్షాలు కురుస్తుండడంతో అధికారులు శనివారం సాయంత్రం కడెం ప్రాజెక్టు మూడు వరద గేట్లను ఎత్తారు ఎగువ ప్రాంతం నుండి 15338 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తి దిగువకు 14359 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలియజేశారు.ప్రస్తుతం ప్రాజెక్టు నీటి మట్టం 690.875/700 వద్ద ఉన్నట్టు అధికారులు తెలియజేశారు.

## ఆహారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/నిజాంసాగర్: జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదివారం బిచ్కుంద మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన హ్యూమానిటి వెల్ఫేర్ ఫౌండేషన్ బాన్సువాడ, బిచ్కుంద వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీక్లీ ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం చేయడం ఎంతో హర్షనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామపెద్దలు, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## బోనం ఎత్తిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణంలో ఆదివారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, గౌడ కులస్తుల ఆహ్వానం మేరకు బోనాల కార్యక్రమంలో పాల్గొని బోనం ఎత్తుకొని అనంతరం ఎల్లమ్మ తల్లి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం నాయకులతో కలిసిప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంతటి అన్నయ్య, మినుపాల ప్రకాష్ రావు, కార్యకర్తలు గౌడ సంఘం సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలి



ప్రజాపక్షం/జమ్మికుంట: భారీ వర్షాలకు నీట మునిగి దెబ్బతిన్న పత్తి, మొక్కజొన్న పంటలకు నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము డిమాండ్ చేశారు. మూడు రోజుల నుంచి కరీంనగర్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షానికి జిల్లా వ్యాప్తంగా పత్తి, మొక్కజొన్న పంటలు నీటిలో మునిగి దెబ్బతిన్నాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ అధికారులతో పంటలను పరిశీలించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఒగులాపూర్ వరద ఉధృతితో ప్రయాణికుల జాగ్రత్త




ప్రజాపక్షం/చిగురుమామిడి: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చిగురుమామిడి మండల పరిధిలోని ఒగులాపూర్ వంతెన వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున కోహెడకు వెళ్లే ప్రయాణికులు ద్విచక్రవాహనదారులు, ఫోర్‌వీలర్స్, ట్రాక్టర్లు, తదితర వాహనదారులు ఇతర మార్గాల ద్వారా వెళ్లాలని చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ ఆదివారం తెలిపారు. వర్షాకాలంలో కరెంటు స్థంబాల ద్వారా విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇనుప స్థంబాలను, సిమెంట్ స్థంబాలను పట్టుకోరాదని, చెట్ల కింద వాహనాలు నిలుపరాదని, ఇంటిపైన బట్టలు ఆరవేసేటప్పుడు కరెంటు వైర్లను చూసుకుని బట్టలు ఆరవేసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల ప్రాంతాలలో లోతట్టున్న వరద నీటిలోకి వెళ్లరాదని పేర్కొన్నారు. ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు పాటించడం ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని తెలియజేశారు.

## సాయిబాబా ఆలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సాయిబాబా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ షిర్డి సాయిబాబా ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు మెట్‌పల్లికి చెందిన శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని కోలాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమంత రావుతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి లక్ష్మణ్ కుమార్‌ను శాలువాతో సన్మానించారు.

## సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు



ప్రజాపక్షం/ఇల్లందకుంట: ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని ఆదివారం రాజ్యసభ సభ్యుడు హెటరో డ్రగ్స్ అండ్ ఫార్మసీ చైర్మన్ బండి పార్థసారధి రెడ్డి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గతంలో వీరు దేవాలయం సాలహారం రాజగోపురం దేవాలయంలోపల గ్రానైట్ వేయించుటకు గాను రూ.3 కోట్ల నిధులతో పనిచేయించినట్లు తెలిపారు. ప్రస్తుతం దేవాలయానికి అవసరమైన భక్తుల వసతి గృహాలు, ఇతర పనులను చేయించుటకు గాను సంసిద్ధతను వ్యక్తం చేశారు. త్వరలో దేవాలయానికి వసతి గదులు ఇతర పులు నిమిత్తం నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు కందుల సుధాకర్ తెలిపారు.

## నన్నుతీసుకోండి..చెల్లుబాటులో ఉన్నాను!!

* పదినాణేలతో వ్యాపారులకు ఇబ్బందులు



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: రిజర్వు బ్యాంకు ముద్రించిన పది రూపాయల నాణేలు తీసుకోకపోతే ఫిర్యాదు చెయ్యవచ్చని ఆర్‌బీఐ క్లారిటి ఇచ్చినా వినియోగదారులు లెక్కచేయడం లేదు. నన్నుతీసుకోండి నేను చెలామణిలో ఉన్నానని పది రూపాయల సిక్కా చెబుతోంది.చలామణిలో ఉంటే చిల్లర సమస్య తగ్గుతుంది.ప్రజలు గందరగోళానికి గురవ్వద్దని వ్యాపారులు చెబుతున్నారు. నాణేలు చలామణిలో ఉండటం వలన సమస్య తగ్గుతుందని నిపుణులు అంటున్నారు. బ్యాంకులలో నాణేలు ఇచ్చి నగదుగా జమచేసుకోవచ్చని అంటున్నారు.నాణేలు తీసుకోక పోవడం వలనే చిల్లర సమస్యలు తలెత్తుతున్నాయని వ్యాపారస్థులు అంటున్నారు.

ఈ సమస్య పెద్ద తలనొప్పిగా మారిందని పేర్కొన్నారు.పదిరూపాయల సిక్కా తీసుకోకపోతే నేరంగా పరిగణించవచ్చని కోర్టు మొట్టికాయ వేసినా కొంతమంది వ్యక్తులు లెక్కచేయక పోవడంతో వ్యాపారస్థులు ఆవేదన చెందుతున్నారు. పదిరూపాయల సిక్కా తీసుకోకపోతే ఆర్థిక నేరంగా పరిగణించవచ్చు. తప్పుడు వదంతులు నమ్మకుండా ఇవ్వడం, తీసుకోవడం జరగాలని రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా కోరుతోంది. కొంత మంది తీసుకోకపోవడం వలన ఆర్థిక సమస్యలు నెలకొంటున్నాయి.వేల కోట్లు సరఫరా నిలకడగా ఉండటంతో ఆర్థికంగా చిల్లర సమస్యకు మూలకారణమగుతుంది.పది రూపాయల నాణేం స్వీకరించకపోతే 2011 సెక్షన్ 6(1) క్రింద నేరంగా పరిగణించవచ్చని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు యువకులు ముందుకెళ్లాలి



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి: అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువకులు ముందుకెళ్లాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.ఆదివారం రోజున ఉదయం స్థానిక పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని R.K గార్డెన్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన తదుపరి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం సభ్యులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.ఆల్ ఇండియా అందేద్కర్ యువజన సంఘం నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ఒక ఆశయం కోసం మంచి ఆలోచన విధానంతో ముందుకు పోవాలని, 75 సంవత్సరాల భారత స్వాతంత్ర చరిత్రలో ఆనాడు స్వాతంత్రం వచ్చిన తరువాత అంబేద్కర్ గారు గొప్ప గొప్ప మేధావులతో కలిసి భారత రాజ్యాంగాన్ని రాయడం జరిగిందని అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఒక మతానికో, కులానికో కాకుండా ఈ దేశం నాది ఈ దేశ ప్రజలందరూ నా వాళ్ళు అని దృష్టిలో ఉంచుకొని ,ఈ దేశ ప్రజాస్వామ్యం గొప్పగా వర్ధిల్లాలని అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం ద్వారా ఎంతోమంది ప్రధాన మంత్రులుగా, చాలా పార్టీలు అధికారంలోకి వచ్చాయి, ఎంతోమంది రాష్ట్రపతులు వచ్చారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రన్ని సాధించుకున్నాం అంటే అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం కూడా ఒక కారణం అని అలాగే ఇంజనీరింగ్, పీజీలు చదువుకోని ఉద్యోగల కోసం ఎదురుచూస్తున్న అట్టడుగు వర్గాల విద్యార్థుల కోసం ఆల్ ఇండియా యువజన సంఘం ద్వారా ఒక్క స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమన్ని ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు మీ సంఘం ద్వారా చేయూత కలిపించాలని కోరారు. కుల, మత, వర్గ, వర్ణ భేదాలు లేకుండా తాము ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## సింగరేణిని దోచుకోవటానికి ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజారత్నం



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : సింగరేణిని ఆర్థికంగా దోచుకోవడానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి విధానాన్ని విడనాడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజారత్నం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం సింగరేణిని ఆర్థికంగా దోచుకొన్న దానికి ప్రతిఫలంగా కార్మికులు ఎన్నికల్లో బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే దారిలో వెళ్తూ సింగరేణిని ఆర్థికంగా దోచుకోవడానికి తెరలేపిందని ఆయన విమర్శించారు.దానిలో భాగంగానే శనివారం రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పేరుతో సింగరేణి సొమ్మును దోచిపెట్టడానికి కొత్త పథకాన్ని తీసుకొచ్చిందని ఆయన అన్నారు. సింగరేణి సొమ్ము ప్రభుత్వం వాడుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. సింగరేణి అధికారులు వాళ్ల ప్రాబల్యం కోసం సింగరేణి ధనాన్ని అధికారం లో ఉన్న ప్రభుత్వానికి దోచి పెడుతున్నారని ఆయన ఆరోపించారు. సింగరేణి కి చెందిన కోట్లాది రూపాయలు డి.ఎం.ఎఫ్.టి , సి.ఎస్.ఆర్ స్కీం ల పేరు మీద రాష్ట్ర ప్రభుత్వ పథకాల కు సింగరేణి యాజమాన్యం నిధులు మళ్ళిస్తుందని ఆయన అన్నారు. కార్మికులు కష్టపడి సంపాదించిన సొమ్మును ప్రభుత్వాలకు ధారా దత్తం చేస్తూ సింగరేణి కార్మికుల కనీస అవసరాలు కూడా తీర్చని యాజమాన్యం చర్యలను గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ గా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సింగరేణికి ప్రభుత్వం నుంచి రావలసిన 29 వేల కోట్ల బకాయిలను తీసుకురావాలని మరియు లాభాల్లో 35% వాట వెంటనే కార్మికులకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని ఎంఎల్ఏ నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం 12 మంది లబ్దిదారులకు ఎంఎల్ఏ పాల్వాయి హరీష్‌బాబు రూ. 5 లక్షల విలువ గల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ చాలా పకడ్బందీగా, ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా, పారదర్శకంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని లబ్దిరులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే వంద మందికి పైగా లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న వారు తమ వైద్య ఖర్చుల బిల్లలను నేరుగా తమకు ఇస్తే సరిపోతుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు క్వశ్చన్ అవర్, జీరో అవర్, వివిధ పద్దులపై చర్చల సందర్భంగా లేవనెత్తడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, మాజీ ఎంపిటిసిలు గణపతి, తిరుపతి, భిక్షపతి, గజ్జి ప్రసాద్, భగవంత్, కిరణ్, రాజు, సుమన్, బాబురావు, శ్రీను, పాల్గొన్నారు.

## భారీ వర్షానికి ఇంటి గోడపై నేలకొరిగిన చెట్టు: తప్పిన ప్రమాదం



ప్రజాపక్షం/రామగిరి: పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్యాల గ్రామంలో ఆదివారం భారీ వర్షానికి,గాలికి చెట్టు ఇంటి గోడ పై పడటంతో గోడలు పూర్తిగాకూలిపోయాయి.గ్రామంలోని సుందిళ్ల లక్ష్మి కి చెందిన ఇంటి గోడ పై భారీ చెట్టు పడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.కొద్దిసేపు ముందే అందులో ఇంటివారు వెళ్లి రావడం జరిగింది. వారు ఇంట్లోకి వచ్చిన కొద్దిసేపట్లోనే చెట్టు గోడ పై పడటంతో గోడ పూర్తిగా ధ్వంసం అయ్యింది. క్షణాల్లోనే చెట్టు పడడంతో ఎటువంటి ప్రాణనాష్టం జరగకపోవడంతో ఇంటి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. కూలిన గోడలను తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు పరిశీలించారు. అలాగే భారీ వర్షాల వల్ల జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ స్తంభాలను గాని ముట్టకూడదని పాత ఇండ్లలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## ప్రజా పాలన దరఖాస్తులకు మోక్షం లభించేనా...



ప్రజాపక్షం/ఎండపల్లి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఎంపికకు ప్రజాపాలన పేరుతో గత ఏడాది డిసెంబర్ నెల 28 నుండి ఈ ఏడాది జనవరి 6 వరకు గ్రామ సభల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను గ్రామసభల్లో అధికారులు దరఖాస్తులు తీసుకుని, దరఖాస్తులకు అధికారులు రసీదు కూడా ఇచ్చారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా, ప్రజా పాలనలో ఆరు గ్యారంటీల పథకాలకు అవసరమైన విధంగా ప్రజలు వాటికి సంబంధించిన వివరాలను దరఖాస్తులో పొందుపర్చారు. అర్హులైన లబ్దిదారుల కోసం ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న సమయంలో దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అందడం లేదనే వాదన ఉంది. మండలంలో చాలా వరకు వంట గ్యాస్, గృహజ్యోతికి సంబంధించిన జీరో విద్యుత్ బిల్లులు రావడం లేదని వంట గ్యాస్‌కు సంబంధించిన, ఆప్ నమోదులో కూడా తప్పులు నమోదు కావడం చేత కొంత మంది అర్హులు 500 గ్యాస్ కోల్పోతున్నామని మదన పడుతున్నారు. మండల కార్యాలయాలకు వెళ్లి విచారణ చేయగా త్వరలోనే సవరణకు ఆప్షన్ వస్తుందని చెప్పడం కొసమెరుపు. ప్రజా పాలనలో దరఖాస్తు సమర్పించిన కొంత మంది వారి డాటా కనిపించడం లేదని వాపోతున్నారు. ప్రజా పాలనకు సంబంధించి అంతర్జాలంలో వివరాలు కనిపించకపోవడంతో రశీదులు చూపిస్తూ, ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక మనో వేదనకు గురవుతున్నారు. అయితే డాటా ఎంట్రీ తప్పిదాల వల్ల కొంత మంది అర్హులు, మహాలక్ష్మి లో భాగం అయిన వంట గ్యాస్, గృహజ్యోతి, పథకాలు కొరకు దరఖాస్తు చేసుకున్నా దరఖాస్తు ఫారాలు ఎంట్రీ చేసేటప్పుడే కంప్యూటర్ ఆపరేటర్‌ల నిర్లక్ష్యం కారణంగా పథకాలు కోల్పోయామని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రజా పాలన దరఖాస్తులో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుని అర్హులైన లబ్దిదారులకు ఆరు గ్యారంటీలు అందించేలా చర్యలు చేపట్టాలని, దరఖాస్తు చేసుకున్న డాటా అందుబాటులో లేని వారికి మళ్లీ అవకాశం కల్పించాలని, ఇది వరకే చేసుకున్న వారికి సవరణకు అవకాశం కల్పించి, పథకాలను అర్హులైన వారందరికి అందించి ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## లోయలో పడ్డ కారు..ముగ్గురిని రక్షించిన పోలీసులు..

అభినందించిన మంత్రి,ఎస్పీ



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : శనివారం అర్ధ రాత్రి 2 గంటల సమయంలో హైదరాబాద్ నుండి నాగపూర్ కి వెళ్తున్న కారు మహబూబ్ ఘాట్ లో పొగ మంచు ఎక్కువై ఘాట్ పై రోడ్డు కనిపించకపోవడం నిద్ర మత్తు రావడం,అదుపు తప్పి లోయలో పడిపోయింది.డయల్ 100 ద్వారా నిర్మల్ కంట్రోల్ రూంకి సమాచారం రావడంతో,వెంటనే అప్రమత్తమైన నిర్మల్ డి.సిఆర్.బి ఇన్స్పెక్టర్ గోపినాథ్,సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ ఇద్దరు వెళ్లే సరికి లోయలో పడిన కారు ను గుర్తించి వెంటనే కాపాడారు.కారులో ఉన్న రాధాకృష్ణ,ఆయన భార్య,కుమారుడిని,ముగ్గురిని కాపాడి స్వల్ప గాయాలు కావడంతో హుటాహుటిన నిర్మల్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు.క్షతగాత్రులను హైదరాబాద్ సరూర్ నగర్‌కు చెందిన వారుగా గుర్తించారు.ఇన్‌స్పెక్టర్ గోపినాథ్,సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ పోలీసు సిబ్బందిని నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల అభినందించారు.జిల్లాలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అన్ని ప్రాంతాఈలు జలమాయమయ్యాయి.ప్రధాన రహదారులకు రాకపోకలు తీవ్ర ఇబ్బందులు కొనసాగుతున్నాయి.కావున వాహనాలు కూడా మధ్యలో హోటల్ వద్ద నిలుపుకొని రెస్ట్ తీసుకోవాలని అన్నారు. జిల్లా ఇంచార్జ్ మంతి సీతక్క పోలీసుల చాకచక్యాన్ని, పనితీరును గురించి వారిని అభినందించారు.



## ప్రశ్నించే తత్వం ఉన్నవారే కవి

ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న




ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ప్రశ్నవేయకుంటే కవి కాలేడని ప్రశ్నించే తత్వం ఉన్న వాడే నిజమైన కవి అని వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. ఆదివారం టీఎన్‌జీఓస్ భవన్‌లో సిర్ప లింగం అధ్యక్షతన నిర్వహించిన దాశరథి కృష్ణమాచార్యుల 99వ జయంతి సందర్భంగా దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ తెలంగాణ వాగ్గేయకారుడు గోరేటి వెంకన్న మాట్లాడుతూ ఏ మత గ్రంథాల్లో లేని మానవత విషయాలను కవితల రూపంలో చెప్పిన మహాకవి దాశరథి అన్నారు. పద్యాన్ని చాలా గొప్పగా రాసిన కవి దాశరథి అని, అద్భుతమైన భావకవి దాశరథి అని గుర్తు చేశారు.

వ్యవహారిక సత్యాన్ని తన రచనల రూపంలో చెప్పిన దాశరథి మానవీయ సమాజాన్ని స్వప్నించి రచనలు చేసిన దాశరథి అందరికీ ఆదర్శనీయుడని కవుల నుంచి పసిపాప నవ్వులాంటి కవిత్వం రావలని, కవి, శ్రమజీవుల పక్షాన ఉండాలని, ప్రజల పక్షాన నిలువాలన్నారు. మనుషుల్లో వివేకం నశిస్తుందని, క్రూరత్వం పెరుగుతుందని సమాజానికి ఇది మంచిది కాదని వివేకావంతులు సైతం ఆత్మహత్యలు చేసుకునే దయనీయ పరిస్థితి నెలకన్నదని కొందరు లాభాపేక్షతో అన్ని కల్తీ చేస్తున్నారని కవులు ప్రశ్నించినప్పుడు కవులుగా మారుతారని, ప్రశ్నించని కవి ఎన్నడూ పూర్తిస్థాయి కవిగా మారలేదన్నారు. కవులు, రచయితలు ప్రజల కోసం 10 నిమిషాలు కేటాయించి వారి కష్టాలను రాస్తే దాశరథికి నిజమైన నివాళి అదే అన్నారు. దాశరథి కృష్ణమాచార్యులు జిల్లా జైలులో గోడలపై తెలంగాణ కోటి రతనాల వీణా అని బొగ్గుతో రాసి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని గుర్తు చేశారు. కార్యక్రమంలో దారం గంగాధర్, మాడవేడి ఆంజనేయులు, సాయిబాబు, గంగాధర్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT BHUPALPALLY
H.M.O.P.NO. 04 OF 2024
Between:
Mesineni @ Bogelli Swapna ... Petitioner
And
Mesineni Venugopal Rao ... Respondent
To
Mesineni Venugopal Rao, S/o.Rajeshwar Rao, Age : 38 years, Occu; Agriculture, R/o.H.No.1-101, Brahmanapally village, Mahadevpur Mandal of Jayashankar Bhupalpally
NOTICE
Please take notice that the above named petitioner had filed the above H.M.O.P. against you for grant of divorce by dissolving the marriage Dt : 20-5-2013, which has been coming for your appearing, and finally posted on 01-08-2024 at 10.30 AM before the above said court, as such you got appear either in person or advocate failing which the matter will be decided in your absence.
BY ORDER OF THE COURT
BHUKYA RAMESH NAYAK
ARELLY VENKATA SWAMY
ADVOCATES
BHUPALPALLY
Cell : 9704598150

# ‘పెదవాగు’కు గండి దురదృష్టకరం

## బాధితులందరినీ ఆదుకుంటాం మంత్రి తుమ్మల

### పునర్‌నిర్మాణ పనుల ప్రతిపాదనకు అధికారులకు ఆదేశం





**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** రైతాంగానికి ఉపయోగంగా ఉన్న పెదవాగు ప్రాజెక్టుకు గండి పడటం దురదృష్టకరమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మూడురోజుల క్రితం భారీ వర్షాల ఉధృతికి గండిపడిన పెదవాగు ప్రాజెక్టును ఆదివారం పరిశీలించారు. పంటపొలాల్లో వేసిన ఇసుక మేటలను పరిశీలించి, బాధితులను పరామర్శించారు. 2600 ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందించే పెదవాగు ప్రాజెక్టును మంత్రిగా తానువచ్చాక కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు సైతం కుడి, ఎడమ కాల్వలను ఆధునికరించి మరో 14వేలఎకరాలకు సాగునీరు అందించటం జరిగిందని, ఫిల్టర్‌బెడ్ ద్వారా మరో 40గ్రామాలకు తాగునీరు అందించటంతో పాటు ఈ ప్రాంతం పచ్చని పంటలతో విరాజిల్లే ప్రాజెక్టుకు గండిపడటం బాధాకరమన్నారు. వరదల్లో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్న కలెక్టర్, ఎస్‌పి, ఐటిడిఎ పిఓలను మంత్రి అభినందించారు. వరదల్లో చిక్కుకున్న 31మందిని రెండురాష్ట్రాల ప్రభుత్వాలతో మాట్లాడుతూ సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలను మంత్రి అభినందించారు. అనంతరం బచ్చువారిగూడెం మహిళ డిగ్రీ కళాశాలలో అన్ని శాఖల అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టుకు గండిపడటంతో తెలంగాణలోనే కాకుండా ఆంధ్రాలో కూడా భారీగా నష్టం జరిగిందని, మూగజీవాలకు నష్టం వాటిల్లడంతో పాటు కొన్ని గ్రామాల్లో వరద నీటికి ఇళ్లు కొట్టుకుపోవటం బాధ కలిగిస్తుందన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనులకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. వచ్చే ఏడాది నాటికి ప్రాజెక్టు నిర్మాణం చేసే విధంగా సిఎం దృష్టికి తీసుకెళ్లి రెండు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పూర్తిచేస్తామన్నారు. వరదలతో నష్టపోయిన వారందరినీ ఆదుకుంటామన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రాజెక్టుకు గండి పడిందని, ముందుగానే చర్యలు చేపట్టి ఉంటే నష్టం జరగకపోయేదని మంత్రికి బాధితులు విన్నవించుకున్నారు. దీంతో నీటిపారుదలశాఖ అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు వారి దీన పరిస్థితులను ఈ ప్రాంతం సుపరిచితులైన మంత్రి తుమ్మల ముందు వెళ్లబుచ్చుకుని అందరికీ పరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఏ ఒక్కరికి నష్టం జరుగకుండా సమగ్రంగా సర్వే నిర్వహించాలని తుమ్మల అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ వినత్, ఎస్‌పి రోహిత్ రాజ్, ఐటిడిఎ పిఓలు, నీటిపారుదలశాఖ, అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మగాని ప్రభాకర్



**ప్రజాపక్షం/సూర్యాపేట :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయం ధర్మభిక్షం భవన్‌లో జరిగిన పట్టణ కౌన్సిల్ సమావేశానికి జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లుతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వరంగ సంస్థలను నీర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్ర విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేయాలన్నారు. పట్టణంలో బలమైన ప్రజాసంఘాలను నిర్మించుకొని ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులను కోరారు. సమావేశంలో మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, రాష్ట్ర సమితి సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దీకొండ శ్రీను, గుగులోతు రాజారాం నాయక్, చిన్న సైదులు, కృష్ణ, సారెడ్డి వెంకట్ రెడ్డి, సురేందర్, హరి, శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి పరిరక్షణకు పోరాటాలు

### ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు అప్పారావు



**ప్రజాపక్షం/కోదాడ :** ఆర్‌టిసి సంస్థ పరిరక్షణకు కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడ ఎంప్లాయీస్ యూనియన్ కోదాడ డిపో యూనియన్ సమావేశం పట్టణంలోని ఎఐటియుసి కార్యాలయంలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ఆర్‌టిసి తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. అధికారులు, వ్యక్తులు మారుతున్నారే కానీ వ్యవస్థలను పటిష్టం చేసే బాధ్యత ఏ ఒక్కరు తీసుకోవడం లేదని ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆర్‌టిసి రక్షణకు నడుం కట్టి పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. సమావేశంలో ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్‌రెడ్డి, డిపో ఎంప్లాయీస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటయ్య, రాజు, యూనియన్ డిపో అధ్యక్ష, కార్యదర్శులు జివి స్వామి, ఎల్.రాజశేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్, శ్రీనివాస్, హరి, సుజాత, రంగమ్మ, భవాని, రిటైర్డ్ ఉద్యోగులు షేక్ మీరా, ఎం.ఉపేందర్, ఎండి బేగ్ పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలెప్పుడు?

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్



**ప్రజాపక్షం/నస్పూర్ :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీల అమలెప్పుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం సిపిఐ నస్పూర్ మండల సమావేశం సిసిసిలోని నర్సయ్య భవన్‌లో మండల సహాయ కార్యదర్శి లింగం రవి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలు కావస్తున్న ఇచ్చినటువంటి హామీలు అమలు చేయడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలరు. సిపిఐ నస్పూర్ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఆగస్టు 4న నర్సయ్య భవన్‌లో నిర్వహించడం జరుగుతుందని, దీనికి అన్ని శాఖల సమావేశాలు ఏర్పరచుకొని నూతన శాఖల పునరుద్ధరణ నిర్వహించుకుని స్థానిక సమస్యలపై భవిష్యత్తు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 10 సిపిఐ జిల్లా నిర్మాణ మహాసభలు మంచిర్యాలలో జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాస్, కారుకూరి నగేష్, రేగుంట చంద్రశేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిరియాల రాజేశ్వరావు, కొట్టే కిషన్‌రావు, మొగిలి లక్ష్మణ్, మర్రి సందీప్ పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్‌లో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

### ఎన్‌ఎచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్‌ఖన్నా



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి :** జాతీయ ఆరోగ్య మిషన్ లో పనిచేస్తున్న సిబ్బందిని షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, ఆదివారం ఆసిఫాబాద్‌లోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో జిల్లా మహాసభ ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ అధ్యక్షత జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు సవరించి పెంచకుండా గత ప్రభుత్వంలాగానే దాట వేస్తుందన్నారు. నాలుగవ తరగతి సిబ్బందికి రూ.26,000 వేతనం ఇవ్వాలన్నారు. జూలై 24 నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీని ముట్టడించాలని, సమస్యల పరిష్కారానికి ఇందిరా పార్కు వద్ద ధర్నాలు నిర్వహించి మంత్రులకు, అధికారులకు మెమోరాండాలు ఇవ్వాలని నిర్ణయించటం జరిగిందని తెలిపారు. సమావేశంలో సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్, రాష్ట్ర నాయకులు కొంద్ర లత, ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, ఉపాధ్యక్షుడు మధుకర్, నాయకులు చిరంజీవి, వినోద్, స్రవంతి, ముస్తక్, శ్రీనివాస్, గోపి కృష్ణ, సాయిలత, మృదుల్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి, కొత్తగూడానికి సీతారామ ప్రాజెక్టు నీరు





### సిఎం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే కూనంనేని

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కూడా వచ్చేలా ముఖ్యమంత్రిని కలిసి వివరిస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు జిల్లాకు కూడా కేటాయించాలని రాజకీయపార్టీలు, రైతు, కుల సంఘాలతో కలిసి ఆదివారం ఇల్లెందులోని రాందేవ్ బాబా మందిరంలో రైతు సంఘం రాష్ట్రనాయకులు ఏపూరి బ్రహ్మం అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు రిడిజైన్ ద్వారా జిల్లాలోని అన్నిప్రాంతాల వ్యవసాయ భూములకు, మహబూబాబాద్ జిల్లాలోని నాలుగు మండలాలకు నీళ్లు వచ్చేలా సిఎంతో చర్చించానని, దీనిపై అఖిలపక్షంతో మాట్లాడేందుకు సమయాన్ని కోరనున్నట్లు తెలిపారు. అసెంబ్లీలో దీనిపై చర్చిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేందుకు ఈ జిల్లా ప్రజలు ఓట్లేసి గెలిపించారని, ఈ జిల్లా రైతుల పట్ల ఆలోచనల చేయాలని, సాగునీరు అందించాల్సిన గురుతర బాధ్యత కాంగ్రెస్‌దే అన్నారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా, మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండగాల రాజేంధర్, సిపిఎం నాయకులు కాసాని ఐలయ్య, అన్నవరపు కనకయ్య, మాస్‌లైన్ నాయకులు చిన్న చంద్రన్న, చంద్ర అరుణ మాట్లాడారు. సమావేశంలో శంకర్, నబి, ఉపేందర్, రాజు, వెంకన్న, నాగయ్య, ఐలయ్య, లక్ష్మీనారాయణ, నజీర్, రాంసింగ్, రామ్ చంద్, యాకూబ్ వలి, కిరణ్ పాల్గొన్నారు.

### సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యులు పాత్ర కీలకం

**లక్ష్మీ దేవిపల్లి :** సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర ప్రముఖమైందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు., లక్ష్మీ దేవిపల్లి మండల పరిధిలోని దారా ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార సభకు ఎమ్మెల్యే కూనంనేని ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. వివిధ రంగాల్లో స్థిరపడిన ఆర్యవైశ్యులు తమ వ్యాపారాలకు పరిమితం కాకుండా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్యవైశ్య పేదలతో పాటు ఇతర వర్గాల పేదలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ తోడ్పాటునందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మినారాయణ, జిల్లా అధ్యక్షులు దారా రమేష్, నాయకులు దోసపాటి వెంకటేశ్వరరావు, శారద, విజయ్‌భాస్కర్, రామలింగం, చంద్రగిరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులను ఆదుకోవాలి

### సిపిఐ ఎపి రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** పెదవాగు ప్రాజెక్టు బాధితులను ఆదుకోవాలని సిపిఐ ఎపి రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం గుమ్మడివల్లిలోని పెదవాగు ప్రాజెక్టును ఆయన పరిశీలించారు. అనంతరం బాధితులను పరామర్శించారు. వరదలతో ప్రాజెక్టు గండి పడటంతో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇవ్వాలని, ఇసుక మేటలు పెట్టిన పొలాలకు రూ.50వేలు, ఇళ్లు నష్టపోయిన బాధితులకు మెట్ట ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, వర్షాలు తగ్గే వరకు నిరాశ్రయులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలతోపాటు భోజనవసతి కల్పించాలన్నారు. ముంపు గురైన కుటుంబాలకు రూ.15వేలు జీవన భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. వరద ఉధృతికి పాడైపోయిన రోడ్లు మరమ్మత్తుల చేసి రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. వరద తాకిడికి గురై ఇళ్లను వదలి వెళ్లిపోయిన ప్రభుత్వ ఆవాస కేంద్రాల్లో ఉన్న అల్లూరి నగర్, కుమ్మరిగూడెం, మేడిపల్లి తదితర గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు అక్కినేని వనజ, దేగ ప్రభాకర్, కృష్ణచైతన్య, దారయ్య, బాడిస రాము, వెంకటచారి, గనెన్న రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కౌలు రైతులకు రైతు భరోసా

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం అనుమలలింగయ్యభవన్‌లో రైతు సంఘం మండల కౌన్సిల్ సమావేశం జక్కుల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగం అప్పుల ఊబిలోకి పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం 14 రకాల పంటలకు నామమాత్రపు ధరలను పెంచడం వలన రైతులకు ఉపయోగం లేదని, పార్లమెంట్‌లో చట్టాన్ని ఆమోదింప చేయాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే రైతు రుణవిముక్తి పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర వ్యవసాయ కమిషనర్, ప్రధాని నరేంద్రమోదీ లిఖితపూర్వకంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కౌలు రైతు సంఘం కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు యల్లావుల రమేష్, మండల కన్వీనర్ కందుల వెంకటేశ్వర్లు, పొనుగుపాటి వాసుదేవరావు, జక్కుల శ్రీనివాస్, జడ వెంకన్న, భట్టు శ్రీను, లింగయ్య, సుందరయ్య, శ్యాంసన్, బత్తిని మల్లయ్య, కుడితొట్టి స్వామి, రామిశెట్టి అంజయ్య, మీసాల వెంకటేశ్వర్లు, చిరుమామిళ్ల పద్మావతి, గరిణె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిని ఆర్థికంగా దోచేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎఐటియుసి నాయకులు ఆరోపణ



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థను ఆర్థికంగా దోపిడీ చేయడానికి కాంగ్రెస్‌ప్ర భుత్వం ప్రయత్నాలు చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి డిప్యూటీ ప్రధానకార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా ఆరోపించారు.ఆదివారం స్థానికంగా జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు సింగరేణి కార్మికులు తమ ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా బొగ్గు ఉత్పత్తి చేసి సంస్థను లాభాల్లో ఉంచితే, రాష్ట్రప్రభుత్వం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పేరుతో సింగరేణి సొమ్మును దోచిపెడుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పథకం పేరు రాజీవ్‌గాంధీ అని ప్రకటించింది, సొమ్ము మాత్రం సింగరేణిదా అని ప్రశ్నించారు..? సింగరేణి అధికారులు వాళ్ల ప్రాబల్యం కోసం ప్రభుత్వం వద్ద మెప్పు పొందడానికి సింగరేణి ధనాన్ని ప్రభుత్వానికి దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులకు సింగరేణి సంస్థకు రావల్సిన బకాయిలను తీసుకువచ్చే విధంగా ప్రయత్నాలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా సంస్థకు వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించి కార్మికులకు 35శాతం లాభాలల వాటాను చెల్లించాలన్నారు. కార్యక్రమంలో కొట్టే కిషన్ రావు, మోతుకూరి కొమురయ్య, సంతప్, ప్రసాద్‌రెడ్డి అఫ్రోజ్ ఖాన్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యలపై బిజెపి మాట్లాడడం హాస్యాస్పదం

### సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** ప్రభుత్వంరంగ సంస్థలను ప్రైవేట్ రంగానికి అప్పగిస్తూ లక్షలాది మంది ఉద్యోగులను నిరుద్యోగులుగా మార్చిన బిజెపి రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో సిపిఐ మండల నిర్మాణ మహాసభ జరిగింది. సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణాలో నిరుద్యోగం పెరిగిందని, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నారని, వారు పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఇండ్ల స్థలాల మంజూరు, రేషన్‌కార్డు మంజూరు, పెన్షన్ల పెంపు వంటి హామీలను అమలు పరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మహమ్మద్ సయిద్, బంటు రాజేశ్వరి, దాసర్ల దుర్గమ్మ, ఎర్రబోతు పద్మ, ఎస్‌కె.షమీం, రేణుక, రహీమ, సుజాత, రామలింగం, యాదగిరి, భిక్షం, వల్లంపట్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్‌లో చర్చించాలి (మొదటి పేజీ తరువాయి)

తీవ్రతరం చేయడానికి పార్లమెంట్ లోపల బయట రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలవాలని పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పశ్యపద్మ, శంకర్ ప్రసాద్, శోభన్‌లు కోరారు. ఢిల్లీ ఐదు సరిహద్దులను మూసివేసి 13 నెలల పాటు రైతులు చారిత్రాత్మక పోరాటం కొనసాగించి, పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం కావాలని, రుణమాఫీ చట్టం కావాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించాలని నాడు కేంద్ర పాలకులను డిమాండ్ చేశారని గుర్తుచేశారు. 758 మంది ఉద్యమకాలంలో చనిపోయారన్నారు. ఎండ, వాన, చలిలలో పోలీసుల లాఠీ చార్జ్‌లకు ఎదురొడ్డి నిలబడి రైతుల పోరాటం చేశారన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో 63 సీట్లలో పాలక పార్టీ అభ్యర్థులను ఓడించటంలో రైతు కార్మిక కష్టజీవుల ప్రయత్నం విజయవంతమైందన్నారు. మెజారిటీ తగ్గిన ఇతరుల సహాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఎన్‌డిఏ పాలకులు ఇటీవల పంటలకు మద్దతు ధరలను నామమాత్రంగా ప్రకటించారన్నారు. రైతులకు ఈ ధరలు ఏ మాత్రం లాభదాయకం కాదన్నారు. జూలై 23వ తేదీ నుంచి జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం, రైతు రుణమాఫీ చట్టాన్ని సాధించటానికి రాజకీయ సంకల్పంతో పార్లమెంట్‌లో చర్చించాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు విజ్ఞప్తి చేశారు.

## అనుమానం పెనుభూతం...

(మొదటి పేజీ తరువాయి)

చోటుచేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. బోయిన్‌పల్లిలో నివాసముంటున్న స్వప్న, గణేష్‌లు దంపతులు. వీరికి పది నెలల కుమార్తె నక్షత్ర సంతానం. డ్రైవర్‌గా పనిచేస్తున్న గణేష్ భార్యపై అనుమానం పెంచుకున్నాడు. ఈ విషయంలో కొంత కాలంగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఆదివారం తెల్లవారు జామున గణేష్ తన భార్య స్వప్న, కుమార్తె నక్షత్రలను గొంతు నులిమి చంపాడు. ఆ తరువాత పోలీసులకు ఫోన్ చేసి తాను తన భార్య, కుమార్తెలను చంపేశానని చెప్పాడు. ఆ తరువాత అల్వాల్ రైల్వే ట్రాక్‌పైకి వెళ్లి తాను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నాడు.

## వైభవంగా లష్కర్ బోనాలు

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. భక్తులకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసిన అధికారులు తోపులాటాలు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలను తీసుకున్నారు. 1500 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. మహంకాళి పోలీసు స్టేషన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ద్వారా తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు మహిళల భద్రత కోసం షీ టీమ్స్‌లను రంగంలోకి దించారు. బోనాల ఉత్సవాలలో భాగంగా ఆలయ ఆవరణలో పోతరాజులు విన్యాసాలు, శివసత్తుల నృత్యాలు, తెట్టెల్లు, ఫలహార బండ్ల ఊరేగింపులు భక్తులను ఆకట్టుకున్నాయి. నేడు రంగం, అనంతరం జాతర ఉత్సవాలు జరగనున్నాయి. సాయంత్రం అంబారీపై ఉజ్జయిని అమ్మవారిని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించనున్నారు.

**అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన ముఖ్యమంత్రి**

లష్కర్ బోనాల ఉత్సవాల సందర్భంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సిఎం అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిఎంకు పూర్ణ కుంభంతో స్వాగతంప లికిన ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చరణలతో అమ్మవారి అశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. అంతకు ముందు రవాణా, బిసి, సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఇంఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీసమేతంగా అమ్మవారికి తొలి బంగారు బోనం, పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. అదేవిధంగా పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉజ్జయిని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, పలువురు ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలు, ప్రముఖులతో పాటు దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, హైదరాబాద్ నగర కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు, డిప్యూటీ కమిషనర్ బాలాజీ, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సకాలంలో మంచివర్షాలు పడి వ్యవసాయం, రైతులను, ప్రజలందరికీ ఎలాంటి సమస్య తలెత్తకుండా అందరూ బాగుండాలని అమ్మవారి ప్రార్థించుకున్నామని, అమ్మవారి ఆశీస్సులు కూడా ప్రజలందరి మీద ఉండాలని కోరుకున్నానని చెప్పారు. ఈ మహాజాతర విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్నిఏర్పాట్లు చేసిందన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com

ప్రజాపక్షం
మహానగరి
హైదరాబాద్ — రంగారెడ్డి


## హైదరాబాద్‌కు వర్ష సూచన.. ఆరెంజ్ అలర్ట్ జారీ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మరో రెండు రోజులపాటు హైదరాబాద్‌లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మూడు రోజులుగా నగరాన్ని ముసురు వీడడంలేదు. జంట జలాశయాలు జలకళ సంతరించుకున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు హుస్సేన్ సాగర్‌కు వరద నీరు పోటెత్తుతోంది. బంజారా, పికెట్, కూకట్ పల్లి నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌లోకి వరద నీరు వస్తోంది. హుస్సేన్ సాగర్‌కు ఇన్ ఫ్లో 1517 క్యూసెక్కుల వరద నీరు ఉండగా, ఫుల్ ట్యాంక్ లెవెల్కు చేరువలో నీటి మట్టం ఉంది. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటి మట్టం 513.23 మీటర్లు, ఫుల్ ట్యాంక్ లెవెల్ 513.41 మీటర్లు ఉంది. దీంతో అధికారులు. తూముల ద్వారా హుస్సేన్ సాగర్ నుంచి నీటిని మూసిలోకి విడుదల చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ ఔట్ ఫ్లో 998 క్యూసెక్కుల నీటిని మూసిలోకి విడుదల చేస్తున్నారు.

## రైతు బీమాకు వచ్చేనెల 5 వరకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/షాబాద్ :** రైతు బీమా కోసం వచ్చే నెల 5 వరకు రైతులు దరఖాస్తూ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేశం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 28 వరకు రైతులకు కొత్తగా పట్టా దార్ పాసుపుస్తకాలు వచ్చిన వారు మండల వ్యవసాయ కార్యాలయంలో రైతు బీమా ధరఖాస్తు తో పాటు పట్టాదార్ పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డును అందజేయాలన్నారు. పట్టాదార్ వయస్సు 18 నుండి 59 సంవత్సరాల లోపు ఉన్నవారు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బీమా దృవ పత్రం వచ్చిన వారిలో ఏమైన తప్పులు ఉంటే జులై 30 వరకు మార్పులు చేసుకునే అవకాశం ఉందన్నారు. మండలంలో మొదటి విడుతలో రైతు రూణం మాఫీ 2828 మందికి గాను 15,79,98359 రూపాయలు మాఫీ అయిన్నట్లు ఆయన వివరించారు.

## కార్మికులు దాచుకున్న సొమ్ము తక్షణం చెల్లించాలి

### ఆర్‌టిసి మాజీ డైరక్టర్ ఎం.నాగేశ్వరరావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మహాలక్ష్మి పథకం రీయింబర్స్‌మెంట్ కింద ఇప్పటి వరకు రూ.1740 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని టిజిఎస్ ఆర్‌టిసి ఎండి. సజ్జనార్ స్వయంగా ప్రకటించిన దృష్ట్యా కార్మికులు దాచుకున్న రూ.200 కోట్ల బాండ్ డబ్బులను తక్షణం చెల్లించాలని ఆర్‌టిసి బోర్డు మాజీ డైరక్టర్ ఎం. నాగేశ్వర్‌రావు కోరారు. సాలీనా రూ.150 కోట్ల వ్యయంతో అలవెన్స్‌లు పెంచాలని నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ప్రైవేట్ విమానాల ఇంధనంపై వ్యాట్ 1 శాతం, ప్రజలు వినియోగించే ఆర్‌టిసి వాడే డిజిల్‌పై వ్యాట్ 27 శాతం ప్రభుత్వానికి చెల్లిస్తుందన్నారు. రూ. 300 కోట్లు సమన్యాయం లేక ఆర్టీసి నష్టపోయిందన్నారు. రూ.1800 కోట్లు 2018 నుంచి ప్రైవేట్ సంస్థల విమానాలు వినియోగించే ఇంధనంపై కేవలం 1 శాతం వ్యాట్ వసూలు చేస్తూ, పేద, దిగువ, మధ్యతరగతి ప్రజలు ప్రయాణించే ప్రభుత్వ సంస్థ ఆర్‌టిసి వాడే డిజిల్ ఇంధనంపై 27 శాతం వ్యాట్ వసూలు చేయడం ఎంతవరకు సమర్థనీయంమని ప్రశ్నించారు. టిఎస్‌ఆర్‌టిసి వాడే డిజిల్‌పై కేవలం ఒక్క శాతం మాత్రమే వ్యాట్ వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

## డూప్లెక్స్ పేరుతో టోకరా

### బాధితుల ఫిర్యాదు మేరకు సిసిఎస్‌లో కేసు నమోదు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** డూప్లెక్స్ విల్లాల పేరుతో రూ.15 కోట్లు టోకరా వేసిన అమీర్‌పేటకు చెందిన 'భవిష్య రియల్ ఎస్టేట్ సంస్థ' భాగోతం హైదరాబాద్‌లో వెలుగు చూసింది. బాధితుల ఫిర్యాదు మేరకు సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో సదరు రియల్ ఎస్టేట్ సంస్థ యాజమాన్యంపై కుట్ర, చీటింగ్ కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం గొల్లూరు గ్రామంలో డూపెక్స్ విల్లాలు నిర్మించి విక్రయిస్తామని అమీర్‌పేటలోని భవిష్య రియల్ ఎస్టేట్ సంస్థ ప్రకటించింది. ఒక్కో విల్లాకు రూ.1.70 కోట్లు అవుతుందని తెలిపారు. దూలపల్లికి చెందిన సురభి అశోక్‌రావుతో పాటు అతని బంధువులు, స్నేహితులు మల్లేల శశాంక, లేక్యశ్రీ లింగం, అన్నమనేని రవి చంద్రరావు, ఎంఎన్ ఆనంద్ క్రిష్ణ, దయానంద్, శాంతన్‌లు విల్లాలను ఖరీదు చేసేందుకు అమీర్‌పేటలోని భవిష్య రియల్ ఎస్టేట్ సంస్థకు చెందిన పి.బాబురావు, జె.శేఖరరావు, జి.వెంకటరమణరావుతో పాటు ఎన్ఎస్ఎ ఎవెన్యూ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కోనేరు వెంకట వినయ్‌ను గత ఏడాదిలో ఆశ్రయించారు. విల్లాలు ఖరీదు చేసేందుకు ముందుగా లక్ష చొప్పున అడ్వాన్స్ ఇచ్చి ఒప్పందం రాయించుకున్నారు. ఆరునెలల వ్యవధిలో సుమారు రూ.15కోట్లు నగదు, చెక్కుల రూపంలో చెల్లించారు. ఇటీవలే తమ విల్లాల నిర్మాణం చూసేందుకు గొల్లూరు గ్రామానికి వెళ్లారు. అయితే భవిష్య రియల్ ఎస్టేట్ సంస్థ చెప్పినట్లు అక్కడ ఎలాంటి విల్లాలు నిర్మాణంలో లేకపోవడంతో అరాతీశారు. సదరు సర్వేభూమి మరొకరిదని ఆ భూమి భవిష్య రియల్ ఎస్టేట్ సంస్థకు చెందింది కాదని తేలింది. ఈ మేరకు బాధితులు రెవెన్యూ రికార్డులను, ధరణి వెబ్‌సైట్‌ను పరిశీలించగా తాము మోసపోయామని తెలుసుకున్నారు. దీంతో బాధితులు సిసిఎస్ పోలీసులుకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అమీర్‌పేటలోని భవిష్య రియల్టర్ సంస్థతోపాటు సంస్థ ప్రతినిధులు పి.బాబురావు, జె.శేఖరరావు, జి.వెంకటరమణరావు, ఎన్ఎస్ఎ ఎవెన్యూ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో పాటు కొనేరు వెంకట వినయ్‌పై కేసు నమోదు చేశారు. కేసు నమోదు అయిన విషయం తెలియగానే నిందితులు రాజీకి వచ్చినట్లు బాధితులు తెలిపారు.

## అక్రమ నిర్మాణాలు తొలగించిన తహసీల్దార్‌కు సిపిఐ కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/రంగారెడ్డి :** సిపిఐ వినతి మేరకు ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించి, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్న తహసిల్దార్ కు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, బాలాపూర్ మండల కార్యదర్శి ఎం.చంద్రశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.బాలాపూర్ మండల పరిధిలోని సర్వే నెంబర్ లు 130,131 తాళ్లచెరువు నాలా కూడలిలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన కొంత మంది వ్యాపారస్తుల ఆగడాలను కట్టడి చేసి అక్రమ నిర్మాణాలను కట్టడాలను తొలగించాలని,ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో చేసిన ఫిర్యాదు మేరకు అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ భూమిని కాపాడిన స్థానిక తహసీల్దార్ మాధవి రెడ్డి అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు.అదేవిధంగా ఆయ సర్వే నెంబర్లలో మరికొంత భూమి కబ్జాలకు గురి అయ్యిందని,వాటిపై సర్వేయర్ తోకాకుండా ఏడి సర్వే జరిపించి సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని అధికారులను డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.గతంలోఅధికార పార్టీ నాయకులు ప్రభుత్వ భూములను, చెరువులను అన్యాక్రాంతం చేశారని, అట్టి భూములను వెలికి తీసి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని అధికారులకు డిమాండ్ చేశారు.

## బొర్రా జ్ఞానేశ్వర్‌కు సన్మానం




**ప్రజాపక్షం/నార్సింగి:** నార్సింగి మున్సిపాలిటి మంచిరేవుల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌తో పాటు నార్సింగి మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ గోపాల విజయ్ బాబు కౌన్సిలర్లను పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జి. శివరెడ్డి, పత్తి ప్రవీన్, సునీత గణేష్, ఉషరాణి, అశోక్ యాదవ్, మల్లేష్, పాపిరెడ్డి, ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులు వినోద్ కుమార్, తమ్మలి నర్సింహా, శ్రీరాములు, రేఖ, ఆంజనేయులు, ప్రవీణ్‌యాదవ్, గండయ్య, యాదగిరి, అశోక్‌రెడ్డి, లక్ష్మణ్, రవి, దశరథ్, యాదయ్య, మాధవరెడ్డి , శ్రీరాములు, శ్రీనివాస్, నరసింహ, శివరాజ్, క్రాంతి పాల్గొన్నారు.

## కాలనీ అసోసియేషన్ సభ్యుల ఎన్నిక

**ప్రజాపక్షం/తుర్కయంజాల్ :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి సురాజ్ నగర్ కాలని ఫస్3 నూతన అసోసియేషన్ సభ్యుల ఎన్నిక ఆదివారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటి సలహాదారుడు జంపుల శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులుగా భూపతి రెడ్డి,ఉపాధ్యక్షులుగా సంజీవరెడ్డి, జగత్ రాజ్, సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్, నరసింహ, ట్రెజరర్ జంగయ్య, సలహాదారులు మల్లేష్ యాదవ్, జంపుల శ్రీనివాసులు,కృష్ణయ్య, వెంకటేష్ యాదవ్,వేణు, రామకృష్ణ, రమేష్ యాదవ్, రాజశేఖర్ లను ఎన్నుకోవడం జరిగింది.

# 'శ్రీచైతన్య' యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### ఎఐఎస్ఎఫ్, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కాలేజీ వద్ద ధర్నా






**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** వేధింపులతో విద్యార్థిని ఆత్మహత్యయత్నానికి కారణమైన శ్రీ చైతన్య కళాశాల యజమాన్యంపై చర్య తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్, తెలంగాణ గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఓమ్ని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రమావత్ రేణు ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆదివారం ఎఐఎస్ఎఫ్, తెలంగాణ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గ్రీన్ హిల్స్ కాలనీలో గల శ్రీ చైతన్య కాలేజ్ వద్ద, జాతీయ రహదారిపై ధర్నా, కొద్ది సేపు రాస్తారోకో నిర్వహించారు. దీంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళకారులకు, కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి ఆందోళన సద్దుమణిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మానాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామిడి వంశివర్ధన్ రెడ్డి, ఎం.చంద్రశేఖర్‌రెడ్డి , గిరిజన సంస్కృతి పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రమావత్ ధర్మానాయక్, బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాంధీ నాయక్, గిరిజన మహాశక్తి రాష్ట్ర అధ్యక్షులు చందర్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్పతి నాయక్, వివిధ గిరిజన సంఘాల నేతలు, గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్ మాట్లాడుతూ అచ్చంపేట మండలం చేదురుభావి తండాకు చెందిన రమావత్ రేణు శ్రీ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆస్పత్రి భుజాల ద్వారా తెలిసిందని తెలిపారు. వెంటనే మెరుగైన వైద్యం అందించి రేణుశ్రీని కాపాడాలని, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మారుమూల ప్రాంతం నుంచి వచ్చే గిరిజనులు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థుల నుంచి వేలాది రూపాయల ఫీజులు పేరుతో వసూలు చేసి కార్పొరేట్ కాలేజీ యాజమాన్యాలు పబ్బం గడుపుతున్నాయని విమర్శించారు. కార్పొరేట్ కాలేజీలు, హాస్టళ్లల్లో భద్రత కరువయిందని విమర్శించారు. ఓమ్ని హాస్పిటల్‌లో ఉన్న విద్యార్థిని కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా నాయకులు అరుణ్‌కుమార్ గౌడ్, చిన్నా, బన్నీ, ఉపేందర్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ఆధ్యాతిక చింతనతోనే మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా పట్టనంలోని సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిరుపేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేయడంతోపాటు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఆధ్యాత్మిక విషయాలను పూర్తిగా విస్మరిస్తున్నారని, దాంతో మనస్సుల మధ్య దూరాలు పెరగడంతోపాటు అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయని వివరించారు. వాటన్నింటిని దూరం చేయాలంటే ప్రతి ఒక్కరు భగవంతుడి నామస్మరణ చేజుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. సాయిబాబా దేవాలయంలో ప్రతి ఏడాది ఆధ్యాత్మికతో దైవ కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. దేవాలయ అభివృద్ధి కమిటి చైర్మెన్ డాక్టర్ విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌లను ప్రత్యేకంగా అభినంధించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లతా శ్రీశైలం గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, బాబర్‌ఖాన్, విజయ్‌కుమార్‌రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, అందె బాబయ్య, శ్రీశైలం, సాయివంశీ, సీతారాములు, భగవాన్ దాసు, మాణిక్యం పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ఆధ్యాత్మికతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి పూజలు నిర్వహించారు. భక్తుల సహాయార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికం అనేది మనిషికి ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అవలర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఆషాఢ మాసంలో శుక్ల పౌర్ణమిని గురు పౌర్ణమిగా పరిగణించడం మన సాంప్రదాయమన్నారు. వేదం ప్రతిపాధించిన మేధా దక్షిణామూర్తి, దత్తాత్రేయ స్వామి, రమణ మహర్షి, శంకరాచార్యులు వంటి వారిని పూజించి తరించాలని సూచించారు. గోవర్థనం, ఆరుణగిరి, సింహాచలం వంటి గిరులకు పరిక్రమ చేయడం ఆధ్యాత్మికంగా, ఆరోగ్యపరంగా ఉత్తమం అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహేశ్వరీ, లతా శ్రీశైలం గౌడ్, ఆలయ కమిటీ చైర్మెన్ డాక్టర్ విజయ్‌కుమార్, కమ్మదనం సుధాకర్, వెంకట్‌రాంరెడ్డి, కిరణ్, చంద్రశేఖర్‌రెడ్డి, క్రాంతిరెడ్డి తదితరులు ఉన్నారు.



### చీరలకు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

గురుపౌర్ణమి పురస్కరించుకొని భక్తులకు మాజీశాసన సభ్యులు వై.అంజయ్య యాదవ్ చీరలకు పంపిణీ చేశారు. పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గురు పౌర్ణమి పర్వదినానికి ప్రత్యేకత ఉందని, గురువులను పూజించుకోవడం మన సాంప్రదాయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్‌తోపాటు పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం



### ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో తగిన గౌరవంతో పాటు సముచిత స్థానం ఉంటుందని చెవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా బిజెపి ఎస్సీమోర్చ ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన విట్యాల నరసింహాలుకు నియామక పత్రాన్ని ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అందజేశారు. ఫరూక్ నగర్ మండలం కిషన్‌నగర్ గ్రామానికి చెందిన విట్యాల నరసింహాలును రంగారెడ్డి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అంధించి సత్కరించారు. షాద్‌నగర్‌లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్యతోపాటు ఎస్సీమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ల వెంకటేష్‌లు విట్యాల నరసింహులును సన్మానించారు. కార్యక్రమంలో నేతలు శంకర్ నాయక్, బొబ్బిలిగామ మల్లేష్, యెంకనోళ్ల శ్రీనివాస్, పవన్‌లు పాల్గొన్నారు.

**మొయినాబాద్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి పిలుపినిచ్చారు. ఆదివారం హిమాయత్ నగర్ పార్టీ కార్యాలయంలో జరిగిన రంగారెడ్డి జిల్లా ఎస్‌సి మోర్చా కార్యవర్గ సమావేశానికి రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, మాజీఎంఎల్ఎ కెఎస్ రత్నంలతో కలిసి ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్, సన్వెళ్లి ప్రభాకర్‌రెడ్డి, ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్, కిసాన్ మోర్చ జిల్లా నాయకులు మోర నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాచారంలో రుణమాఫీ సభ

**ప్రజాపక్షం/యాచారం :** యాచారం మండల కేంద్రంలో మాజీ శాసన సభ్యులు ముదిరెడ్డి కొదండారెడ్డి ఇంటి వద్ద రుణ మాఫీపై విజయోత్సవ సభ నేడు నిర్వహిస్తున్నామని కాంగ్రేస్ పార్టీ నాయకులు అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయోత్సవ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ధరణి కమిటి సభ్యులు ఎఐసిసి కిసాన్ సేల్ ఉపాధ్యక్షులు ముదిరెడ్డి కొదండరెడ్డి హజరౌతారని తెలిపారు. ఉదయం జరిగే విజయోత్సవ సభకు రైతులందరు తరలిరావాలని కోరారు. కాంగ్రేస్ పార్టీ గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హమీని నేర వేర్చుతుందని అన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల ఋణమాఫీని చేసిందన్నారు. త్వరలో 2 లక్షల ఋణాన్ని మాపీ చేస్తుందని అన్నారు. ఈ విషయాన్ని రైతులదరు అర్థం చేసుకోవాలన్నారు.

# ఘనంగా బోనాల పండగ సంబురాలు

### అమ్మవారిని దర్శించుకున్న కొత్వాల్ దంపతులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తన సతీమణితో సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాల నేపథ యంలో రాజకీయ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవటానికి వస్తున్న నేపథ్యంలో హైదరాబాదు సిటి పోలీసు తరపున ఉజ్జయిని మహాకాళి దేవాలయము వద్ద కట్టుదిట్టమైన బారీ బందోబస్తు ఏర్పాటు చేసామన్నరు. బందోబస్తు ఏర్పాట్లను శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యక్షం గా ఉండి పర్యేవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో సుమారు 1500 మంది పోలీసు అధికారులు మరియు పోలీసు సిబ్బంది తో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మహిళ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా షీ టీం లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసామని తెలిపారు. ఈవ్‌టీజింగ్ మరియు గొలుసు, జేబు దొంగతనాలు జరగకుండా ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఐపీఎస్ అడిషనల్ సీపీ ట్రాఫిక్ మరియు డిసిపిలు విక్రమ్ సింగ్‌మాన్, పివిశ్వప్రసాద్‌ఇతర అధికారులు బందోబస్తులో పాల్గొన్నారు



**యాచారం :** మండల పరిధిలోని గున్‌గల్ గ్రామంలో ఘనంగా భోనాల పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి..మహాంకాళి, భీరప్ప స్వామి, కామరాతి కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా జరిగింది. అనంతరం జరిగిన భోనాల పండుగ ఊరేగింపు కనివిని ఎరుగని రీతిలో జరిగింది. మహిళలు యువకులు కొత్తబట్టలు ధరించి భోనాల పండుగ ఉత్సవంలో ఎంతో ఉత్సామంగా పాల్గోన్నారు. భోనాల పండుగకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామస్తులు అన్ని ఎర్పాటు చేశారు. పార్టీలకు అతీతంగా అందరు కలిసి కట్టుగా పాల్గోని భోనాల పండుగను విజయవంతం చేశారు. ప్రశాంత మైన వాతావరణంలో బోనా పండుగ ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సెల్వోజి ఇక్కె మల్లేశ్, అవ జంగయ్య, అచ్చన రమేశ్, అచ్చన భాష, ఇక్కె శ్రీశైలం, గ్రామ కురుమ సంఘం నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ :** షాబాద్ మండల పరిధి లోని చందనవెల్లి గ్రామంలో భక్తి శ్రద్ధలతో అంగరంగా వైభవంగా బోనాలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు గ్రామంలో మహిళ్లలు గ్రామ పెద్దలు యువకులు ఎంతో ఉత్సవంగా బోనాలతో గ్రామంలో ఊరేగిస్తూ మైసమ్మ, పోచమ్మలకు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో భక్తులకు ఎలాంటి సమస్యలు రాకుండ గ్రామ కార్యదర్శులు తగిన చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి, వెంకటేష్, రాగవ్ చారి, అంజనేయులు పాల్గొన్నారు.







## వైద్యశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** ఆసుపత్రిలో బాలింతలకు చిన్నారులకు , గర్భవతులకు అందించే వైద్య సేవల గురించి వివరాలను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు, బాలింతలకు గర్భవతులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ , వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య , వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ జడ్పిటిసి వెంకటయ్య యాదవ్ , ప్రాముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ ,పట్టణ కౌన్సిలర్లు చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ ,సత్యమ్మ, శరవంద మాజీ కౌన్సిలర్ కృష్ణ, బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డీనేటర్ ద్వారపోగు వెంకటేష్ , ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు రైతు సంఘం విరాళం

**ప్రజాపక్షం / పెబ్బేరు :** దేశానికి అన్నం పెట్టే రైతున్నలు పాఠశాల అభివృద్ధికై నడుంబిగించారు. పాఠశాలల అవసరాల నిమిత్తం పెబ్బేరు మండల పరిధిలోని యాపర్ల గ్రామానికి చెందిన రైతు సంఘం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 20వేలు , ప్రాథమిక పాఠశాలకు రూ. 10వేలు విరాళాన్ని అందించింది. ఈ విరాళాన్ని విద్యా వాలంటీర్ల నియామకంతో పాటు పాఠశాలల అభివృద్ధికి సమకూర్చడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు. భవిష్యత్తులోనూ పాఠశాలల అభివృద్ధికై ముందుంటామని తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి విరాళం అందించిన రైతు సంఘాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్ , రైతు సంఘం అధ్యక్షులు బోయ గోకారి, కోశాధికారి స్వరాజ్యం, బాబురెడ్డి, మాజీ ఎంపీటీసీ విక్రమ్ గౌడ్ , మాజీ ఎస్ఎంసీ సభ్యులు మన్యం, వేణుగోపాల్ , పెంటన్న, శ్యాం, భీముడు, శ్రీరాములు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ఫోన్ కాల్‌కు స్పందించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** ఇందిరా కాలనీవాసులకు ఎర్రగుట్టకుంటా వల్ల తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని ఓ మహిళ చేసిన ఫోన్ కాల్‌కు వెంటనే స్పందించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాలనీవాసులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయం ఎంఎల్ఏ కుంట వద్ద జరుగుతున్న అత్యవసర పనులను ఆయన పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కుంటలోని నీరు జనావాసలలోకి రాకుండా ఉండేందుకు కాలువను ఏర్పాటు చేయించారు. కాలనివాసులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని మున్సిపల్ చైర్మన్ పుట్ట పాకాల మహేష్‌కు సూచించారు. గత పాలకులు చేసిన పనులకు కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుంట వల్ల ఎవరికి ఇబ్బందులు రాకుండా చూడాలని కాలనీవాసులు ఎమ్మెల్యేతో వాపోయారు. ప్రస్తుతం కుంటలు నీళ్లు ఉన్నాయని వర్షాలు ఆగిన తర్వాత అందుకు కావాల్సిన చర్యలు చేపడతామని ఎమ్మెల్యేకి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పుట్టపాకుల మహేశ్ , వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, అసెంబ్లీ సమన్వయ కర్త లక్కాకుల సతీష్ , బొంబాయి మన్నెంకొండ, కాలనీ వాసులు , కౌన్సిలర్లు , నాయకులు పాల్గొన్నారు.



## నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తం

**ప్రజాపక్షం / పెబ్బేరు :** భారీ వర్షాలతో పాటు కృష్ణా నదికి ఎగువ ప్రాంతం నుండి వరద రావడంతో జూరాల ప్రాజెక్టు నుండి ఒక లక్ష ఇరవై వేలకు పైగా క్యూసెక్కుల నీరు దిగువకు విడవడంతో పెబ్బేరు మండలంలోని కృష్ణానది తీర ప్రాంతపు గ్రామాలు మునగ మాదినే, పెంచికలపాడు, బూడిద పాడు, తిప్పాయపల్లి , గుమ్మడం, యాపర్ల గ్రామ ప్రజలకు పోలీసు సిబ్బంది , గ్రామ గ్రామాన పర్యటించి డప్పుల ద్వారా చాటింపుల ద్వారా వరదనీరు ఉధృతంగా వస్తుండటంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు , నదులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రమాద తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ అలర్ట్ చేయడంతో పలు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైభవంగా ఆది దంపతుల కల్యాణం

**ప్రజాపక్షం / కొత్తకోట :** కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజీ దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీ కోటిలింగేశ్వర దత్త దేవస్థానంలో ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ఆది దంపతులైన శివపార్వతుల కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని భక్తి శ్రద్ధలతో కళ్యాణం తిలకించారు. అనంతరం ఆలయ కమిటీ భక్తులకు అన్నదానం చేశారు.

## అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవి బలి

**ప్రజాపక్షం / కొత్తకోట :** కొత్తకోట పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో మదనపురం రోడ్డు పక్కల ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్‌కి ఎలాంటి కంచె లేకపోవడం వల్ల మూగ జీవి బలవ్వడం జరిగింది. గతంలో విద్యుత్ శాఖ ఏఈకి ఎన్నో మార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. సంఘటనలో ఒక పేద రైతులకు సంబంధించిన గేదె చనిపోవడం జరిగింది. గేదె పాలు అమ్మి జీవనోపాధి పొందుతున్నటువంటి ఒక రైతు తన జీవనోపాధిని కోల్పోవడం జరిగింది. దీనికి అంతటికి కారణం విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే తక్షణమే ఆ పేద రైతుకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకొని ఆ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని బిజెవైఎం జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

ప్రజాపాలనలో పాలమూరు

# అభివృద్ధికి నాంది పలకాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ్మా



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** ఈనెల 26,27 న సిపిఐ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల రాజకీయ శిక్షణ తరగతులు. హాజరుకానున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్రంలో నూతనంగా పురుడోసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల అన్ని రంగాల్లో సర్వతో ముఖాభివృద్ధికై నాంది పలకాలని అందుకు సిపిఐ ఎల్లవేళలా కృషి చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల ఏం.బాలనరసింహ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎం.బాలనరసింహ మాట్లాడుతూ ఈనెల 26,27 తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో విష్ణు కన్వెన్షన్‌లలో రైస్ మిల్లర్స్ అసోసియేషయన్ భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలైన నాగర్ కర్నూల్ గద్వాల్ వనపర్తి నారాయణపేట్ మహబూబ్‌నగర్ జిల్లాల పార్టీ సమితి సభ్యులు, అనుబంధ ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, మండల కార్యదర్శులు ఇతర ముఖ్య నాయకులకు రెండు రోజుల పాటు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 26న రాజకీయ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించేందుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు హాజరవుతారని, రెండవ రోజు 27న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి పాల్గొని తాజా రాజకీయ పరిస్థితులపై విశ్లేషిస్తారని వీరితో పాటు రాజకీయ సామాజిక విశ్లేషకుల సందేశాలు ఉంటాయని తెలిపారు. పాలమూరు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక ముసాయిదా తయారు చేస్తామని అన్నారు. కనుక ఉమ్మడి జిల్లాలోని సిపిఐ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సురేశ్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, సిపిఐ నాయకులు లక్ష్మి పతి, శివ కృష్ణ తదితరులు ఉన్నారు.

# బాధితులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే యెన్నం



**ప్రజాపక్షం /మహబూబ్‌నగర్ ప్రతినిధి :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు హన్వడ మండలం టంకర గ్రామంలో కూలిపోయిన ఇండ్లను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఈరోజు పరిశీలిచారు అనంతరం బాధితులతో ఆయన మాట్లాడి వివరాలు తెలుసుకుని పరామర్శించారు .ఎవరు కూడా పాత ఇండ్లల్లో నివాసించరాదని ,ఆపదలు చెప్పిరావని ఆయన ప్రజలను హెచ్చరించారు .కాబట్టి ప్రజలు సురక్షిత ప్రాంతల్లో ఉండాలని సూచించారు బాధితులకు అండగా ఉంటానని ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన భోరసా ఇచ్చారు నిర్వాసితులను పునరావాస కేంద్రాలలో ఉంచి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు .అనంతరం రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో నిర్వాసితులకు వంట పాత్రలు ,పంట సామాగ్రి తాటిపర్తి బెడ్ షీట్లు పంపిణీ చేశారు . రెడ్ క్రాస్ సంస్థ ఎక్కడైతే ప్రజల బాధలు ,కష్టాలు ,సమస్యలను ఉంటాయో అక్కడ ప్రత్యక్షం అయ్యి వారికి సహాయం చేస్తుంది అని ఆయన చెప్పారు.ఈసందర్భంగా రెడ్ క్రాస్ సంస్థను అభినందించారు .ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ కిష్త్యానాయక్ ,నయాబ్ తహసీల్దార్ ఖలీద్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ ,మండల మహిళా అధ్యక్షురాలు నవనీత నర్సింహులు,రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ ,మేనేజర్ నర్సింహులు ,బుద్ధారం సుధాకర్ రెడ్డి,వేముల కృష్ణయ్య,వెంకటయ్య ,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు .

## ఏనుగుంట రిజర్వాయర్‌ను సందర్శించిన రైతు సంఘం నాయకులు



**ప్రజాపక్షం / కొత్తకోట :** ఏనుగుంట రిజర్వయర్ నుండి శ్రీరంగాపూర్ వెళ్లే కెనాల్‌లో అక్కడక్కడ గోతులు ఉన్నాయని రైతులు వారిని కోరగా ఆదివారం రైతుల కోరిక మేరకు ఏనుగుంట రిజర్వయర్‌ను రైతు సంఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంలో రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వెంకటేష్ అక్కడి నుండి ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డికి ఫోన్ కాల్ చేసి మాట్లాడారు. దానిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తొందరలోనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఎక్కడైతే డామేజ్‌లు ఉన్నాయో అక్కడ మొత్తం మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారని తెలిపారు. అమడబాకులకు చెందిన రైతు చిన్న బిచ్చన్న పొలం దగ్గర పెద్ద మొత్తంలో డ్యామేజ్ జరిగినట్లు రైతు సంఘం నాయకులు గుర్తించినట్లు తెలిపారు. ఇక మీదటరైతులకు ఏ అన్యాయం జరిగిన మా దృష్టికి తీసుకొస్తామని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కరిస్తామని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షుడు రామన్‌గౌడ్ , రైతులు శివ, నరేష్ , బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేని వర్షాల పట్ల జాగ్రత్త

### బాలానగర్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు జమీర్ పాషా

**బాలానగర్ :** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల మండల ప్రజలతో పాటు నేరళ్లపల్లి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జమీర్ పాషా సూచించారు .ఆదివారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పోలీసు,శాఖ ,విపత్తు నిర్వహణ అధికారులు సూచించాన నియము నిబంధనలు పాటించాలని ప్రజలను కోరారు .గ్రామాలలో వీధులలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని ,చిన్నపిల్లలు సాధ్యమైనంతవరకు వర్షంలో తడవకుండా ఉండడం ఉత్తమమని అన్నారు .వ్యక్తిగత ,పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ,విష సర్పాల పట్ల రైతన్నలు గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## దేవాలయానికి భజన ఇన్స్ట్రుమెంట్స్ బహుకరణ

**ప్రజాపక్షం/బాలానగర్ :** బాలానగర్ అమ్మపల్లి గ్రామానికి చెందిన పుట్టల జంగయ్య యాదవ్ కుమారుడు మహేశ్ యాదవ్ ఉదారత్వంతో బాలానగర్ ఆంజనేయస్వామి దేవాలయానికి భజన ఇన్స్ట్రుమెంట్స్‌ను అందజేసినట్లు తెలిపారు. ఆదివారం ఈ మేరకు గురుపౌర్ణమి రోజు పురస్కరించుకుని 50 వేల రూపాయలతో ఆంప్లి ప్లేయర్, నాలుగు మైక్ సెట్‌లు, రెండు పుంగలు తదితర భజన ఇన్స్ట్రుమెంట్స్ గురు పౌర్ణమి శుభ సందర్భంగా బాలానగర్ భజన కమిటీ సభ్యులకు హనుమాన్ దేవాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు దాతలను శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భజన కమిటీ సభ్యులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.



## రోగులకు పండ్ల పంపిణీ

**ప్రజాపక్షం/బాలానగర్:** బాలానగర్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పెద్దాయపల్లి లక్ష్మయ్య జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. బాలానగర్ మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి శాలువాలు, పూలమాలలతో సత్కరించి లక్ష్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలానగర్ గవర్నమెంటు హస్పిటల్‌లో రోగులకి, గర్భిణీలకి పండ్లని పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అందించండి



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** విలువలతో కూడిన విద్యను చిన్నారులకు అందించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని శ్రీ విద్యా నగర్ కాలనీ పోచమ్మ కాలనీలో నూతనంగా ప్రారంభమైన చోట స్కూల్‌ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ మై చోట స్కూల్‌కు వచ్చే చిన్నారులు సున్నితమైన వారని వారిని ఆత్మీయంగా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ వనజ వెంకటయ్య, ఇమ్మడి పురుషోత్తం, మై చోట స్కూల్ నిర్వాహకులు రాకేశ్, రామస్వామి, కిరణ్, కాలనీ అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి శ్రీధర్ శ్రీమఖ్‌నాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యువత ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవా

యువత ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మధురానగర్‌లో పీఎం వాణి యోజన వైఫై సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ యువత స్వయంకృషి తో పైకి రావాలని, ప్రభుత్వ ఉద్యోగాలే అని కాదు ప్రైవేటు రంగంలో కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు.



**శ్రీశ్రీశ్రీ తోట మైసమ్మ సేవలో...**

మహబూబ్‌నగర్ పట్టణంలోని కురిహిణిశెట్టి కాలనీలో కొలువైన శ్రీశ్రీశ్రీ తోట మైసమ్మ దేవి అమ్మవారికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు దేవస్థానం ఆలయ ముఖ ద్వారాన్ని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తోట మైసమ్మ తల్లి దీవెనలు అందరిపైనా ఉండాలని అలాగే మైసమ్మ తల్లి దీవేనలతో ఈ సంవత్సరం మంచి వర్షాలు కురిసి రైతులు వారి సంపదను పెంచుకోవాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

**బాబా ఆశీస్సులు అందరిపై ఉండాలి**

గురు పౌర్ణమి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని లక్ష్మి నగర్ కాలనీలో కొలువైన శ్రీ రాజ రాజేశ్వరి మాత, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాల్లో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరిపైన ఆ షిరిడి సాయిబాబా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఎమెల్యే కి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుమల వెంకటేశ్, మాజీ కౌన్సిలర్ గంజి ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు రాఘవరెడ్డి, భూషణ్ పాండే, గన్నోజు చంద్రశేఖర్, పోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## నీటిపారుదలశాఖ అధికారులతో సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** నాగర్‌కర్నూల్ నియోజకవర్గపరిధి ప్రాజెక్టులమీద హైదరాబాద్‌లో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్లరాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి స్వగృహంలో ఆదివారం కెఎల్ఐ, పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టులకు సంబంధించి రిజర్వాయర్‌ల స్థితిగతులు, కాల్వల మరమ్మత్తుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ పనులకు సంబంధించి వాటిని గుత్తేదారులతో మాట్లాడి త్వరగా పూర్తిచేసి సాధ్యమైనంత ఎక్కువ ఆయకట్టుకు నీరందించేలా ప్రణాళికలు సిద్ధంచేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత నీటిపారుదల శాఖ జిల్లా చీఫ్ ఇంజనీర్, ఎస్ఇ, ఇఇలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/వెల్దండ :** మండలపరిధిలోని కొట్రగ్రామానికిచెందిన తుడుముల ఎల్లయ్య మృతిచెందాడు. దీంతో ఆయన కుటుంబానికి తొమ్మిదిరకాల నిత్యావసర సరుకులు, 50కిలోలబియ్యం సేవాసమితి అధ్యక్షుడు రవీంద్రరావు, సేవాసమితి సభ్యులు రూ.3వేలు, గ్రామకాంగ్రెస్‌పార్టీ నాయకులు రూ.8వేల నగదు అందజేశారు. ఆకుటుంబానికి అన్నివిధాలుగా చేదోడువాదోడుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు నాగరాజుగౌడ్, కడారిరవీందర్‌యాదవ్, మల్లేష్, బాల్‌రాజు, వీరేందర్, సాదేవుడు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మల్లయ్య, కడారిశ్రీను, మైనార్టీ కాంగ్రెస్‌పార్టీ నాయకులు బషీరుద్దీన్, రవీందర్, అంజయ్య, దస్తగిరి, రవికుమార్, శివమ్మ పాల్గొన్నారు.

**ఎల్లయ్య కుటుంబానికి చేయూత :**

తుడుముల ఎల్లయ్య కుటుంబానికి గ్రామానికిచెందిన యువకులు చేయూతనందించారు. ఎల్లయ్య కుటుంబసభ్యులకు ఉండటానికి ఇల్లుకూడా సరిగ్గాలేదని , కఠినమైన పేదరికంలో ఉంటూ మృతిచెందాడని గ్రామానికి చెందిన యువకులు చందాలరూపంలో రూ.29300లు, కెబిఎస్ ట్రస్టుద్వారా ఆర్ఎంపి డాక్టర్ మల్లేష్ రూ.5వేలు, 25కిలోలబియ్యం అందించారు. అదేవిధంగా ఎల్లయ్య కుటుంబసభ్యులకు అండగా నిలిచిన యువకులకు గ్రామస్తులంతా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఉచితకంటి వైద్యశిబిరం

**ప్రజాపక్షం/వెల్దండ :** ఐక్యతఫౌండేషన్ శంకరనేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఏవిఆర్‌ఫంక్షన్‌హాల్‌లో ఉచితకంటివైద్య శిబిరాన్ని గతమూడురోజులనుండి కొనసాగుతుంది. ఆదివారం కంటివైద్యశిబిరాన్ని ఐక్యత ఫౌండేషన్‌చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సందర్శించి రోగులకు కంటి అద్దాలను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ నిరుపేద ప్రజలకోసం ప్రముఖకంటి వైద్యనిపుణులు శంకర నేత్రాలయవారిని అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రతి ఒక్కరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇక్కడ ముఖ్యంగా కంటిశుక్లాలకు సర్జరీలు చేయడం జరుగుతుంది. ఈకంటి శుక్లాలసర్జరీ ఖర్చుతోకూడుకున్నది , ఆర్థిక ఇబ్బందులవలన చాలామంది కంటి సమస్యలతో బాధపడుతున్నవారు సర్జరీ చేయించుకోలేని పరిస్థితులలో ఉన్నారు వారందరిని దృష్టిలోఉంచుకొని ఉచిత కంటివైద్యశిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. ఈనెల 27వరకు ఈశిబిరం కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యువజనకాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్, దళపతిగౌడ్, సీనియర్ నాయకులు మాజీసర్పంచ్ రచ్చశ్రీరాములు, పంతులనాయక్, నరేందర్‌గౌడ్, యువజన నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, రమేష్‌నాయక్, కొండల్‌యాదవ్, శివ, సలీం, అభినవ్‌రెడ్డి, యూసఫ్‌బాబా, గణేష్, మల్లేష్, శేఖర్, శ్రీపతి, శ్రీనునాయక్, శివ, రఘు, హస్సన్, లక్ష్మణ్, శ్రీను, కల్యాణ్ పాల్గొన్నారు.



## కెఎల్ఐ కాల్వద్వారా నీటిని విడుదల చేయాలి

**ప్రజాపక్షం/వెల్దండ :** కెఎల్ఐకాల్వద్వారా సాగునీటిని వెంటనే విడుదల చేయాలని మాజీ ఎంపిపి పుట్టరాంరెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో స్థానిక టిఆర్ఎస్‌నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్నాటక ఇతర రాష్ట్రాలలో భారీగా వర్షంకురుస్తున్నందున కృష్ణానది, తుంగభద్ర, జూరాలప్రాజెక్టునుండి ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న ప్రాజెక్టులకు నీరు విడుదల చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా కల్వకుర్తి ఎత్తిపోతలపథకం కెఎల్ఐద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న రైతాంగానికి సాగునీరు సకాలంలో అందించి ఈప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీవైస్ ఎంపిపి వెంకటయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి మధుసూదన్‌రెడ్డి, కడారికృష్ణయ్య, నాయకులు జోగురవికుమార్‌తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** ఈనెల 22న సర్దార్‌సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని నాగర్‌కర్నూల్‌జిల్లాగౌడసంఘం నాయకులు పెద్దకొత్తపల్లి మాజీ ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలో మార్కెట్‌యార్డుపక్కన సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కొల్లాపూర్ నియోజకవర్గగౌడ సోదరులు, ప్రజలు , సానుభూతిపరులు పాల్గొని సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ చేసిన సేవలను స్మరించుకుందామని ఆయన ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటకశాఖమంత్రి జూపల్లికృష్ణారావు, మంత్రి పొన్నంప్రభాకర్, ఎంపి డాక్టర్‌మల్లురవి, ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, కసిరెడ్డినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, మండలిచైర్మన్ స్వామిగౌడ్, మాజీఎంపి మధుయాష్కిగౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొంటారని తెలిపారు.

## ఘనంగా మల్లిఖార్జునఖర్గే జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/వంగూర్ :** అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలను మండలకేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీశ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కేకులుకట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు.

## ఘనంగా యూరో కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభం



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట :** రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వినోద్, వికాస్‌ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూరో కిడ్స్ స్కూల్ ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ స్థానిక కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ పిల్లలు ఆసక్తిగా విద్యను ప్రారంభించడంలో ప్రీ ప్రైమరీ స్కూల్లో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు గౌసుద్దీన్, ఓంకార్ రెడ్డి, సుధాకర్, యాదిరెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, సురేష్ గౌడ్, గడ్డమీది బాల్ రాజ్, కాలనీవాసులు బాల్ రాజ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి



**ప్రజాపక్షం/బోడుప్పల్ :** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం కాకుండా స్థానిక వనరులను సద్వినియోగపర్చుకుని స్వయం ఉపాధి అవకాశాలను మెరుగు పర్చుకోవాలని బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని చెంగిచర్ల లో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ బంక్ ను అయన ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఘట్కేసర్ యంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి, కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, చీరాల నర్సింహా, నాయకులు కొత్త కిషోర్ గౌడ్, కొత్త రవి గౌడ్, ఏర్పుల మహేష్, కొత్త విక్రమ్ గౌడ్, నిర్వహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



**ప్రజాపక్షం/ఘట్కేసర్ :** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడా వెంకట సాయి నగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆదివారం పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ వెంకట సాయి నగర్ కలనిలో సాధారణ నిధులు అంచనా వ్యయం దాదాపు 20 లక్షలతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని, దశలవారీగా పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తడి పొడి చెత్తాలను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, దోమల నివారణ చర్యలో భాగంగా నీటితొట్లను పాడైపోయిన కూలర్లలో వర్షపు నీరు నిలవకుండా దోమల ఉత్పత్తి కాకుండా నీటిని ఎప్పటికప్పుడు తీసివేయాలని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు కాలనీవాసులు శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి, పొడుగు నరసింహ, బిల్లా రాజేశ్వర్, గణేష్ సోమేశ్,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురురాజా యోగిరాంరావ్ మహారాజ్ 89వ జయంతి



**ప్రజాపక్షం/దుండిగల్ :** ప్రతి పనిలో గురువు లేని పని ముందుకు సాగదని కుత్బుల్లాపూర్ టిఆర్ఎస్వి నాయకులు కొర్ర ప్రవీణ్ నాయక్ అన్నారు. ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా బంజార సేన ముద్దు బిడ్డ టిఆర్‌పిఎస్ ఫౌండర్ మాజీ ఎమ్మెల్సీ, రాములు నాయిక్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ తాండలో బంజారా సోదరులు శ్రీశ్రీ రజాయోగి మహా తపస్వి ధర్మగురు సంత్, శ్రీ రాంరావు మహారాజ్ 89వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుండిగల్ తండా 2లో రాజాయోగి చిత్ర పటానికి పూజలు చేపట్టిన బంజారనాయకులు తమ సంప్రదాయం పద్ధతిలో పూజలు చెపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోర శంకర్ నాయక్, జవహర్ లాల్ నాయక్, ప్రేమసింగ్ నాయక్, హనుమంత నాయక్, శ్రీను, సందీప్, సోనూ, అఖిల్ పాల్గొన్నారు.

## రాజకీయ గురువును సన్మానించిన కార్పొరేటర్



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** వ్యాస పౌర్ణమి సందర్భంగా ఆదివారం మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీతా శేఖర్ యాదవ్ తన రాజకీయ గురువు వాసు దేవరావు దంపతులను ఆయన ఇంటికి వెళ్ళి శాలువాతో సన్మానించారు. మల్కాజిగిరి బిజెపి పార్టీకి చెందిన గున్నాల చంద్రశేఖర్ యాదవ్, సాయి బాబా తదితరులు వారి వెంట ఉన్నారు.

## ముచ్చా విజయ్ బాబుకు నవాబుపేట్ కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/నవాబుపేట్ :** తెలంగాణ నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా ముచ్చా విజయ్ బాబు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నవాబుపేట్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయికుమార్, బొద్దు శ్రీనివాసరెడ్డి, వై మహేందర్ రెడ్డి, హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి పూలగూచం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్మితా సబర్వాల్ దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలి



**ప్రజాపక్షం /హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ అధికారిణి స్మిత సబ ర్వాల్ తన ఎక్స్, ట్విట్టర్ అకౌంట్ ద్వారా దివ్యాంగులను అవమానపరిచా రని అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నా గేశ్వరరావు ఆరోపించారు. ఈ మేరకు దివ్యాంగులకు ఆమె క్షమాపణ చెప్పాలని ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ఎందుకు రిజర్వేషన్ కోట ఇవ్వాలని స్మితా సబర్వాల్ ప్రశ్నించడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. డాక్టర్ బి. ర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప ట్ల ఆమెకి నమ్మకం లేదని, సిఎం రేవంత్ ను, సిఎస్‌ను కలిసి వినతి పత్రాలు అందజేస్తామన్నారు. సమాజంలో ఎంతోమంది వికలాంగుల పట్ల సానుభూ తితో సేవ చేస్తూ.. వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్ర ధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దివ్యాంగుల హ క్కుల చట్టం 2016 స్పష్టం చేస్తుందన్నారు. కాగా ఐఏఎస్ అధికారిణి సబ ర్వాల్ విధమైన కామెంట్ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. తక్షణమే దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదే వి ధంగా పోలీస్ శాఖ వారు సుమోటోగా వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం 92వ సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేయాలని అఖిలభారత విక లాంగుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు అన్నారు.

# సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు

- సర్పంచుల స్థానంలో ప్రత్యేకాధికారుల పర్యవేక్షణా లోపం
- ఒక్కో అధికారికి గరిష్టంగా నాలుగేసి గ్రామాల బాధ్యత
- పని భారంతో గ్రామాలకు అప్పుడప్పుడు వెళుతున్న అధికారులు



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** గత ఐదు మాసాలుగా మేడ్చల్ జిల్లాలోని 69 గ్రామ పంచాయతీలు అభివృద్ధికి నోచుకోలేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. దీనికి కారణం ఆయా గ్రామాల పాలనా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ స్థానికంగా ఉండే గ్రామ సర్పంచ్‌లు లేక పోవటం, గత జనవరి మాసాంతంతో వారి పదవీ కాలం ముగియగానే తిరిగి రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించకుండా గ్రామ పాలనాధికారులుగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖాధికారులను సర్పంచుల స్థానంలో బాధ్యతలు నిర్వహించేందుకు ప్రత్యేకాధికారులుగా నియమించి పగ్గాలు అప్పచెప్పటం కారణమవుతోంది. ఒక్కో అధికారికి కనిష్టంగా రెండు గరిష్టంగా నాలుగు గ్రామాల బాధ్యతలను వారికి అప్పచెప్పటం వల్ల తమకు చెందిన కార్యాలయ విధుల్లోనే తలమునకలయ్యే సదరు అధికారులు గ్రామాల అభివృద్ధి పట్ల శ్రద్ధ కనపరచ లేక పోతున్నారు. ఏదో సమయం చిక్కినప్పుడో, ప్రభుత్వం ఏదో కొత్త పథకం ప్రారంభించినప్పుడో తప్ప ప్రత్యేకాధికారులు వారికి కేటాయించిన గ్రామాల వంక చూడటం లేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామాల పట్ల ప్రత్యేకాధికారుల పర్యవేక్షణా లోపం కారణంగా జిల్లాలోని పలు గ్రామాల్లో పలు పనులు కుంటు పడుతుండటంతో గ్రామవాసులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం కారణంగా గ్రామాల్లోని రహదార్లు గుంతలుగా మారి ప్రమాదకర స్థితిలో ఉంటే తాము ఎవరికి చెప్పుకోవాలో తెలియటం లేదని గ్రామవాసులు వాపోతున్నారు. సమయానికి పారిశుద్ధ్య కార్మికులకు నెలసరి బిల్లులను సమయానికి చెల్లించటం కానీ వారి పనులను పర్యవేక్షించే వారు కానీ లేక పోవటం వల్ల ఎక్కడికక్కడ చెత్తాచెదారం నిండిపోయి అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తున్నాయి. వీధి దీపాలు పాడయి పోయినా, మంచి నీటి పైపు లైన్లకు మరమ్మత్తులు అవసరమైనా, డ్రైనేజి పైపులు పగిలి పోయినా గ్రామ ప్రత్యేకాధికారులు సమయాన్ని కేటాయించ లేక పోవటం వల్ల కలుగుతున్న పాలనా లోపం స్పష్టంగా కనపడుతోంది. మరో పక్క జిల్లాలోని పలు గ్రామాలు రాష్ట్ర రాజధాని శివారు ప్రాంతాలు అవటం కారణంగా కబ్జా దారులు సందట్లో సడేమియా అన్న రీతిలో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలను కబ్జా చేస్తూ రాత్రికి రాత్రే నిర్మాణాలకు పూనుకొంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, బిల్డర్లు తమ ఇష్టారాజ్యంగా అనుమతులతో నిమిత్తం లేకుండా వెంచర్లు వేయటం, గృహ,వాణిజ్య నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. గత ఫిబ్రవరి మాసంలో గ్రామ సర్పంచిల పదవీ కాలం ముగిసి పోగా మరో పక్క మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలక వర్గాల పదవీ కాలం ముగిసి పోయిన అనంతరం జిల్లా పరిషత్‌కు ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టరే అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోంది.

## మహంకాళి దేవాలయంలో కార్పొరేటర్ పూజలు



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** బోనాల పర్వదిన సందర్భంగా సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో మహంకాళీ అమ్మవారిని వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ క్యాసం రాజ్యలక్ష్మి స్థానిక నేతలు సాయి సురేష్, గోపాల్, శ్రీకాంత్ యాదవ్, నరేందర్, శివ, సాయిలతో కల్సి దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## 4న హనుమాన్‌నగర్‌లోని నల్లపోచమ్మ బోనాలు



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** ఈ నెల 4న మౌలాలి డివిజన్ హనుమాన్‌నగర్‌లోని నల్ల పోచమ్మ దేవాలయంలో బోనాలు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు మోహన్‌యాదవ్ తెలిపారు. ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు భిక్షపతి, సురేష్ రాజు, శ్రావణ్, క్రాంతి, జనార్థన్, శేఖర్, వేణులతో సమావేశం నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/బంట్వారం:** బంట్వారం మండల పరిధిలో ఉన్న నాగ్వారం గ్రామానికి చెందిన బంటు మనెయ్య నాగ్వారం గ్రామంలో విఆర్‌ఏ గా విధులు నిర్వహిస్తు తన ఆరోగ్య కారణంతో అదివారం మృతి చెందడంతో స్థానిక తహసిల్దార్ ప్రవీన్ కూమార్ ఆదేశాల మేరకు విధులు నిర్వహిసున్నా తోటి సిబ్బంది తమ వంతు సహాయంగా రూ.10వేలుఆర్థిక సాయం ఆయన కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్‌ఏల సంఘం అధ్యక్షులు అంజీలయ్య, నర్సిములు, తదితరలు అందించడం జరిగింది.

## వర్షాలు తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలి

### పీర్జాదిగూడ లోతట్టు ప్రాంతాలలో తుంగతుర్తి రవి పర్యటన



**ప్రజాపక్షం/బోడుప్పల్ :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, రెండు మూడు రోజులుగా వర్షలు కురుస్తుండడంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీలు నీట మునగడం, కొన్ని కాలనీలలో తీవ్ర విద్యుత్ సమస్యలు, డ్రైనేజీలు పొంగడం, గమనించామని ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశామని, వర్షాలు తగ్గేవరకు ప్రజలు కూడా అవసరమైతేనే బయటకు రావాలని, చిన్నపిల్లలు వృద్ధులను బయటికి పంపకూడదని, ముఖ్యంగా ప్రజలు ట్రాన్స్ఫార్మర్లు, మ్యాన్ హోల్స్ ఉన్న దగ్గర జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాసారం నగేష్, పలు కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, డివిజన్ల నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

### రాష్ట్ర నాయకులు కొల్లూరి జయచంద్ర



**ప్రజాపక్షం/ఘట్కేసర్ :** ఆదివారం రోజు ఘట్కేసర్ బస్టాండ్‌లో తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో నూతనంగా యూనియన్ ఏర్పాటు చేయడం జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆటో యూనియన్ ఇంచార్జ్ కె.కృష్ణమూర్తి పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ప్రతినెల రూ. 12500లు చెల్లిస్తాం అన్న భృతిని అమలుపరచాలని, ఆటో కార్మికులకు ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న మరి ఇతర సమస్యలను కూడా తీర్చాలని ఆటో కార్మికులకు ఏఐటియుసి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర నాయకులు జయచంద్ర, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులు ఐక్యమత్యంతో, క్రమశిక్షణతో యూనియన్ కొనసాగించాలని, ఎల్లవేళలా ఆటో కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చిన అందుబాటులో ఉంటామని తెలియజేస్తూ, ఘట్కేసర్ ఆటో వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు ఎండి యాకూబ్ పాషా, ప్రధాన కార్యదర్శి సి.శంకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఓరుగంటి జంగయ్య, సహాయ కార్యదర్శి మెగావత్ మంకీయా, కోశాధికారి కే.బాలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.నరేష్, ముఖ్య సలహాదారు బి.నవీన్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. పతాకావిష్కరణ కార్యక్రమంలో ఘట్కేసర్ మండల సిపిఐ కార్యదర్శి ఈశ్వర్, ఆటో యూనియన్ కమిటీ సభ్యులు దేవేంద్ర ముదిరాజ్ నవీన్, నరేష్, నరసింహ, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను బిసి-ఏలో చేర్చాలి



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అభయ హస్తం మేనిపెస్టో కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో వాగానం చేసిన విధంగా జీవో నెంబర్ 15,19ఫిబ్రవరి 2009 పునరుద్దరణ ,ముదిరాజ్ సమాజిక వర్గాన్ని బిసి డి గ్రూపు నుండి బిసి ఏ గ్రూపు మార్పుకు కట్టుబడి అతి త్వరగా పరిష్కరించాలని కోరుతూ అదివారం తెలంగాణ అసెంబ్లి స్పీకర్ ప్రసాద్‌కుమార్ వికారాబాద్ జిల్లా ముదిరాజు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు.తెలంగాణలో అధిక జనాభగల ముదిరాజులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కోఆపరేటీవ్ సోసైటీ లిమిటెడ్‌ను ఏర్పాటుతో పాటు ప్రతి సంవత్సరానికి 1000కోట్ల నిధులు కేటాయించి 75 శాతం సబ్సిడితో పథకలు చేపట్టాలి, మత్స్య శాఖలో సోసైటిలకు ఎన్నికలు జరపాలని ,ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ముదిరాజ్ సంఘం నాయకలు తదితరులు పాల్గోన్నారు.

## ముగిసిన సింగరేణి ఉద్యోగ నియామక పరీక్షలు

### పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సింగరేణి సిఎండి బలరామ్



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** సింగరేణి సంస్థలో 272 ఖాళీల భర్తీకి ఈనెల 20, 21వ తేదీలలో 12 సెంటర్లలో నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు తొలిసారిగా హైదరాబాద్ కేంద్రంగా ఈ పరీక్షలను అత్యంత పటిష్టంగా, భద్రతా ప్రమణాలు పాటిస్తూ నిర్వహించారు. 20వ తేదీన మూడు షిఫ్టులలో జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఎఫ్&ఎ), జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రెయినీ హైడ్రోజియాలజిస్ట్, మేనేజ్మెంట్ ట్రెయినీ సివిల్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఐ.ఈ), సబ్ ఓవర్ సిర్ ట్రెయినీ సివిల్ పోస్టులకు పరీక్ష నిర్వహించగా మొత్తం 11724 అభ్యర్థులకు గాను 7073 అభ్యర్థులు(60.53 శాతం) పరీక్షలు రాశారు . అలాగే 21 వ తేదీన రెండు షిఫ్టులలో మేనేజ్మెంట్ ట్రెయినే( మైనింగ్ ), మేనేజ్మెంట్ ట్రెయినీ (పర్సనల్) పోస్టులకు పరీక్ష నిర్వహించగా మొత్తం 6931 అభ్యర్థులకు 4972 ( 71.73శాతం) అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం మీద 18665 మందికి హాల్ టికెట్లు జారీ చేయగా.. 12045 మంది పరీక్షలకు హాజరయ్యారు. దాదాపు 65 శాతం మంది హారయ్యారు. ఆదివారం ఉదయం సిఎండి బలరామ్, డైరెక్టర్(పర్సనల్, ఆపరేషన్స్) ఎన్.వి.కే. శ్రీనివాస్ పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణ లో పాటిస్తున్న జాగ్రతలను సమీక్షించారు. ఈ ప్రాథమిక సమాధాన పత్రాన్ని (కీ) త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షల సందర్భంగా పూర్తి పారదర్శకంగా బయోమెట్రిక్, ఐరిష్ పరికరాల ద్వారా అభ్యర్థుల వివరాల నమోదు, తనిఖీ చేపట్టారు. సిసి కెమెరాల నిఘా మధ్యన విజయవంతంగా పరీక్షలు నిర్వహించినట్లు సిఎండి ఎన్.బలరామ్ ప్రకటించారు. పరీక్షల నిర్వహణలో ఎవరి ప్రమేయం ఉండదని, ఎటువంటి రికమండేషన్ లకు తావు ఉండదని కనుక సింగరేణి లో ఉద్యోగాలు ఇప్పిస్తామని. ఎవరైనా మోస గాళ్లు మాయ మాటలు చెప్తే నమ్మి మోసపోవద్దని అన్నారు. అటువంటి వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ విభాగానికి, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సి అండ ఎండి శ్రీ ఎన్. బలరామ్ కోరారు.

### పోస్టుల వారీగా హాజరైన అభ్యర్థులు ఇలా..

జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ పోస్టుకు 406 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(ఎఫ్అండ్ఎ ) పోస్టుకు 279, మెడికల్ ఆఫీసర్ పోస్టుకు 407 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(హైడ్రోజియోలజిస్టు) పోస్టుకు 96 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(సివిల్) పోస్టుకు 3388 మంది, జూనియర్ ఫారెస్టు ఆఫీసర్ పోస్టుకు 346 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఐఈ) పోస్టుకు 123 మంది, సబ్ ఓవర్సీర్ ట్రెయినీ(సివిల్) పోస్టుకు 2028 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ మైనింగ్ పోస్టుకు 3826 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(పర్సనల్) పోస్టుకు 1146 మంది హాజరయ్యారు.

## వర్షాల వల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, వర్షాకాలంలో పలు జాగ్రతలు పాటించాలని జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి సలహాలు సూచనలు చేయడం జరిగింది. వికారాబాద్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కరెంట్ స్తంభాలను,టాన్స్పరమ్స్‌ను ముట్టుకోవద్దు ,చిన్న పిల్లలను వాటి నుండి దూరంగా ఉంచాలి ముఖ్యంగా గ్రామాలలో పంట పొలాల దగ్గర రైతులు జాగ్రత్తగా వుండాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా గ్రామాలకు వెళ్లే రోడ్లు గాని రహదారులు , పోలాలకి వెళ్లే బాటలు కొట్టుకోనిపోయే అవకాశం ఉంది కావున చెరువులు,కుంటలు ,వగులు నీటితో నిడి ఉప్పొంగుతుంటాయి, వాగులు, ప్రమాద స్థాయిలో పరుగులు పెడుతున్న సమయంలో ఎట్టి పరిస్థితుల్లో వాగులు దాటే ప్రయత్నం చేయకుడదని అన్నారు. భారీ వర్షాల వలన ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ప్రజలు మత పరిధిలోని పోలీస్‌స్టేషన్ అధికారులకుగాని 100కు గా ని పోలీస్ కంట్రోల్ రూమ్‌నెంబర్ 871267005 6 సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్‌పి తెలిపారు.

## కుక్కల బారి నుండి కాపాడాలంటూ పోలీస్ స్టేషన్‌కు చిన్నారులు

**ప్రజాపక్షం/ఫేట్ బషీరాబాద్ :** కుత్బుల్లాపూర్ నియోజవర్గం, కొంపల్లిలోని పలు కాలనీల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ, దొరికిన వాళ్ళని వేటాడుతున్నాయి. ఎన్ని సార్లు అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని, కొంపల్లి మున్సిపల్ కమిషనర్,చైర్మన్‌లపై చర్యలు తీసుకోవాలని, పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పలు కాలనీలకు చెందిన చిన్నారులు ఇంత మంది పిల్లలు ఒక్కసారిగా పోలీస్ స్టేషన్ కు రావడం చూసి అధికారుల తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో ప్రజలు బైటికి రానంత గా కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని, వాటి బారీ నుండి తమకు రక్షణ కల్పించాలని ఎన్నో సార్లు మున్సిపల్ అధికారులకు తెలిపిన కనీస జాగ్రత్తలు తీసుకోకుండా అలసత్వం వహిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. చిన్నారులు ఇలాంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని, అలాగే సిఎం రేవంత్ రెడ్డి అంకుల్, కమిషనర్ అంకుల్, స్థానిక ఎమ్మెల్యే వివేక్ అంకుల్ తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్లకార్డులు ప్రదర్శించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/నాగారం :** మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు నేతాజీ నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు 19.50 లక్షలతో సిసి రోడ్డు పనులకు చైర్మన్ శంకుస్థాపన చేశారు. అదే విధంగా వార్డులోని పలు కాలనీలలో మొక్కలను నాటారు. మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాననీ, ప్రతి కాలనీలోని ఇంటిలో మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్‌యాదవ్,కాలనీవాసులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగలో చైర్మన్



**ప్రజాపక్షం/నాగారం :** తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రాదాయం బోనాల పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో బోనాల పండుగను పురస్కరించుకుని పలు అమ్మవారి ఆలయాలలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. చైర్మన్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు,నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యను పరిష్కరించాని కాలనీవాసులు వినతి



**ప్రజాపక్షం/నాగారం :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 5,6వ వార్డులోని శిల్పానగర్ కాలనీ,లోటస్ కాలనీ,శివసాయి ఎన్‌క్లేవ్ రోడ్డు ఇటీవల బాక్స్ డ్రైనేజీ పనులు పూర్తి చేశారు.రోడ్డు ఇరుక్కుగా ఉండడంతో ఇటీవల బాక్స్ డ్రైనేజీ పనులు పూర్తి చేసి మట్టితో కాలువను పూడ్చడం ఇటీవల కురుస్తున్న వర్షాలతో కారులు దిగబడి పోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే దారిలో రెండు స్కూళ్లు ఉండడంతో ట్రాఫిక్ రద్దీగా ఉంటుందని వాహనదారులు,పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా కమిషనర్ దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు

## గురుపౌర్ణమికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/నాగారం :** గురుపౌర్ణమిని పురస్కరించుకుని నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీలోని శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి, శ్రీ షిర్డీ సాయిబాబా,శ్రీ పోచమ్మ దేవస్థానంలో నిర్వహించిన ఆయుష్ హోమం, గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అన్నంరాజు శ్రీనివాస్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

